

కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 22, సెప్టెంబర్ 2026 16 పేజీలు

ఇతరులకిచ్చే సిమ్‌తో ప్రమాదం

సిమ్ దందా... కేంద్రం కొరడా...



కరీంనగర్

బిజినెస్, ప్రభాతవార్త: రోడ్ పై ప్రయాణం చేస్తుంటే, అడుగ డుగునా సిమ్ కార్డ్ ఆక్టివేషన్ స్టాల్ లు కనిపిస్తాయి. సిమ్ ఉచితం అనే బోర్డ్ కూడా కనిపిస్తుంది. తద్వారా విచ్చల విడిగా సిమ్ అమ్మకాలు, కొను గోళ్లు జరుగుతున్నాయి. కానీ దేశవ్యాప్తంగా సైబర్ నేరాలు పెరుగు తున్న నేపథ్యంలో మొబైల్ సిమ్ కార్డులు, టెలికాం గుర్తింపుల దుర్వినియోగంపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ఇతరుల గుర్తింపు పత్రాలను వారి అనుమతి లేకుండా ఉపయోగించి మొబైల్ కనెక్షన్ లు తీసుకో వడం, మోసపూరితంగా మాయమాటలతో సిమ్‌లు పొందడం, టెలికాం గుర్తింపులను దుర్వినియోగం చేయడం, మొబైల్ ఫోన్ ల ఐఎంఈఐ నంబర్లను అక్రమంగా మార్చడం వంటి చర్యలను తీవ్రంగా పరిగణిస్తామని డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ (డీవోటీ) సోమవారం ప్రకటించింది.



2లో

- ఛత్తీస్‌గఢ్ సంఘటనతో వెలుగులోకి
- సిమ్ అమ్మకాలపై డీఓటీ నిఘా
- నేరానికి సహకరించినా చర్యలే
- ప్రజలకు అప్రమత్త అవసరం

2లో

నిమజ్జన బందోబస్తులో వాళ్లూ భాగస్వాములే!

గణేశ్ నిమజ్జన ట్రాఫిక్ నియంత్రణలో ట్రాన్స్‌జెండర్లు : జిల్లా ఎస్పీ అశోక్ కుమార్,

సమాజంలో సమానత్వం, గౌరవం, వివక్ష రహిత వాతావరణానికి పోలీసుల వినూత్న ముందడుగు



3లో

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: గణేశ్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని జగిత్యాల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిమజ్జనోత్సవ బందోబస్తులో ట్రాన్స్‌జెండర్లను భాగస్వామ్యం చేస్తూ ట్రాఫిక్ నియంత్రణ విధులు నిర్వహించే అవకాశం కల్పిస్తున్నట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, తెలిపారు.

కరీంనగర్‌లో ఏటీఎం దోపిడీ

అంతరాష్ట్ర ముఠానేనా

కరీంనగర్, క్రైమ్, ప్రభాతవార్త :

కరీంనగర్ శివార్లలోని తిమ్మాపూర్, దుర్శేడు ఎస్బీఐ ఏటీఎంలలో ఆదివారం తెల్లవారుజామున జరిగిన జంట చోరీల వెనుక పక్కా ప్లాన్‌తో వచ్చిన అంతర్రాష్ట్ర ముఠా ప్రమేయం ఉండి ఉండవచ్చని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. నిమిషాల వ్యవధిలోనే రూ. 15 లక్షల నగదుతో పరారైన తీరును బట్టి, సాంకేతిక పరిజ్ఞానం ఉన్న ముఠాయే ఈ పనికి ఒడిగట్టి ఉంటుందని భావిస్తున్నారు. ఏటీఎం యంత్రం మొత్తాన్ని ధ్వంసం చేయకుండా, గ్యాస్ కట్టర్లతో కేవలం క్యాష్ బాక్స్ భాగాలనే కోసి నగదు ఎత్తుకెళ్లడం వీరి నైపుణ్యానికి అద్దం పడుతోందని దర్యాప్తు అధికారులు వెల్లడిస్తున్నారు



2లో

నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణ, ఆర్,ఆర్ పనులను వేగవంతం చేయాలి



నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

2లో

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ, అటవీ భూముల పరిహారం, ఆర్‌అండ్‌ఆర్ పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ భూసేకరణ, అటవీ భూముల పరిహారం, పునరావాస-పునరావాస పునరుద్ధరణ (ఆర్ ఆర్) పనుల పురోగతిపై రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సోమవారం సంబంధిత జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) నుంచి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణ, ఆర్,ఆర్ పనులను వేగవంతం చేయాలి

రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ, అటవీ భూముల పరిహారం, ఆర్అండ్ఆర్ పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.రాష్ట్రంలోని అన్ని నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ భూసేకరణ, అటవీ భూముల పరిహారం, పునరావాసం-పునరావాస పునరుద్ధరణ (ఆర్ ఆర్) పనుల పురోగతిపై రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సోమవారం సంబంధిత జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జగిత్యాల సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) నుంచి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ, అటవీ భూముల పరిహారం, ఆర్అండ్ఆర్ పనులకు అవసరమైన నిధులను పూర్తిస్థాయిలో విడుదల చేసేందుకు ముఖ్యమంత్రి అంగీకరించారని తెలిపారు. నీటిపారుదల శాఖకు కేటాయించిన నిధులకు అదనంగా ఇతర వనరుల నుంచి నిధులను బదిలీ చేసి అవసరమైన మేరకు నిధులు సమకూర్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు.2026-27 ఆర్థిక సంవత్సరంలో భూసేకరణకు మొత్తం రూ.6 వేల కోట్ల వరకు నిధులు విడుదల చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఇప్పటికే రూ.1,050 కోట్లు, మరోసారి రూ.1,500 కోట్లు కలిపి మొత్తం రూ.2,550 కోట్లు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. విడుదలైన నిధుల్లో అధిక భాగం ఇప్పటికీ అధికారుల ఖాతాల్లోనే ఉండి, లబ్ధిదారులకు చేరకపోవడం ఆందోళనకరమని అన్నారు. జిల్లా కలెక్టర్లు భూసేకరణ లబ్ధిదారులకు పరిహారం చెల్లింపులను వేగవంతం చేయాలని మంత్రి ఆదేశించారు. నిధులు సరిపోకపోయినా, ఇతర కారణాల వల్ల చెల్లింపులు సాధ్యం కాకపోయినా ఆ వివరాలను ప్రభుత్వానికి పంపి అదనపు నిధుల కోసం ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. విడుదలైన నిధులను అధికారుల వద్ద ఉంచి పనులను పెండింగ్‌లో పెట్టవద్దని స్పష్టం చేశారు. భూసేకరణ పనులకు ప్రత్యేక అధికారులను నియమించి బాధ్యతలు అప్పగించాలని, ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యతతో తీసుకుని పనులను పూర్తి చేయాలని మంత్రి సూచించారు. నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజినీర్లు రెవెన్యూ అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ భూసేకరణ పురోగతిని ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు తెలియజేయాలని ఆదేశించారు. ఇప్పటికే విడుదలైన రూ.2,550 కోట్లను పూర్తిగా వినియోగించిన అనంతరం అవసరాన్ని బట్టి అదనపు నిధులు విడుదల చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.భూసేకరణ ప్రక్రియలో రైతుల సూచనలు, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని మంత్రి అన్నారు. కలెక్టర్లు, ఉన్నతాధికారులు రైతులతో నేరుగా చర్చించి స్నేహపూర్వక వాతావరణంలో భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. భూసేకరణ నిబంధనల ప్రకారం జరగాలని, రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా పరిహారం మార్కెట్ విలువకు సాధ్యమైనంత సమీపంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.నీటిపారుదల ప్రాజెక్టుల కోసం ముఖ్యమంత్రి బడ్జెట్‌కు అదనంగా ఇతర వనరుల నుంచి నిధులు సమకూర్చి మంజూరు చేస్తున్నందున అధికారులు ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని భూసేకరణ పనులను పూర్తి చేయాలని మంత్రి సూచించారు. ఎస్ఎల్బీసీ సొరంగం పూర్తయ్యేలోపు పెండ్లిపాకల రిజర్వాయర్ పనులు పూర్తయ్యేలా భూసేకరణను ప్రాధాన్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు.భూసేకరణకు సంబంధించి ఏవైనా సమస్యలు ఎదురైతే హైదరాబాద్‌లోని భూసేకరణ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించుకోవాలని మంత్రి సూచించారు.రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ఇప్పటికే అవార్డులు జారీ చేసిన భూములకు సంబంధించిన పరిహారం చెల్లింపులను మొదటి ప్రాధాన్యతగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. అవార్డు జారీ చేసిన తరువాత కూడా చాలా కాలం పరిహారం అందకపోతే ప్రజల్లో అసంతృప్తి పెరిగి, అధిక పరిహారం కోసం డిమాండ్లు పెరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. నీటిపారుదల ప్రాజెక్టుల పెండింగ్ భూసేకరణపై ప్రతి వారం సమీక్ష నిర్వహించి, పనులను వేగవంతం చేయాలని సూచించారురాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు భూసేకరణ, ఆర్అండ్ఆర్ పనులకు సంబంధించి సుమారు రూ.3,101 కోట్ల విలువైన పనులు గుర్తించగా, రూ.2,504 కోట్ల మేర నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. పరిహారం నేరుగా రైతులకు చేరేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకుని భూసేకరణ ప్రక్రియను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని సూచించారు. కొన్ని ప్రాంతాల్లో భూముల ధరలు పెరగడంతో అధిక మొత్తంలో పరిహారం కోరుతున్న కారణంగా కొంత ఆలస్యం జరుగుతోందని పేర్కొన్నారు. ఎం వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ, కలికోట సూరమ్మ ప్రాజెక్టుకు రూ.35.50 కోట్లు కేటాయించగా, ఇప్పటివరకు రూ.8 కోట్లు చెల్లించినట్లు తెలిపారు. మిగిలిన రూ.27.50 కోట్లను లబ్ధిదారులకు చెల్లించే ప్రక్రియ కొనసాగుతోందని, మరో 10 రోజుల్లో ఈ ప్రక్రియను పూర్తి చేస్తామని వివరించారు.ఎల్లంపల్లి ప్రాజెక్టు మెయిన్ కెనాల్ పనులకు రూ.20 కోట్లు మంజూరయ్యాయని, ప్రస్తుతం పీడీ ప్రక్రియ పురోగతిలో ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, పరిహారం చెల్లింపులు, ఇతర పనులను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ రెవెన్యూ బి.ఎస్. లత, ఆర్.డి.ఓ లు, ఇరిగేషన్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్‌లో ఏటీఎం దోపిడీ:

అంతరాష్ట్ర ముఠానేనా

కరీంనగర్, క్రైమ్, ప్రభాతవార్త :

కరీంనగర్ శివార్లలోని తిమ్మాపూర్, దుర్శేడు ఎస్బీఐ ఏటీఎంలలో ఆదివారం తెల్లవారుజామున జరిగిన జంట చోరీల వెనుక పక్కా ప్లాన్‌తో వచ్చిన అంతరాష్ట్ర ముఠా ప్రమేయం ఉండి ఉండవచ్చని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. నిమిషాల వ్యవధిలోనే రూ. 15 లక్షల నగదుతో పరారైన తీరును బట్టి, సాంకేతిక పరిజ్ఞానం ఉన్న ముఠాయే ఈ పనికి ఒడిగట్టి ఉంటుందని భావిస్తున్నారు. ఏటీఎం యంత్రం మొత్తాన్ని ధ్వంసం చేయకుండా, గ్యాస్ కట్టర్లతో కేవలం క్యాష్ బాక్స్ భాగాలనే కోసి నగదు ఎత్తుకెళ్లడం వీరి నైపుణ్యానికి అద్దం పడుతోందని దర్యాప్తు అధికారులు వెల్లడిస్తున్నారు అంతేకాకుండా, సీసీ కెమెరాల కంటపడకుండా ఉండేందుకు ముఠాలోని ఒక వ్యక్తి మహిళా వేషధారణలో వచ్చి కెమికల్ స్ప్రే చల్లి ఉండవచ్చని సేకరించిన ఆధారాల బట్టి అనుమానిస్తున్నారు. తిమ్మాపూర్‌లో రాత్రి 1:00 గంటకు, దుర్శేడులో తెల్లవారుజామున 3:34 గంటల సమయంలో అత్యంత వేగంగా ఈ దోపిడీలను పూర్తి చేశారని సేకరించిన సమాచారం చెబుతోంది. పోలీసుల నిఘా నుంచి తప్పించుకునేందుకు దొంగలు ప్రత్యేకంగా రూట్ మ్యాప్ ప్లాన్ చేసుకున్నారని అధికారులు భావిస్తున్నారు. జాతీయ రహదారులపై ఉన్న టోల్ ప్లాజాల సీసీటీవీల్లో రికార్డు కాకుండా ఉండేందుకు గూగుల్ మ్యాప్స్ సాయంతో గ్రామీణ అంతర్గత రహదారులను (ఖిడి ఖి రూట్) ఎంచుకున్నట్లు అనుమానిస్తున్నారు. కరీంనగర్, పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల ప్రధాన టోల్ రికార్డుల్లో నిందితులు వాడిన స్కార్పియో వాహన ఆధారాలు లభించకపోవడం, బోగస్ నంబర్ ప్లేట్ ఉపయోగించడం ఈ అనుమానాలకు బలం చేకూరుస్తోంది. ఈ స్కార్పియో వాహనం ఆసిఫాబాద్ మార్గం గుండా తెలంగాణ సరిహద్దులు దాటి మహారాష్ట్రలోని చంద్రపూర్ వైపు వెళ్లినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. సాధారణంగా గ్యాస్ కట్టర్లతో ఏటీఎంలను దోచుకోవడంలో హర్యానాకు చెందిన ఖిమేవాత్ గ్యాంగ్‌ఖి సిద్ధహస్తులు కావడంతో, గతంలో తెలంగాణమహారాష్ట్ర సరిహద్దుల్లో జరిగిన చోరీల తీరును పరిశీలిస్తూ ఈ ఘటన వెనుక కూడా ఆ ముఠా హస్తమే ఉందేమోనన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. ప్రస్తుతం కరీంనగర్ సీపీ ఆధ్వర్యంలో 4 ప్రత్యేక బృందాలు మహారాష్ట్ర పోలీసుల సహాయంతో చంద్రపూర్ పరిసర ప్రాంతాలలో గాలింపు చర్యలు ముమ్మరం చేశాయి.



సిమ్ దందా... కేంద్రం కొరడా...

ఇతరులకిచ్చే సిమ్ తో ప్రమాదం
ఛత్తీస్‌గఢ్ సంఘటనతో వెలుగులోకి
సిమ్ అమ్మకాలపై డీఓటీ నిఘా
నేరానికి సహకరించినా చర్యలే
ప్రజలకు అప్రమత్త అవసరం



కరీంనగర్ బిజినెస్, ప్రభాతవార్త: రోడ్ పై ప్రయాణం చేస్తుంటే, అడుగ డుగునా సిమ్ కార్డ్ ఆక్టివేషన్ స్టాల్ లు కనిపిస్తాయి. సిమ్ ఉచితం అనే బోర్డ్ కూడా కనిపిస్తుంది. తద్వారా విచ్చల విడిగా సిమ్ అమ్మకాలు, కొను గోళ్లు జరుగుతున్నాయి. కానీ దేశవ్యాప్తంగా సైబర్ నేరాలు పెరుగు తున్న నేపథ్యంలో మొబైల్ సిమ్ కార్డులు, టెలికాం గుర్తింపుల దుర్వినియోగంపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ఇతరుల గుర్తింపు పత్రాలను వారి అనుమతి లేకుండా ఉపయోగించి మొబైల్ కనెక్షన్ లు తీసుకో వడం, మోసపూరితంగా మాయమాటలతో సిమ్‌లు పొందడం, టెలికాం గుర్తింపులను దుర్వినియోగం చేయడం, మొబైల్ ఫోన్ ల ఐఎంఈఐ నంబర్లను అక్రమంగా మార్చడం వంటి చర్యలను తీవ్రంగా పరిగణిస్తామని డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ (డీవోటీ) సోమవారం ప్రకటించింది.

ఇతరులకిచ్చే సిమ్‌తో ప్రమాదం...

తమ పేరుతో తీసుకున్న సిమ్ కార్డును ఇతరులకు ఇవ్వడం, మరొకరి వినియో గానికి వదిలేయడం కూడా ప్రమాదకరమే. ఆ సిమ్ సైబర్ నేరానికి ఉపయోగించిన సందర్భంలో అసలు సబ్‌స్క్రైబర్ కూడా చట్టపం ైమైన సమస్యలను ఎదుర్కొనే అవకాశం ఉందని డీవోటీ హెచ్చరించింది.

ఛత్తీస్‌గఢ్ సంఘటనతో వెలుగులోకి...

ఇటీవల ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన సైబర్ నేరాల దర్యాప్తులో సిమ్ కార్డుల దుర్వినియోగానికి సంబంధించిన కీలక విషయం బయటపడింది. అక్కడ ఒక సిమ్ కార్డు పాయింట్ ఆఫ్ సేల్ అనుమతి కలిగిన ఏజెంట్, ప్రజలకు తెలియ కుండా వారి గుర్తింపు పత్రాలను ఉపయోగించి ఇరవై ఐదు మొబైల్ సిమ్ కనెక్షన్ లు యాక్టివేట్ చేసినట్లుగా అధికారులు గుర్తించారు. డీఓటీ ఈ కనెక్షన్ లను డిజిటల్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫామ్‌లో పరిశీలించి, దర్యాప్తు చేసి అనుమానాస్పదంగా ఉన్న వాటిపై రీవెరిఫికేషన్ సంబంధిత చర్యలు చేపట్టారు. సంబంధిత పీఓఎస్ ను భవిష్యత్తులో సిమ్‌లు జారీ చేయకుండా బ్లాక్ చేశారు.

సిమ్ అమ్మకాలపై డీఓటీ నిఘా....

సిమ్ జారీ చేసే పాయింట్ ఆఫ్ సేల్ ఏజెంట్లపై కూడా నిబంధనలు కఠినతరం చేయనున్నట్లు డీవోటి స్పష్టం చేసింది. పిఓఎస్ నమోదుకు బయోమెట్రిక్ వెరిఫికేషన్, వ్యాపార స్థలం, నివాస చిరునామా ధ్రువీకరణ వంటి ప్రక్రియలు అమల్లో ఉన్నాయి. తప్పుడు లేదా నకిలీ సమాచారం ఇచ్చిన పిఓఎస్ ను బ్లాక్‌లిస్ట్ చేయడంతోపాటు, ఆ ఏజెంట్ ద్వారా నమోదైన కనెక్షన్ లను రీ వెరిఫికేషన్ చేసే నిబంధనలు అమలులో ఉన్నాయి.

నేరానికి సహకరించినా చర్యలే...

టెలికమ్యూనికేషన్స్ చట్టంలోని నిబంధనల ప్రకారం తప్పుడు దృవపత్రాలతో సిమ్ కార్డ్ పొందే నేరాలకు మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష, యాభై లక్షల రూపాయల వరకు జరిమానా లేదా రెండూ కూడా విధించే అవకాశం ఉంది. చట్టం ప్రకారం టెలికాం గుర్తింపులను ట్యాంపర్ చేయడం, మోసపూరితంగా సిమ్‌లు లేదా టెలికాం గుర్తింపులు పొందడం కూడా నేరాలుగా పొందుపరచబడ్డాయి. అంతేకాకుండా ఇలాంటి నేరాలకు సహకరించే లేదా ప్రోత్సహించే వ్యక్తులపైనా అదే స్థాయిలో శిక్షా, చర్యలు వర్తించే అవకాశం ఉంది.

ప్రజలు అప్రమత్త అవసరం...



మొబైల్ నంబర్ ఇప్పుడు బ్యాంకింగ్, యూపీఐ, ఆధార్ ఆధారిత సేవలు, సోషల్ మీడియా, ఈ కామర్స్ తదితర అనేక డిజిటల్ సేవలకు అనుసంధానమై ఉంది. ఒకరి పేరుతో అక్రమంగా సిమ్ యాక్టివేట్ అయితే దాని ప్రభావం కేవలం టెలికాం సేవలకే పరిమితం కాకుండా ఇతర డిజిటల్ సేవల భద్రతపైనా పడే అవకాశం ఉంది. అందువల్ల తమ పేరుతో ఉన్న మొబైల్ సిమ్ కనెక్షన్ లను ఎప్పటికప్పుడు పరిశీలించు కోవడం, తెలియని నంబర్ కనిపిస్తే వెంటనే పిర్యాదు చేయాలని, తమ గుర్తింపు పత్రాల కాపీలను అనవసరంగా ఇతరులకు ఇవ్వకపోవడం, తమ పేరుతో తీసుకున్న సిమ్‌ను ఇతరులకు అప్పగించకపోవడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని డీవోటీ సూచిస్తోంది. సిమ్ చిన్నదే, కానీ దాని వెనుక ఉన్న గుర్తింపు, తద్వారా జరిగే నేరం మాత్రం పెద్దది. అందుకే తమ పేరుతో ఉన్న ప్రతి మొబైల్ కనెక్షన్‌పై ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉన్నది.

నిమజ్జన బందోబస్తులో
వాళ్లూ భాగస్వాములే!

గణేశ్ నిమజ్జన ట్రాఫిక్ నియంత్రణలో ట్రాన్స్‌జెండర్లు
జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, సమాజంలో సమానత్వం, గౌరవం, వివక్ష రహిత వాతావరణానికి పోలీసుల వినూత్న ముందడుగు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: గణేశ్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని జగిత్యాల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిమజ్జనోత్సవ బందోబస్తులో ట్రాన్స్‌జెండర్లను భాగస్వామ్యం చేస్తూ ట్రాఫిక్ నియంత్రణ విధులు నిర్వహించే అవకాశం కల్పిస్తున్నట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ట్రాన్స్‌జెండర్లతో సమావేశం నిర్వహించిన ఎస్పీ అశోక్ కుమార్ గణేశ్ నిమజ్జనోత్సవ బందోబస్తులో ట్రాఫిక్ నియంత్రణ విధులు నిర్వహించనున్న 17 మంది ట్రాన్స్‌జెండర్లకు టీషర్ట్‌లను అందజేశారు.అనంతరం వారికి విధుల నిర్వహణకు సంబంధించిన పలు సూచనలు, మార్గదర్శకాలను అందించారు. గణేశ్ నిమజ్జనం సందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు, గణేష్ విగ్రహాలు తరలివచ్చే ప్రాంతాల్లో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలీస్ సిబ్బందితో కలిసి ట్రాన్స్‌జెండర్లు ట్రాఫిక్ నియంత్రణ విధుల్లో పాల్గొంటారని తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ, గణేశ్ నిమజ్జన బందోబస్తులో ట్రాన్స్‌జెండర్లను భాగస్వామ్యం చేయడం ద్వారా సమాజంలోని ప్రతి వర్గానికి గౌరవం, మర్యాద, సమానత్వం కల్పించాలనే సానుకూల సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లవచ్చని తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు, గౌరవప్రదమైన జీవనం లభించాలనే ఉద్దేశంతో పోలీస్ శాఖ తరఫున ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. ప్రజల భద్రత, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ వంటి బాధ్యతాయుతమైన విధుల్లో వారు పోలీస్ సిబ్బందితో కలిసి పనిచేయడం అభినందనీయమని తెలిపారు.జిల్లాలో గణేశ్ నిమజ్జనోత్సవాలు ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ





సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు పోలీస్ శాఖ విస్తృతమైన బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టిందని తెలిపారు. నిమజ్జన మార్గాల్లో వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించడం, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడటం, ట్రాఫిక్‌ను సజావుగా కొనసాగించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు పేర్కొన్నారు.గణేశ్ నిమజ్జనోత్సవానికి వచ్చే భక్తులు, ప్రజలు పోలీస్ శాఖ సూచనలను పాటిస్తూ ట్రాఫిక్ నియంత్రణకు సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, క్రమశిక్షణతో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు.ఈ యొక్క కార్యక్రమంలో డిఎస్పీ పురుషోత్తం రెడ్డి,టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, ట్రాన్స్‌జెండర్ల పాల్గొన్నారు.





నిమజ్జన ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి
ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

మానకొండూర్, ప్రభాతవార్త : మానకొండూర్ చెరువు వద్ద జరిగే గణేష్ నిమజ్జనాని కి ఏర్పాట్లను తక్షణమే పూర్తి చేసి, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అధికారులకు ఆదేశించారు. సోమవారం మానకొండూర్ చెరువు వద్ద వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి నిమజ్జన ఏర్పాట్లను ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కరీంనగర్‌తోపాటు మానకొండూర్, తిమ్మాపూర్ మండలం గ్రామాల్లో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు మానకొండూర్ చెరువుకు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో నిమజ్జన కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని సూచించారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పకడ్బందీ భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. చెరువు పరిసరాల్లో కాంతివంతమైన విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయడంతోపాటు, భారీ విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు అవసరమైన క్రేన్లను అందుబాటులో ఉంచాలని సూచించారు. గజ ఈతగాళ్లను కూడా ముం దస్తుగా సిద్ధంగా ఉంచాలని తెలిపారు. భక్తులు, వాహనాల రాకపోకల తో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా అవసరమైన చోట వాహనాలను దారి మళ్లించాలని పోలీసు అధికారులకు సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ వైద్య సేవలు అందించేందుకు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈసమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బండి రాజేశ్వరి, తహసీల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీవో వరలక్ష్మి, గ్రామ సర్పంచ్ తాళ్లపల్లి వర్షిణీ శేఖర్ గౌడ్, ఎంపీవో సంతోష్ రావు, సీఐ శ్రీలత, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తాళ్లపల్లి సంపత్ గౌడ్, ప్యాక్స్ చైర్మన్లు ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మారెడ్డి, పార్టీ నాయకులు మర్రి ఓదెలు యాదవ్, రామిడి తిరుమల్ రెడ్డి, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, రేవెల్లి రాజలింగం, కిషన్ రావు, బుర్ర శ్రీధర్ గౌడ్, రామడుగు హరీష్, మీస సత్యనారాయణ, బోళ్ల మురళీధర్, గొల్లెన కొమురయ్య, బండి మల్లేషం, సాయిరి దేవయ్య, తాళ్లపల్లి నరేష్, కోండ్ర నరేష్, ఇర్ఫాన్, మాతంగి సహదేవ్, బొంగోని సునిల్, గుడాల మహేందర్, జేడీ శ్యామ్, నల్ల సూర్య,ముక్కెర సతీష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలి..
కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్..

మానకొండూర్, ప్రభాతవార్త : మానకొండూర్ చెరువులో జరిగే గణేష్ నిమజ్జనం ఏర్పాట్లను భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, పకడ్బందీగా ఏర్పాటు చేపట్టాలని కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ అధికారులకు ఆదేశించారు. సోమవారం మానకొండూరు చెరువును డిప్యూటీ మేయర్ సునీల్ రావు తో కలిసి మేయర్ శ్రీనివాస్ గణేష్ నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాజిరెడ్డి, మాజీ జెడ్పిటిసి శేఖర్ గౌడ్, బిజెపి మండల నాయకులు ప్రదీప్ యాదవ్, శీలం కుమార్ యాదవ్, కత్తి ప్రభాకర్, మండల నాయకులు పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

చిగురుమామిడి, ప్రభాతవార్త : ప్రభుత్వం జారీ చేసిన నూతన స్మార్ట్ రేషన్ కార్డులను సోమవారం లబ్ధిదారులకు సుందరగిరి సర్పంచ్ జంగ శిరీష, మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, జీపీఓ రఫీ కలిసి అందజేశారు. రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిరుపతి రెడ్డి పాల్గొని మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు మరింత సులభంగా అందనున్నాయని అన్నారు. సర్పంచ్ శిరీష మాట్లాడుతూ స్మార్ట్ కార్డులు ప్రజలకు ఎంతో ఉపయోగ కరంగా ఉంటాయన్నారు. ప్రస్తుతం 1188 రేషన్ స్మార్ట్ కార్డులు పంపిణీ కి సిద్ధంగా ఉన్నాయని, ఇంకా కొన్ని రావాల్సి ఉన్నాయని జీపీఓ రఫీ అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ జంగ వెంకట రమణారెడ్డి, పాలకవర్గం సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



నేరాలు-దారుణాలు

క్రషర్ల భారీ వాహనాలతో శిథిలావస్థలో వంతెన రోడ్డు



మల్యాల, ప్రభాతవార్త; ముత్యంపేట నుండి కొండగట్టుకు వెళ్లే దారిలోని వరద కాలువ బ్రిడ్జి రోడ్డు క్రషర్ల భారీ వాహనాలతో శిథిలావస్థకు చేరి రాకపోకలకు తీవ్ర ఇబ్బందికరంగా మారిందని, ఈ రోడ్డుపై అధిక లోడుతో వెళ్తున్న వాహనాలను నియంత్రించి, వంతెన ప్రమాదానికి గురికాకముందే రోడ్డు మరమ్మతు చేపట్టి, ప్రజా రవాణా ,భద్రతకు తగు చర్యలు తీసుకోవాలని సోమ వారం ముత్యంపేట బిజెపి నాయకులు పొన్నగటి రమేష్ మల్యాల మండల పరిషత్ లో జరిగిన ప్రజావాణిలో తహసిల్దార్ శ్రీనివాస్ కు ఫిర్యాదు చేశారు,

ఇనుప విద్యుత్ స్తంభాలు తొలగించాలని ప్రజావాణిలో ఫిర్యాదు



మల్యాల, ప్రభాతవార్త; మల్యాల మండల కేంద్రంలో పలుచోట్ల ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాల వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, వర్షాల వల్ల ఇనుప స్తంభాలకు ఎప్పుడు విద్యుత్ షాక్ వస్తుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారని మల్యాల తాజా మాజీ ఎంపీటీసీ రాచర్ల రమేష్ సోమవారం మల్యాల లో జరిగిన ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు, పలుచోట్ల ఇనుప స్తంభాలను తొలగించి ప్రమాదాల బారి నుండి కాపాడాలని విద్యుత్ అధికారులకు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడంలేదని, ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ప్రమాదకర స్థితిలో ఉన్న స్తంభాలను మార్చాలని ఈ సందర్భంగా ప్రజావాణి వినతి పత్రంలో కోరారు,

అన్నప్రసాద వితరణ....



రామడుగు, ప్రభాతవార్త : కులమతా లకు అతీతంగా రామడుగు మండల కేంద్రంలో నంబర్ వన్ యూత్, శక్తి యూత్ వారికి మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అబ్దుల్ అజీజ్ ఆధ్వ ర్యంలో అన్నప్రసాద కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,మాజీ ఎమ్మెల్యే సుంకే రవి శంకర్ లు హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమం లో సింగిల్ విండో చైర్మన్ కోలా రమేష్, మార్కెట్ చేర్మెన్ బొమ్మరవేణి తిరుమల తిరుపతి, మాజీ ఎంపిపి జవ్వాజి హరీష్, సర్పంచ్ ఏండి మొయిజ్, అంజనీ ప్రసాద్, మాజీ ఎంపీపీ పూరెళ్ల గోపాల్ గౌడ్,పంజాల జగన్ మోహన్ గౌడ్,నాగి శేఖర్, పంజాల శ్రీనివాస్, పులి ఆంజనేయులు, ఉప సర్పంచ్ పెండోటా రాజు,పూరెల్ల శేఖర్ పూడూరి మల్లేశం కలిగేటి ముని సయ్యద్ ముస్తాక్ ఎంఏ హనీఫ్ రాగం లచ్చయ్య,నం. 1 యూత్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో కలెక్టర్ కు బిజెపి నేతల ఫిర్యాదు

చొప్పదండి,ప్రభాతవార్త: చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలో డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం సుందరీకరణలో భాగంగా ఏర్పాటు చేస్తున్న నిర్మాణంలో అశోక చక్రం ఏర్పాటు చేయాలని కోరుతూ బీజేపీ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కొత్తూరి అశోక్ సోమవారం కరీంనగర్ జిల్లా కలెక్టర్ కు ప్రజావాణి లో భాగంగా వినతిపత్రం అందజేశారు. డా. బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత అని, వారి విగ్రహం సుందరీకరణలో జాతీయ భావాలు, రాజ్యాంగ విలువలు ప్రతిబింబించే విధంగా జాతీయ చిహ్నాలు ఉండాలని వారు పేర్కొన్నారు. పిడికిలి గుర్తు ఒక రాజకీయ పార్టీ గుర్తును పోలి ఉందని ప్రజల నుంచి అభ్యంతరాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో, దాని స్థానంలో భారతదేశానికి ప్రతీకగా నిలిచే అశోకచక్రాన్ని ఏర్పాటు చేయడం సముచితమని తెలిపారు. ఈ కార్యక్రమం లో చొప్పదండి పట్టణ బీజేపీ అధ్యక్షులు చిల్లా శ్రవణ్ కుమార్, జిల్లా కౌన్సిల్ సభ్యులు గుండేటి శివ శెంకర్, ఓబీసీ మోర్చా తిరుపతి పాల్గొన్నారు.

ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ నేటి యువతకు స్ఫూర్తిదాయకం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :

స్వాతంత్ర సమరయోధుడు, మాజీ మంత్రి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని పలు పార్టీలకు చెందిన నాయకులు అన్నారు. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా కోరుట్ల పట్టణంలో ఆయన విగ్రహానికి పలు పార్టీలకు చెందిన కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలతోపాటు పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ మచ్చలేని మహానాయకుడని, స్వాతంత్ర్య సమరం నుంచి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం వరకు ప్రజల కోసం నిరంతరం పోరాడిన మహనీయుడని అన్నారు. పదవుల కంటే ప్రజా ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇచ్చిన ఆయన జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ 1969 తెలంగాణ ఉద్యమ సమయంలో మంత్రి పదవిని సైతం వదులుకుని తెలంగాణ కోసం పోరాటం కొనసాగించారు. బడుగు, బలహీన వర్గాలు, చేనేత కార్మికుల సమస్యలపై ఆయన విశేషంగా కృషి చేశారు. తెలంగాణ ఉద్యమానికి తన నివాసమైన జలదృశ్యాన్ని వేదికగా అందించిన ఆయన పాత్ర తెలంగాణ సమాజం ఎప్పటికీ మర్చిపోదని అన్నారు. వర్ధంతి సందర్భంగా బాపూజీని స్మరించుకోవడం మాత్రమే కాకుండా, ఆయన ఆశయాలైన సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమం, తెలంగాణ అభివృద్ధి కోసం కృషి చేయడమే



ఆయనకు నిజమైన నివాళి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం కూడా చేనేత రంగంలో ఆయన సేవలను గుర్తిస్తూ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టినట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కులోన్నతి సంఘం జిల్లా అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, లక్ష్మణ్ బాపూజీ విగ్రహ కమిటీ అధ్యక్షులు ముల్క ప్రసాద్, పద్మశాలి సంఘం నేతలు గుడ్ల మనోహర్, ఆడెపు మధు, నాయకులు తిరుమల గంగాధర్, ఆడేపు మధు , గుడ్ల మనోహర్, గుండేటి రవి, పేట భాస్కర్, సుతారి రాములు, కుంచెం శంకర్, గుమ్మడి రమేష్ పసుల కృష్ణ ప్రసాద్, తిప్పిరి గంగాధర్, తో పాటు పలువురు నాయకులు, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంతోనే పిల్లలు ఆరోగ్యకరంగా ఎదుగుదల

కోరుట్ల ఐసీడీఎస్ సూపర్ వైజర్ భారతి



కోరుట్ల, ప్రభాతవార్త : సమతూల్య ఆహారం తీసుకోవడం ద్వారా చిన్నారుల్లో శారీరక, మానసిక ఎదుగుదల మెరుగుపడటంతో పాటు పోషకాహార లోపాన్ని నివారించవచ్చని కోరుట్ల అంగన్వాడీ సూపర్వైజర్ భారతి అన్నారు. జాతీయ పోషక మహోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం కోరుట్ల పట్టణంలోని 14వ వార్డు రహ్మత్పురా 2 అంగన్వాడీ కేంద్రంలో పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శరీరానికి అవసరమైన వివిధ రకాల పోషకాలు అందేలా రోజువారీ ఆహారంలో ఆకుకూరలు, కూరగాయలు, పప్పుధాన్యాలు, చిరు ధాన్యాలు, పాలు తదితర పోషక పదార్థాలను భాగం చేసుకోవాలని సూచించారు. చిన్నారుల ఎదుగుదల దశలో పోషకాహారం ఎంతో కీలకమని, సరైన పోషకాలు అందకపోతే శారీరక ఎదుగుదలతో పాటు మానసిక వికాసంపైనా ప్రభావం పడే అవకాశం ఉంటుందని వివరించారు. క్యారెట్, బీట్‌రూట్, పప్పు, పాలకూర, ఇతర ఆకు కూరలు, చిరుధాన్యాలు వంటి పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను పిల్లలకు అందించాలని సూచించారు. స్థానికంగా అందుబాటులో ఉండే పోషక పదార్థాలతోనే ఆరోగ్యకర మైన ఆహారాన్ని తయారు చేసుకోవచ్చని తెలిపారు. గర్భిణీలు, బాలింతలు తమ ఆరోగ్యంతో పాటు శిశువు ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు. గర్భధారణ సమయంలో తల్లి తీసుకునే ఆహారం తల్లి ఆరోగ్యంపై, శిశువు ఎదుగుదలపై ప్రభావం చూపుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు చింత అరుణ, కల్వకోట ప్రేమలత, అంగన్వాడీ హెల్పర్లు చాంద్ సుల్తానా, షాకేరా బేగం, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు, చిన్నారులు పాల్గొన్నారు.

భీమారంలో ఘనంగా పోషణ మాసోత్సవాలు



భీమారం, ప్రభాతవార్త : భీమారం అంగన్వాడి కేంద్రం2లో 9వ పోషణ మాసోత్సవాలను సర్పంచ్ చెక్కపల్లి స్వాతి సంజీవ్ అధ్యక్షతన, ఐసీడీఎస్ సూపర్వైజర్ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ పోషకాహారం స్త్రీలు, పురుషులు, పిల్లలు అందరికీ అవసరమని, పౌష్టికాహారంతోనే ఆరోగ్యకరమైన సమాజం సాధ్యమని తెలిపారు. సర్పంచ్ స్వాతి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలో అందించే పౌష్టికాహారాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు మంజుల, స్వరూప, గర్భిణులు, బాలింతలు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి



మేడిపల్లి, ప్రభాతవార్త :మండలం లోని కొండాపూర్ గ్రామంలో సోమవారం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ,తెలంగాణ ఉద్యమ కారుడు రాష్టం కోసం పదవిని త్యజించిన బాపూజీ చేనేత, బహుజన హక్కుల కోసం విశేష కృషి చేశారన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 1969లో మంత్రి పదవికి రాజీనామా చేసి ఉద్యమానికి మద్దతు తెలిపారు. బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనారిటీలు, వెనుకబడిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడారని, ఆయన చేసిన త్యాగాలు, సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమం లో సంఘ అధ్యక్షులు అనుమల్ల విలాస్,గుండేటి గంగాధర్, అనుమల్ల బుచ్చన్న,డాక్టర్ కృష్ణ, కమలాకర్ లతో పాటు నాయకులు, సభ్యులు పాల్గొన్నారు..

ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే పూజలు

కోరుట్ల, ప్రభాతవార్త : వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కోరుట్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయకుని వద్ద కోరుట్ల మాజీ శాసనసభ్యులు, జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు సరోజన దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.



ఈ సందర్భంగా అర్చకులు వినాయకుని వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి మాజీ ఎమ్మెల్యే దంపతులకు ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలు ఆర్థికంగా బలోపేతం కావాలని వినాయకుని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల వార్త



కాంగ్రెస్ పార్టీ నెలకొల్పిన వినాయకుని వద్ద మహా అన్నదానం

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణ భీముని దుబ్బా ప్రాంతంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద గణనాథుని దర్శించుకుని గణపతి హోమం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు, మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్లతో కలిసి గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాద వితరణ చేపట్టారు. అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ ఆ గణనాథుని కృపా కటాక్షాలతో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాఘవేంద్ర, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, పలువురు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు, భక్తులు, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

సౌదీలో గల్ఫ్ కార్మికుడు మృతి

భీమారం ప్రభాతవార్త:



భీమారం మండలంలోని రాజలింగం పేటకు చెందిన సుంకపాక చిన్న గంగరాజం (50) సౌదీ అరేబియాలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ నెల 13న డ్యూటీకి వెళ్తుండగా ప్రమాదం జరిగి అక్కడికక్కడే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి కుమార్తె, కుమారుడు ఉన్నారు. ఈ నెల 21న మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకురానున్నట్లు తెలిపారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు జశ్వంత్ ఎంపిక



భీమారం, ప్రభాతవార్త : భీమారం మండలంలోని గోవిందారం గ్రామం జడ్పీహెచ్ఎస్ విద్యార్థి బి. జశ్వంత్ జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యాడు. బెల్లంపల్లిలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి జిల్లా జట్టు కాంస్య పతకం సాధించడంలో కీలక పాత్ర పోషించడంతో పాటు బెస్ట్ ఆల్‌రౌండర్ అవార్డు అందుకున్నాడు. ఈ నెల 26 నుంచి మహారాష్ట్రలో జరిగే జాతీయ పోటీల్లో తెలంగాణ జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నాడు. జశ్వంత్‌ను హెచ్ఎం అశ్వాక్ హుస్సేన్, పీఈటీ ప్రశాంత్, ఉపాధ్యాయులు అభినందించారు.

కాంగ్రెస్ హయాంలో
విద్యార్థులకు పౌష్టిక ఆహారం

విద్యారంగ అభివృద్ధికి 65 కోట్లు.

అల్ప ఆహారాన్ని ప్రారంభించిన.విప్ విజయరమణారావు



ఓదెల,ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పౌష్టికాహారం అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అల్పాహార కార్యక్రమాన్ని ఓదెల మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో సోమవారం ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ప్రారంభించారు. హరేరామ కృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యం లో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు స్వయంగా అల్పాహారం వడ్డించి, వారితో కలిసి అల్పాహారం చేశారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించారు.ఈ సందర్భంగా విజయరమణారావు మాట్లాడు తూ గత ప్రభుత్వ హయాంలో పదేళ్లపాటు విద్యార్థుల డైట్ ఛార్జీలు పెంచక పోవడంతో ఇబ్బందులు ఎదురయ్యాయని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో ప్రీ ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు అల్పాహార కార్యక్రమం అమలు చేస్తున్నట్లు చెప్పారు.పెద్దపల్లి నియోజకవర్గంలో గత రెండున్నరేళ్లలో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రహరీలు, నూతన తరగతి గదులు, మరుగుదొడ్లు తదితర మౌలిక వసతుల అభివృద్ధికి రూ.65 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వనజ నాయక్, ఎంపీడీఓ అనిల్ రెడ్డి,మండల విద్యాధికారి వై రమేష్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శిరీష, స్థానిక సర్పంచ్ కనికి రెడ్డి సతీష్, ఉపసర్పంచ్ గోపతి శ్రీలత ప్రవీణ్, చైర్మన్, సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు చీకట్లో ముండయ్య, ఆళ్ల సుమన్ రెడ్డి, ఆకుల మహేందర్ గోపు నారాయణరెడ్డి గుండేటి ఐలయ్య యాదవ్ బోడకుంట చిన్నస్వామి బోడకుంట శంకర్ పల్లె కనకయ్య గంగిశెట్టి ప్రభాకర్ తంగెళ్ల నరసింహారెడ్డి అంబాల కొమురయ్య ఆవాల ప్రసాద్ రాగిడి మంగా శ్రీనివాస్ బొంగుని శ్రీనివాస్ గుగులోతు నిమ్మ సామ డిల్లీ శంకర్ పడాల రాజు కంకణాల భాస్కర్ రెడ్డి ఉప్పాల శంకర్ గుండేటి మధు రెడ్డి రజనీకాంత్ పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్ బైరి రవి ఊరకొండ వినయ్ తీర్థాల వీరయ్య వంగ రాయమల్లు అల్లం సతీష్ గడిగొప్పుల సంతోష్ దూలం సదానందం ముద్దసాని వినయ్ రాపెల్లి రాజయ్య బుద్దే రవి దొమ్మటి సదానందం రాచర్ల రాకేష్ మీనుగు సంతోష్ వివిధ గ్రామాల నాయకులు అధికారులు పాల్గొన్నారు





పేద విద్యార్థులకు ఆర్థిక ఇబ్బందులు చదువుకు అడ్డంకి కాకూడదు

ట్రస్ట్ ప్రతినిధి చెరుకు మహేందర్ రెడ్డి

కొత్తపల్లిలో స్కాలర్‌షిప్‌ల పంపిణీ..

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త: ఆర్థిక ఇబ్బందులు ఏ విద్యార్థి చదువుకు అడ్డంకిగా మారకూడదనే లక్ష్యంతో చెరుకు నరసింహారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెరుకు నరసింహారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి చెరుకు మహేందర్ రెడ్డి తెలిపారు. పెద్దపల్లి మండలంలోని కొత్తపల్లి గ్రామంలోని ప్రైమరీ, హైస్కూ ల్‌లో మెరిట్ మార్కులు సాధించిన విద్యార్థులకు ట్రస్ట్ ఆధ్వర్యంలో చెరుకు మహేందర్‌రెడ్డి చేతుల మీదుగా స్కాలర్‌షిప్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ప్రైమరీ పాఠశాల విద్యార్థులకు రూ.2,106, హైస్కూల్ విద్యార్థులకు రూ.5,800, ఇంటర్ విద్యార్థికి రూ.2,000 చొప్పున స్కాలం ిషప్‌లు అందించారు. అంతేకాకుండా అనాథలు, వితంతువులకు రూ.15, 000 చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. మొత్తంగా రూ.24,906 విలువైన స్కాలర్‌షిప్‌లు, ఆర్థిక సహాయాన్ని అందించినట్లు నిర్వాహకులు వెల్లడించారు. ప్రతిభావంతులైన విద్యార్థులకు అండగా నిలవడం ద్వారా వారి భవిష్యత్తుకు భరోసా కల్పించాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందడంతో పాఠశాల ఉపాధ్యా యులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి కార్యక్ర మాలు విద్యార్థుల్లో మరింత పట్టుదల, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

7వ వార్డు లో సిసి రోడ్డు ప్రారంభం

జూలపల్లి,ప్రభాతవార్త: జూలపల్లి మండలకేంద్రంలో సోమవారం 7వ వార్డు లో స్థానిక నాయకులతో కలిసి 15 ఆర్థిక సంఘము నిధులతో సిసి రోడ్డు కు భూమి పూజ చేశారు.గ్రామీణాభివృద్ధిక తోడ్పాటునందించారు. అనంతరం నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాఠకుల అనూష,ఉప సర్పంచ్ కొప్పుల మహేష్.జూలపల్లి సింగిల్ విండో చైర్మన్ లోక జలపతి రెడ్డి,జూలపల్లి వ్యవసాయ కమిటీ చైర్మన్ కొమ్మ పోచాలు, అబ్బాపూర్ గ్రామ సర్పంచ్ దండే వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు మేరా శ్రీనివాస్, మల్లెత్తుల నరసయ్య, మెరుగు రమేష్, మానుమండ్ల రామమ్మ, సింగిల్ విండో డైరెక్టర్ సిరికొండ కొమురయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షులు బండి స్వామి, మానుమండ్ల శ్రీనివాస్, మామిడిపల్లి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం...

రామడుగు, ప్రభాతవార్త : ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన లబ్ధిదారులకు 30 లక్షల 88 వేల600 రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు సోమవారం రామడుగు మండల కేంద్రం లోని రైతు వేదిక వద్ద ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యానికి గురై అస్తులమ్ముకొని, అప్పులపాలైన పేద వర్గాలకు ఉపశమనంగా ముఖ్యమంత్రి సహాయ నిధి బాగా తోడ్పడుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మ రవేణి తిరుమల తిరుపతి సింగిల్ విండో చైర్మన్ కోల రమేష్ రామడుగు మండల కాంగ్రెస్ అధ్యక్షులు జవ్వాజి హరీష్, తాసిల్దార్ రాజ మల్లయ్య, ఎస్ఐ రాజు, ఎంపీడీవో రాజేశ్వరి, సర్పంచులు, మొయిజ్, వీర్ల నర్సిం గరావు, అంజన్న ప్రసాద్, పులి ఆంజనేయులు గౌడ్, నునుకొండ అంజలి, శైలజ, మల్లేశం, వైస్ చైర్మన్ పిండి సత్యం నరేందర్ రెడ్డి, కత్త మధు, పంజాల శ్రీనివాస్, జవ్వాజి అజమ్, అనుపురం పరుశురాం, ఈశ్వర్, రవీందర్, ఎల్లయ్య, ఈశ్వర్, అరుణ్, రామ్ రెడ్డి, స్వామి పాల్గొన్నారు.

పదోన్నతి పొందిన ఏఎస్ఐ వెంకటయ్యకు జిల్లా ఎస్పీ శుభాకాంక్షలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ధర్మపురి పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ ఏఎస్ఐగా పదోన్నతి పొందిన వెంకటయ్య జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వెంకటయ్యకు ఏఎస్ఐ హోదాకు సంబంధించిన స్టార్ చిహ్నాన్ని అలంకరించి, పదోన్నతి శుభాకాంక్షలు తెలిపారు. నూతన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పోలీస్ శాఖకు, ప్రజలకు అంకితభావంతో సేవలందించాలని ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు.





ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనం జరుపుకోవాలి

ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

మినీ ట్యాంక్ బండ్ వద్ద నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

పెద్దపల్లి, ప్రభాతవార్త: ప్రతిష్టాత్మకమైన వినాయక నిమజ్జన వేడుకలను ప్రజలంతా అత్యంత భక్తిశ్రద్ధలతో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పిలుపునిచ్చారు. వినాయక చవితి ఉత్సవాల ముగింపు సందర్భంగా సోమవారం మినీ ట్యాంక్ బండ్ వద్ద చేపట్టిన వినాయక నిమజ్జన ఏర్పాట్లను ఆయన అధికారులతో కలిసి క్షేతస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా నిమజ్జన వేడుకల్లో ఎలాంటి అల్లర్లకు తావులేకుండా పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఉత్సవ కమిటీ సభ్యులు, మండపాల నిర్వాహకులు, ప్రభుత్వ యంత్రాంగానికి సహకరించి వేడుకలను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, ఏసీపీ గజ్జి కృష్ణ, సీఐ కే. ప్రవీణ్ కుమార్, కౌన్సిలర్లు గుజ్జుల కుమార్, మంథని నర్సింగ్, అమ్రేష్, దొడ్డుపల్లి జగదీష్, సీనియర్ న్యాయవాది (ఏజీపీ) ఉప్పు రాజ్, ప్రముఖులు బొడ్డుపల్లి శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ ముత్యాల నరేష్ తదితరులున్నారు.

తాండ్ర అక్షిత రాణి కుటుంబానికి న్యాయం చేయాలి



సింగరేణి ఆర్జీ1 జీఎం లలిత కుమార్‌పై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలి

డిసీపీ రామ్‌రెడ్డిని కలిసి వినతి అందజేసిన ఎం ఆర్ పీ ఎస్ నాయకులు

పెద్దపల్లి, ప్రభాతవార్త: తాండ్ర అక్షిత రాణి కుటుంబానికి న్యాయం జరగాలని, ఆర్జీ1 జీఎం లలిత కుమార్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎం ఆర్ పీ ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం పెద్దపల్లి డీసీపీ బి.రాంరెడ్డిని వారు కలిసి వినతి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జీఎంపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని, జీఎంకి ఎస్సీలంటే చిన్నచూపు ఉందని ఆరోపించారు. సింగరేణి సంస్థ ద్వారా వారి కుటుంబంలో ఒక్కరికి ఉద్యోగం ఇవ్వాలని, వారి కుటుంబానికి 50 లక్షల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకపోతే జిల్లా వ్యాప్తంగా ఉద్యమం చేస్తామని, బాధిత కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా నిలబడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జీ చెన్నూరి శ్రీనివాస్ మాదిగ, ఎం ఆర్ పీ ఎస్ జిల్లా అధ్యక్షులు అంబాల రాజేందర్ మాదిగ, పెద్దపల్లి మండల ఇంచార్జీ పల్లె బాపు మాదిగ, కాసిపేట రాజయ్య మాదిగ, అంబాల నరేష్ మాదిగ, పెర్క సాగర్ మాదిగ, కాసిపేట, అమ్మాయి అమ్మ నాన్న రజిత, ఈషాక్, కిరణ్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

మల్లన్నను దర్శించుకున్న సీఐ

ఓదెల,ప్రభాతవార్త: పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద ప్రముఖ శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామిని సుల్తానాబాద్ ఎక్సైజ్ సీఐ రూపారెడ్డి సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భం గా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకు న్నారు. ఆలయ అర్చకులు ఆమెకు స్వామివారి తీర్థప్రసాదా లు అందించి ఆశీర్వచనాలు అందించారు.



మెట్‌పల్లి వార్త

ఏళ్లు గడుస్తున్నా రైతుల కేసులు తొలగవు..

సమస్యలు పరిష్కారం కావు!

ఐదేళ్లుగా కోర్టుల చుట్టూ తిరుగుతున్న 18 మంది రైతులు

కేసులు ఎత్తివేయాలని, చెరకు ఫ్యాక్టరీ పునరుద్ధరించాలని డిమాండ్

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త

:రైతుల సమస్యలపై శాంతియుతంగా ఆందోళన చేసిన తమపై గత ప్రభుత్వం నమోదు చేసిన కేసులతో ఐదేళ్లుగా కోర్టుల చుట్టూ తిరుగుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కేసులను వెంటనే ఎత్తివేసి తమకు న్యాయం చేయాలని వారు ప్రస్తుత ప్రభుత్వాన్ని కోరారు. 2021 సెప్టెంబర్‌లో మక్కల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు మూతపడిన చెరకు ఫ్యాక్టరీని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ జిల్లా రైతు ఐక్యవేదిక ఆధ్వర్యంలో మెట్‌పల్లి డివిజన్ కేంద్రంలో రైతులు పెద్ద ఎత్తున శాంతియుత నిరసన చేపట్టారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అధికారులకు అందించేందుకు వెళ్లారు. ఈ సందర్భంగా రెండు కేసుల్లో 18 మంది రైతులపై కేసులు నమోదయ్యాయని రైతు నాయకులు తెలిపారు.వ్యవసాయ పనులు వదిలి కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తోందివ్యవసాయమే జీవనాధారంగా ఉన్న తాము పంటలు, పశువులను చూసుకోవాల్సిన సమయంలో కేసుల కారణంగా కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తోందని రైతులు వాపోయారు. 2021 నుంచి ఇప్పటివరకు కేసుల విచారణ కోసం పలుమార్లు కోర్టులకు హాజరవుతున్నామని తెలిపారు. ఏళ్ల గడుస్తున్నా కేసుల నుంచి విముక్తి లభించక పోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పేర్కొన్నారు.మరోవైపు..



అప్పట్లో రైతులు ప్రధానంగా లేవనెత్తిన సమస్యల్లో ఒకటైన చెరకు ఫ్యాక్టరీ పునరుద్ధరణ అంశం కూడా ఇప్పటికీ పరిష్కారం కాలేదని వారు అన్నారు .కేసులు ఎత్తివేయాలి.. ఫ్యాక్టరీ పునరుద్ధరించాలిప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సమస్యలను పరిగణనలోకి తీసుకుని తమపై నమోదైన కేసులను వెంటనే ఎత్తివేయాలని రైతులు కోరారు. వ్యవసాయమే ఆధారంగా జీవిస్తున్న తమను కోర్టుల చుట్టూ తిప్పకుండా కేసుల నుంచి విముక్తి కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే చెరకు ఫ్యాక్టరీ పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రైతుల సమస్యలను పరిష్కరించి, తమపై ఉన్న కేసులను ఎత్తివేస్తే ప్రజా పాలనలో రైతులకు మేలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా రైతు నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి, బందెల మల్లన్న, మారు మురళీధర్‌రెడ్డి, కొట్టాల మోహన్‌రెడ్డి, బద్దం శ్రీనివాస్‌రెడ్డి, ఎలీషా పాపన్న, శంకర్‌రెడ్డి, వేముల కరుణాకర్‌రెడ్డి, కొమిరెడ్డి లింగారెడ్డి, వామన్‌రెడ్డి, ముత్యంరెడ్డి, కొమ్ము సంతోష్‌రెడ్డి తదితర రైతులు పాల్గొన్నారు.

జర్నలిస్టుపై దుర్భాషలాడిన మాజీ ఎంపీపీ వెంటనే క్షమాపణ చెప్పాలి

అధికార పార్టీ అండపెట్టుకోని ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు తోట శ్రీనివాస్

మల్లాపూర్, ప్రభాతవార్త

సీనియర్ జర్నలిస్టు రాంప్రసాద్ పై దుర్భాషలాడిన బెదిరింపులకు పాల్పడిన మాజీ ఎంపీపీ నల్ల రాజన్న బేషరతుగా వెంటను క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు తోట శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఆవరణలో కార్యకర్తలతో కలిసి విలేకర్ల సమావేశంను



నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము అధికారంలో ఉన్న పదేండ్ల పాటు జర్నలిస్టుల సలహాలతో కుటుంబ సభ్యుల మాదిరిగా మండలాభివృద్ధికి సమిష్టిగా కృషి చేశామని, ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారం అడ్డం పెట్టుకోని కొందరు నాయకులు మండలంలోని అధికారులు, జర్నలిస్టులపై ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే, పార్టీ పదాదికారులు, సర్పంచులు, కార్యకర్తలందరు సమానమేనని, కానీ కాంగ్రెస్ కార్యాలయంలో పదవీ ఒకరిది, కూర్చీ మరోకరిగా ఉండటమే అధికార అహంకు నిదర్శనమన్నారు. మాజీ ఎంపీపీ గతంలో సైతం జర్నలిస్టులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డారని, వెంటనే ఆయనను పార్టీ నుండి సస్పెండ్ చేయాలని కోరారు. జర్నలిస్టులకు ఎల్లవేళాల బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఇక్కడ మాజీ జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కదుర్క నర్సయ్య, వైస్ చైర్మన్ ముద్దం శరత్, సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్, నాయకులు మ్యాకల సతీష్, తీట్ల రాజేష్, భూక్య గోవిందయక్, తదితరులు పాల్గొన్నారు

మూడవ వార్డులో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త :

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మెట్పల్లి పట్టణంలోని 3వ వార్డు ఇంద్ర నగరంలో 3వ వార్డు కౌన్సిలర్, జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ స్పోక్ పర్సన్ బత్తుల నరేష్ ఆధ్వర్యంలో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను సోమవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బత్తుల నరేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ స్మార్ట్ రేషన్ కార్డు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



చెరకు రసంతో గణనాథుడికి ప్రత్యేక అభిషేకం

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:

మెట్‌పల్లి పట్టణ ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం గణనాథుడికి చెరకు రసంతో ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు, అర్చనలు చేపట్టారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు మైలారపు రాంబాబు, సంఘం గౌరవ అధ్యక్షులు మాడిశెట్టి ప్రభాకర్, మహాజన్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



ప్రజలందరూ సుఖశాంతోషాలతో ఉండాలి

వై స్ ఎ అధ్యక్షులు శ్యామ్ సుందర్ గౌడ్

.వై ఎస్ ఏ ఆధ్వర్యం లో అన్నపూజ.

మెట్ పల్లి టౌన్,ప్రభాత వార్త:

ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వై ఎస్ ఏ అధ్యక్షులు పుదరి శ్యామ్ సుందర్ గౌడ్ అన్నారు.గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వై స్ ఎ సభ్యులు ఏర్పాటు చేసిన మంటపం లో ఎనిమిదవ రోజు సోమవారం వినాయకునికి ఘనంగా అభిషేకం నిర్వహించారు.పురోహితులు విదుమోళి శర్మ ఆధ్వర్యంలో పంచలోహ వినాయకునికి క్షీ రాభిషేకం మరియు పుష్పార్చన,పత్రీ మరియు గరక తో, అష్టోత్తర శతనామావళి, పూజలు నిర్వహించారు. అనంతరం వివిధ రకాల పళ్ళ తో అభిషేకం నిర్వహించారు. అనంతరం అన్నపూజ నిర్వహించారు.పురోహితులు విదుమోళి శర్మ మాట్లాడుతూ ఈ అన్న పూజ వల్ల అభిషేకం చేయడం వల్ల సకల పాపాలు హరించుకపోతాయి,మరియు సుఖశాంతోషాలతో ఉంటారని,అన్నానికి లోటు ఉండదని అన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మహాజన్ లవకుమార్ దంపతులు,చెట్లపెల్లి చక్రధర్ గౌడ్ ,గుంటక రవి చెట్లపెల్లి దేవేందర్ గౌడ్, జక్కని చిన్నయ్య, గుంటక అరవింద్ , పుదరి నర్స్‌గౌడ్ , జోగా నరేష్,సురుకుట్ల శ్రీనివాస్,మ్యకల శ్రీధర్, చంద్ర ప్రకాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

మానకొండూర్, ప్రభాతవార్త :

రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా అమలు చేసిన నూతన రేషన్ కార్డులను మానకొండూరు ఎమ్మెల్యే, టి పి సి సి రాష్ట్ర చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ లబ్ధిదారులకు అందజేశారు. సోమవారం సదాశివపల్లిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి పాల్గొని మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు మరింత సులభంగా అందనున్నాయని తెలిపారు. గత బీఆర్ఎస్ పాలకులకు కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం సాధ్యం కాలేదని, అది కాంగ్రెస్ ప్రభుత్వానికే సుసాధ్యమైందన్నారు. రేషన్ కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్లను అదనంగా చేర్చడం గాని, తప్పులను సవరించడం కూడా గత పాలకులకు చేతకాలేదని ఆయన విమర్శించారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజాప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇవ్వడమే కాకుండా స్మార్ట్ రేషన్ కార్డులు కూడా అందజేస్తోందన్నారు. అనంతరం మానకొండూరు మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఆకుల నందిని, తహసీల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీవో వరలక్ష్మి, మానకొండూర్ ప్యాక్స్ చైర్మన్ నాగిశెట్టి రాజయ్య, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మారెడ్డి, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి మల్లేశం, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తాళ్లపల్లి సంపత్ గౌడ్ , సర్పంచులు పెంచాల కిషన్‌రావు, బుర్ర శ్రీధర్ గౌడ్, మర్రి ఓదెలు యాదవ్, రామిడి తిరుమల్‌రెడ్డి, రేమిడి శ్రీనివాస్‌రెడ్డి, రేవెల్లి రాజలింగం, రామడుగు హరీష్, గొల్లెన కొమురయ్య, తాళ్లపల్లి నరేష్, కోండ్ర నరేష్, దూలం దేవేంద్ర, వీరస్వామి పాల్గొన్నారు.



రైతులకు నాణ్యమైన సేవలు అందించాలి

కలెక్టర్ గరిమా అగ్రవాల్
డీఏఈఎస్ఐ కోర్సు పూర్తి చేసుకున్న 40 మంది డీలర్లకు సర్టిఫికెట్ల ప్రదానం

సిరిసిల్ల అర్బన్ ప్రభాతవార్త

ఇన్‌పుట్ డీలర్లు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని రైతులకు మేలైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ గరిమా అగ్రవాల్ సూచించారు. 'డిప్లొమా ఇన్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ సర్వీసెస్ ఫర్ ఇన్‌పుట్ డీలర్స్' (డీఏఈఎస్ఐ) ఏడాది కోర్సును విజయవంతంగా పూర్తి చేసుకున్న జిల్లాలోని 40 మంది డీలర్లకు సోమవారం సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆమె సర్టిఫికెట్లు అందజేసి, అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నేల ఆరోగ్య నిర్వహణ, సమగ్ర సస్యరక్షణ, ఆధునిక పనిముట్ల వినియోగం, విత్తనోత్పత్తి, నీటి యాజమాన్య పద్ధతులపై శాస్త్రవేత్తలు అందించిన శిక్షణను డీలర్లు క్షేత్రస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులకు నకిలీ సలహాలు, నాణ్యమైన ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు అందించినప్పుడే వ్యవసాయం లాభసాటిగా మారుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి అప్జల్ బేగం, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





ఫిర్యాదుల పరిష్కారానికి తొలి ప్రాధాన్యం

ఎస్పీ మహేష్ బి.గితే ఆదేశం
గ్రీవెన్స్ డేలో 19 అర్జీల స్వీకరణ

సిరిసిల్ల అర్బన్ ప్రభాతవార్త

ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే స్పష్టం చేశారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డేలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితుల నుంచి ఆయన 19 అర్జీలు స్వీకరించారు. సమస్యలను వెంటనే చట్టపరంగా పరిష్కరించాలని సంబంధిత ఎస్హెచ్, సీఐలను ఫోన్‌లో ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ఠాణాలకు వచ్చే బాధితులతో అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించి పోలీసు వ్యవస్థపై భరోసా కల్పించాలని సూచించారు. గ్రీవెన్స్‌లో వచ్చే అర్జీలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేసి, పరిష్కార పురోగతిని సమీక్షిస్తున్నామని తెలిపారు. బాధితులు నిర్భయంగా నేరుగా అధికారులను కలిసి తమ సమస్యలు విన్నవించుకోవచ్చని పేర్కొన్నారు.

అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ సందడి



ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలములోని తాళ్లపల్లపల్లె, నర్సక్కపేట, అనంతారం గ్రామాల్లో సోమవారం పోషణ మాసోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ఆయా గ్రామాల సర్పంచులు కనకరాజు, శంకరవ్వ, రజిత వెంకటేశం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పోషకాహారం, ఆరోగ్యం, పరిశుభ్రతపై మహిళలు, చిన్నారులకు అవగాహన కల్పించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం ప్రాధాన్యాన్ని వివరించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు సూర్యకళ,

గణనాథుడికి ఘనంగా వీడ్కోలు

భక్తిశ్రద్ధలతో నిమజ్జనోత్సవం నిర్వహణ
ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎస్పీ మహేష్ బి.గితే దంపతులు

సిరిసిల్ల అర్బన్ ప్రభాతవార్త

రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా కొలువుదీరిన గణనాథుడి నిమజ్జనోత్సవం సోమవారం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధల నడుమ ముగిసింది. ఉత్సవాల్లో భాగంగా ప్రతిష్ఠించిన లంబోదరునికి జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే దంపతులు శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి, అన్నదాన వితరణను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. విఘ్నేశ్వరుని కృపాకటాక్షాలతో జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతిసౌభాగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రజా సంక్షేమం, శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం శ్రమిస్తున్న పోలీస్ యంత్రాంగం చేపట్టిన ప్రతి కార్యం ఎలాంటి విఘ్నాలు లేకుండా విజయవంతంగా పూర్తయ్యేలా మహాగణపతి ఆశీస్సులు ఉండాలని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. గత ఏడు రోజులుగా పోలీస్ కార్యాలయంలో విశేష పూజలందుకున్న గణనాథుని నిమజ్జన శోభాయాత్రను ఎస్పీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ యాత్రలో పోలీస్ అధికారులు, సిబ్బందితో పాటు వారి కుటుంబ సభ్యులు, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని డప్పు దరువుల నడుమ కోలాటాలు, నృత్యాలతో ఉత్సాహంగా సందడి చేశారు. "జై గణేశా" నినాదాలతో పోలీస్ ప్రాంగణమంతా ఆధ్యాత్మిక శోభతో మార్మోగింది. నవరాత్రోత్సవాలను ప్రశాంత వాతావరణంలో భక్తిప్రపత్తులతో నిర్వహించడంలో సహకరించిన సిబ్బందిని ఎస్పీ ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు, సీఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



బిక్కవాగు బ్రిడ్జి పనులు పూర్తి చేయాలనీ ఏబీవీపి నాయకుని ఆమరణ దీక్ష

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలములోని అనంతారం గ్రామ శివారులో బిక్కవాగుపై అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జి నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని ఏబీవిపి రాష్ట్ర నాయకుడు అక్కం నాగరాజు సోమవారం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టాడు. ముందుగా గ్రామములో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి



నివాళులు అర్పించి బ్రిడ్జిపై దీక్షకు పూనుకున్నాడు. గతములోఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఇచ్చిన హామీని విస్మరించడముతో దీక్షకు పూనుకున్నట్లు తెలిపారు. పనులు ఆరంభమయ్యే వరకు ఆమరణ దీక్ష కొనసాగుతుందని నాగరాజు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబాన్ని మాజీ మంత్రి పరామర్శ

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలములోని ఆరేపల్లి గ్రామ ఉపసర్పంచ్ గుడి కందుల భూమిరెడ్డి కొద్ది రోజుల క్రితం మరణించగా వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి సుద్దాల దేవయ్య సోమవారం వరామర్శించి, నంతాపాన్ని, సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోహనరావు, తెలుగుదేశం పార్టీ అధికార



ప్రతినిధి దామెర సత్యం, అన్నాడి నరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ తిరుపతి రెడ్డి, బద్దం హనుమంతరెడ్డి, ఎల్లోజీ, కముటం రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్ల వార్త



నూతన జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలికి సన్మానం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలంలోని వల్లంపట్లకు చెందిన కట్ట సౌమ్య నూతనంగా రాజరాజేశ్వరి జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలిగా ఎన్నిక య్యారు. ఈ సందర్భంగా సోమవారం గ్రామ సర్పంచ్ నేరెళ్ల విజయ్ ఆమెను ఘనంగా సన్మానించారు. సౌమ్యకు శాలువా కప్పి అభినందనలు తెలిపారు. జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలిగా ఎన్నిక కావడం వల్లంపట్ల గ్రామానికి గర్వకారణమని సర్పంచ్ పేర్కొన్నారు. మహిళల సంక్షేమం, అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలయ్య, అనిల్, నరేందర్, శ్రీకాంత్‌రెడ్డి, సులోచన, రుచిత, అంజలి, ఆంజనేయులు భూమయ్య, శారద, అరుణ్ పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమంలో భూమిరెడ్డి కీలకపాత్ర

కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రసమయి



ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలములోని ఆరేపల్లి గ్రామ ఉపసర్పంచ్ గుడి కందుల భూమిరెడ్డి ఇటీవల గుండెపోటుతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సోమవారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో భూమిరెడ్డి కీలకపాత్ర పోషించారని రసమయి బాలకిషన్ గుర్తుచేశారు. భూమిరెడ్డి మృతి పార్టీకి, గ్రామానికి తీరని లోటని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు టీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మోహనరావు, మాజీ సర్పంచ్ తిరుపతి రెడ్డి నాయకులు పాల్గొన్నారు.

ముదిరాజ్ సింహ గర్జన విజయవంతం చేయాలి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



ఈ నెల 26 న హలో ముదిరాజ్‌చలో సిరిసిల్ల సింహ గర్జన సభను విజయవంతం చేయాలని ముదిరాజ్ సభ్యులు పిలుపు నిచ్చారు. మండల కేంద్రములో సోమ వారం ఏర్పాటు చేసి సమావేశములో వారు మాట్లాడుతూ ముదిరాజ్ లను బీసీ డి నుండి బీసీ ఏ చేర్చి ఆదుకోవాల న్నారు. 50 ఏండ్లు నిండిన ప్రతి ముదిరాజ్ సభ్యునికి పెన్షన్ వచ్చే విధంగా ప్రభుత్వం వెంటనే కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ నాయకులు బాలరాజు ముదిరాజ్, రఘు, దేవయ్య, కార్తీక్, బుచ్చయ్య, కనుకయ్య, రాజు, సుధాకర్, కనుకయ్య, బాలరాజు, అనీల్, బాలరాజు, కార్తీక్, పరశురాం, రాజు, రవి, నరేష్, రాజు, శేఖర్, కనుకరాజు, రాజు పాల్గొన్నారు.

ఆనందోత్సవాల్లో.. ఆందోళన కలిగిస్తున్న డీజేలు

పెద్ద శబ్దాలతో గుండెపోటు ముప్పు
తల్లిదండ్రులకు మిగులుతుమ్న గుండెకోత

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

వినాయక నిమజ్జన వేడుకల్లో డీజే సౌండ్ వినియోగంపై నియంత్రణ అవసరమని మండల ప్రజలు కోరుతున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో వినాయక నిమజ్జనం సందర్భంగా నిర్వాహకులు డీజే బాక్సులు ఏర్పాటు చేస్తున్నారు. పెద్దపెద్ద శబ్దాలతో డీజేలు మోగిస్తూ గ్రామాల్లో ఊరేగింపులు నిర్వహిస్తున్నారు. అనంతరం అందుబాటులో ఉన్న చెరువులు, కుంటల్లో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేస్తున్నారు. అయితే డీజే శబ్దాలు వృద్ధులు, చిన్నారులు, యువతతో పాటు అనారోగ్యంతో ఉన్న వారికి తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారిపై అధిక శబ్దం ప్రభావం చూపే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వేడుకలు ఆనందంగా జరుపుకోవాలే తప్ప ఇతరులకు ఇబ్బందులు కలిగించేలా పెద్ద శబ్దాలు చేయడం సరికాదని ప్రజలు అంటున్నారు. వినాయక నిమజ్జన వేడుకల్లో డీజేలకు బదులుగా పరిమిత శబ్దంతో సంప్రదాయ పద్ధతుల్లో ఊరేగింపులు నిర్వహించాలని కోరుతున్నారు. వేడుకల పేరుతో ఎవరి ఇంట్లోనూ గుండెకోత మిగలకుండా నిర్వాహకులు బాధ్యతగా వ్యవహరించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

దివ్యాంగుడికి దిక్కెవరుడిగ్రీ పూర్తిచేసి ఉద్యోగం కోసం ఎదురుచూపు

ఉపాధి కోసం ప్రజావాణి లో కలెక్టర్ కు మొర పెట్టుకున్న రాజు

ముస్తాబాద్ ప్రభాతవార్త



జీవనభృతి కోసం తిరగని చోటు లేదు, మంత్రులను కలిసిన కనికరం చూపడం లేదు, అధికారుల చుట్టూ తిరిగిన ఫలితం లేదంటూ ఏదైనా ఉద్యోగం కల్పించాలని సోమవారం నిర్వహించిన ప్రజావాణి లో కలెక్టర్ కు మొరపెట్టున్నాడు. ముస్తాబాద్ మండలం గూడూరు గ్రామానికి చెందిన మినుప రాజు తన తండ్రి ఇటీవలే మృతి చెందడం తో ఇంటి పెద్దదిక్కు కోల్పోయిన రాజు ఆర్థిక భారం తో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుం టున్నాడు. అమ్మకు ఆరోగ్యం సహకరించక పోవడంతో కుటుంబ పోషణ భారం తనపై పడుతుందని, తన సొంత చేతుల మీదుగా తల్లిని పోషించుకోవాలని ఏదైనా ప్రైవేట్ ఉద్యోగం కల్పించాలని అధికారులను వేడుకుంటున్నాడు. దివ్యాంగుడిగా ఉన్న నన్ను చూసి ఎవ్వరు కనికరించడం లేదని రోదిస్తున్నాడు. ఏదైనా ప్రైవేట్ ఉద్యోగం కల్పించి కుటుంబ పోషణ కు సహకరించి మా కుటుంబాన్ని ఆదుకోవాలని మీనుప రాజు ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ కు వినతి పత్రం అందజేశాడు.

నామాపూర్ మోడల్ స్కూల్ లో విద్యార్థులకు ప్రాక్టికల్ రోబోటిక్స్

ముస్తాబాద్ ప్రభాతవార్త

ముస్తాబాద్ మండలం నామపూర్ తెలంగాణ మోడల్ స్కూల్ లో పిఎం శ్రీ సోహం అకాడమీ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్‌కు చెందిన రోబోటిక్స్ ఇన్ అకాడెమిక్స్ ఆర్ఐఎ ఆధ్వర్యంలో, పరివర్తన్ హీడీఎఫ్ సి బ్యాంక్ సహకారంతో ఒకరోజు ప్రాక్టికల్ రోబోటిక్స్ వర్క్‌షాప్ విజయవంతంగా నిర్వహించారు. ఈ వర్క్‌షాప్ ద్వారా పాఠశాలలో తొలిసారిగా రోబోటిక్స్ క్లబ్ ఏర్పాటు చేసి విద్యార్థులకు ప్రాక్టికల్ రోబోటిక్స్ విద్యను పరిచయం చేశారు. ఈ శిక్షణా కార్యక్రమంలో మొత్తం 66 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు రోబోటిక్స్ యొక్క ప్రాథమిక అంశాలు, ఎలక్ట్రానిక్స్, సెన్సార్లు, మోటార్లు, సర్క్యూట్ బిల్డింగ్, రోబోటిక్ పార్ట్స్ వినియోగం వంటి అంశాలపై ప్రత్యక్ష శిక్షణ అందించారు. ఇప్పటికే తెలంగాణలోని 33 జిల్లాలకు చేరుకుని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రాక్టికల్ రోబోటిక్స్ విద్యను అందిస్తోంది. అకాడమీ ఆధ్వర్యంలో సోహం లీడర్‌షిప్ ప్రోగ్రామ్ ఎస్ ఎల్ఎఫ్, సోహం యోగా, సోహం వంటి కార్యక్రమాలు కూడ కొనసాగుతున్నాయని. ప్రిన్సిపాల్ కొండల్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమములో అటల్ ల్యాబ్ ఇంచార్జి విజయలక్ష్మి, డాక్టర్ శ్రీనివాస చారి ఉపాధ్యాయ బృందం ట్రైనర్ అరవింద్, జేఎన్ టీయూ సిరిసిల్ల విద్యార్థులు పాల్గొన్నారు.

డీజేలు పెడితే కఠిన చర్యలు: ఎస్పీ మహేష్ బి. గితే

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:

గణేష్ ఉత్సవాలను జిల్లా ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, నిమజ్జన శోభాయాత్రలో ఎట్టిపరిస్థితుల్లోనూ డీజేలకు అనుమతి లేదని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే స్పష్టం చేశారు. సోమవారం సిరిసిల్ల పట్టణంలోని పలు గణపతి మండపాలను ఆయన సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండపాల వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలించి నిర్వాహకులతో మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా దాదాపు 2,200 మండపాలు ఏర్పాటయ్యాయని, ప్రతి ఒక్కరూ పోలీసు శాఖ సూచించిన నియమ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించి డీజేలు ఉపయోగిస్తే డీజే యజమానులతో పాటు మండప నిర్వాహకులపై కూడా చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. నిర్వాహకులు సమన్వయంతో వ్యవహరించి, నిర్దేశిత సమయంలోగా నిమజ్జన ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు. ఎస్పీ వెంట పట్టణ సీఐ శ్రీనివాస్, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి



కలెక్టర్ గరిమ అగ్రవాల్
జిల్లావ్యాప్తంగా 'ప్రజావాణి'కి 249 దరఖాస్తులు

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:

'ప్రజావాణి'లో ప్రజలు అందించే సమస్యల అర్జీలకు ప్రాధాన్యమిచ్చి, వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఆమె అర్జీదారుల నుంచి నేరుగా దరఖాస్తులు స్వీకరించారు. సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించి బాధితులకు ఊరట కల్పించాలని స్పష్టం చేశారు. కలెక్టరేట్‌లోని ఐడీవోసీలో 172 దరఖాస్తులు రాగా, వాటిని సంబంధిత శాఖల అధికారులకు బదిలీ చేశారు. డివిజన్ స్థాయిలో సిరిసిల్ల ఆర్డీవో కార్యాలయంలో 8, వేములవాడలో 10 అర్జీలు అందాయి. జిల్లాలోని 12 మండలాల ఎంపీడీవో కార్యాలయాల్లో నిర్వహించిన ప్రజావాణికి 59 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. వీటిలో అత్యధికంగా ముస్తాబాద్‌లో 16, వేములవాడ రూరల్‌లో 11 వచ్చాయి. ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి సుదూర ప్రాంతాల నుంచి కలెక్టరేట్‌కు రావాల్సిన అవసరం లేకుండా డివిజన్, మండల స్థాయి ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అన్ని స్థాయిల్లో దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఆర్వో జయశ్రీ, జడ్పీ సీఈవో వెంకట మాధవరావు, ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

అంకుసాపూర్‌లో ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ లావాదేవీలపై అవగాహన

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త



తంగళ్ళపల్లి మండలం అంకుసాపూర్ గ్రామంలో కెడి సిసి బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత డిజిటల్ లావాదేవీలపై కళాకారులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిజిటల్ లావాదేవీలు, బ్యాంకింగ్ పథకాల పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ ఆలీ, ఫీల్డ్ ఆఫీసర్ నాగరాజు, సర్పంచ్ అంచ శ్రీనివాసరెడ్డి, వార్డు సభ్యులు సోవణపల్లి బాలయ్య, రేగుల రాజు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుర్మ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

బాపూజీ ఆశయాలను కొనసాగించాలి

మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ
ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి

సిరిసిల్ల అర్బన్ ప్రభాతవార్త



తెలంగాణ విముక్తి, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జీవితాంతం పరితపించిన మహనీయుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి కొనియాడారు. పట్టణంలోని బాపూజీ చౌరస్తాలో సోమవారం ఆయన వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. స్వాతంత్ర్యోద్యమంతో పాటు నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా సాగిన సాయుధ పోరాటంలో బాపూజీ వీరోచిత పాత్ర పోషించారన్నారు. ప్రత్యేక తెలంగాణ ఆకాంక్ష కోసం ఉమ్మడి రాష్ట్రంలో మంత్రి పదవినే తృణప్రాయంగా త్యజించిన నిఖార్సయిన నాయకుడని గుర్తుచేశారు. మలిదశ ఉద్యమంలో కేసీఆర్‌కు మార్గదర్శిగా నిలిచి అమూల్యమైన సూచనలు అందించారన్నారు. అఖిల భారత పద్మశాలి సంఘం ఏర్పాటు చేసి, చేనేతలు, పద్మశాలీల ఐక్యతకు విశేష కృషి చేశారని తెలిపారు. ఆయన చూపిన బాటలో నడవడమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ నెల 27న నిర్వహించే బాపూజీ జయంతి వేడుకలను పెద్దఎత్తున విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఖాదీర్ పాషా, వైస్ చైర్మన్ దార్ల సందీప్, కౌన్సిలర్లు, పద్మశాలి సంఘం అధ్యక్షుడు దూడం శంకర్, యువజన సంఘం అధ్యక్షుడు సబ్బని హరీష్, వివిధ అసోసియేషన్ల ప్రతినిధులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

రెడ్డి జాగృతి సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడిగా సోమిరెడ్డి ప్రవీణ్ రెడ్డి నియామకం

తంగళ్ళపల్లి ప్రభాతవార్త

రెడ్డి జాగృతి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడిగా తంగళ్లపల్లి మండలం చిన్న లింగాపూర్ గ్రామానికి చెందిన సోమిరెడ్డి ప్రవీణ్ రెడ్డి నియమితులయ్యారు. హైదరాబాద్ లో జరిగిన రెడ్డి జాగృతి రాష్ట్ర స్థాయి సమావేశంలో ఈ నియామకం చేపట్టారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు బూతెంగారి మాధవరెడ్డి, వ్యవస్థాపక సభ్యులు నీరుడి దయాకర్ రెడ్డి, జాతీయ అధ్యక్షులు ఎడ్ల ఉప్పల్ రెడ్డి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పోరెడ్డి కవితా రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ రెడ్డి జాగృతి లక్ష్యాలను ముందుకు తీసుకెళ్తానని, నిరుపేద రెడ్డిలకు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు, రెడ్డి కార్పొరేషన్ కోసం కృషి చేస్తానని అన్నారు. తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.

గుట్టను కాపాడండి..స్కూల్ స్థలాన్ని మార్చండి

25 కోట్ల ప్రజాధనం వృధా చేయవద్దని జగిత్యాల కలెక్టర్‌కు మోరపల్లి గ్రామ ప్రజల విజ్ఞప్తి

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ మోరపల్లి గ్రామ శివారులో ఉన్న మోరపల్లి సర్వే నంబర్ 154లోని 8 ఎకరాలు గుట్టను ప్రభుత్వ పాఠశాల నిర్మాణం కోసం చదును చేయాలనే నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని ఆ గ్రామ ప్రజలు జగిత్యాల జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ మేరకు వారు కలెక్టర్‌కు ఒక వినతిపత్రం అందజేశారు. గ్రామానికి ప్రభుత్వ పాఠశాల మంజూరు కావడాన్ని తాము మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నామని,అయితే పాఠశాల నిర్మాణానికి ఎంపిక చేసిన స్థలం పట్ల మాత్రమే తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నామని వారు స్పష్టం చేశారు.సుమారు 50 అడుగుల ఎత్తులో ఉన్న ఈ గుట్టను ప్రొక్లెయిన్ల సహాయంతో చదును చేసి,బ్లాస్టింగ్ మిషన్లతో రాళ్లను పగలగొట్టి పిల్లర్లకు పునాదులు వేయడానికి అదనంగా దాదాపు 25 కోట్ల మేర ఖర్చవుతుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ఇది ముమ్మాటికీ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడమేనని వారు వాపోతున్నారు.గుట్టను చదును చేయడానికి పెట్టే అదనపు ఖర్చుతో ప్రధాన రహదారికి ఆనుకునే సుమారు 25 ఎకరాల సమతల భూమిని అందుబాటులోకి తీసుకురావచ్చని వారు సూచిస్తున్నారు. అంతేకాకుండా,ఈ గుట్టను తొలగించే క్రమంలో దాదాపు లక్ష చెట్లను నరకాల్సి వస్తుందని, దీనివల్ల పర్యావరణానికి తీవ్ర విఘాతం కలగడమే కాకుండా,భవిష్యత్తులో భూగర్భ జలాలు మరింత అడుగంటిపోయే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తరతరాలుగా కాపాడుకుంటూ వస్తున్న ఈ గుట్ట మోరపల్లి గ్రామానికి మిగిలి ఉన్న ఏకైక ఆస్తి అని, స్కూల్ నిర్మాణం పేరుతో దీనిని నాశనం చేయడం తగదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.పాఠశాల నిర్మాణానికి ఎలాంటి



అదనపు ఖర్చు అవసరం లేని,అనువైన ప్రభుత్వ సమతల భూములు గ్రామంలో ఖాళీగా ఉన్నాయని వారు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.భావితరాల భవిష్యత్తును,పర్యావరణ పరిరక్షణను,ప్రభుత్వ ధనాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లా కలెక్టర్ ఈ నిర్ణయాన్ని పునఃపరిశీలించి,పాఠశాల నిర్మాణాన్ని అనువైన సమతల ప్రదేశానికి మార్చాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ప్యాక్స్ చైర్మన్ పత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి,ఉపసర్పంచ్ ఆగునూరి గంగరాజాం,మాజీ ఉపసర్పంచ్ ప్రకాష్,దమ్మ లింగారెడ్డి,మాజీ ఎంపిటిసి దొంగ మోహన్ రెడ్డి, నాయకులు దుమల దేవయ్య,అబ్దుల్లా,బేతి రాంమోహన్ రెడ్డి,కన్నవేణి అమరేందర్ రెడ్డి, ఎడమల నారాయణ రెడ్డి,దీకొండ రమేష్,తురగ జైపాల్,కాలగిరి తిరుపతి రెడ్డి,ఎడమల రాజిరెడ్డి, ఎడమల మల్లారెడ్డి,బోల్లె వంశి తదితరులు పాల్గొన్నారు.

డీజే మోగితే సీజ్ చేస్తాం

జగిత్యాల రూరల్ ఎస్ఐ హెచ్చరిక



జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: జగిత్యాల మండలం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గణేష్ మండపాల నిర్వాహకులు,యువజన సంఘాలు గణేష్ నిమజ్జన ఊరేగింపుల్లో డీజే సౌండ్ సిస్టమ్‌లను ఉపయోగించకుండా ప్రశాంత వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలని జగిత్యాల రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఆర్.ఉమా సాగర్ కోరారు.సాధారణంగా డీజేల శబ్దం 120 నుండి 150 డెసిబుల్స్ కంటే ఎక్కువగా ఉండటం వల్ల బీపీ,గుండె వేగం ఒక్కసారిగా పెరిగి గుండె సంబంధిత వ్యాధులు ఉన్నవారికి,వృద్ధులకు గుండెపోటు వచ్చే ప్రమాదం ఉందని ఆయన తెలిపారు.చిన్న పిల్లలు,గర్భిణులు,వృద్ధులపై తీవ్ర ప్రభావం పడి శాశ్వత చెవుడు రావడంతో పాటు మెదడు నరాలపై ఒత్తిడి పడే అవకాశం ఉందని పేర్కొన్నారు.గతంలో డీజేల శబ్దానికి గుండె ఆగి మరణించిన ఘటనలు కూడా ఉన్నందున,మానవతా దృక్పథంతో డీజేలను పూర్తిగా బహిష్కరించాలని పిలుపునిచ్చారు. డీజేలకు బదులుగా సాంప్రదాయ డప్పులు, భజనలు,కోలాటాలతో భక్తిశ్రద్ధల నడుమ నిమజ్జనాన్ని జరుపుకోవాలని సూచించారు. ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించేలా నిబంధనలు అతిక్రమించి డీజేలు ఉపయోగిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు,సౌండ్ సిస్టమ్‌లను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ప్రజలందరూ సహకరించి నిమజ్జన కార్యక్రమాలను సురక్షితంగా,ప్రశాంతంగా నిర్వహించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

సెర్ప్ కార్యక్రమాలను విజయవంతం చేయాలి

-నూతన సమాఖ్యకు డీఆర్డీఓ రఘువరణ్ పిలుపు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: సెర్ప్ ద్వారా ప్రభుత్వం చేపడుతున్న వివిధ అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో విజయవంతం చేసి మహిళల ఆర్థిక పురోగతికి నూతనంగా ఎన్నికైన జిల్లా మహిళా సమాఖ్య సమిష్టిగా కృషి చేయాలని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి యం. రఘువరణ్ పిలుపునిచ్చారు.నూతనంగా ఎన్నికైన జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు యన్.ఆమనీ,కార్యదర్శి రజిత, కోశాధికారి వి.రూపకళ జిల్లా కార్యాలయంలో డీఆర్డీఓ యం.రఘువరణ్,అదనపు డీఆర్డీఓ పి.సునీతలను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి అధికారులు అభినందనలు తెలిపారు.అనంతరం డీఆర్డీఓ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతం 18 మండల సమాఖ్యలు,565 గ్రామ సమాఖ్యలు, 15,466 స్వశక్తి సంఘాల పరిధిలో మొత్తం 1,80,234 మంది సభ్యులు ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం మహిళల ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా వడ్డీ లేని రుణాల పంపిణీతో పాటు, ఫామ్,నాన్



ఫామ్ రంగాలు,ఉత్పత్తి ఆధారిత విక్రయాలు,మార్కెటింగ్ సౌకర్యాలు వంటి పలు రకాల ఆదాయాభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఈ ఫలాలు ప్రతీ స్వశక్తి సంఘ సభ్యురాలికి చేరేలా చూడటంలో సెర్ప్ సిబ్బందితో పాటు జిల్లా సమాఖ్య బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ పి.సునీత,డీపీఎంలు రమేష్, నారాయణ,నాగేశ్వర్ రావు,ఏపీఎంలు వి. గంగాధర్,త్రివేణి, హుస్సేన్,శ్రీనివాస్,సీసీలు సత్యం,రాజులతో పాటు జిల్లా సమాఖ్య సిబ్బంది భాగ్య,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

నాగారం యూత్ ఆధ్వర్యంలో అన్నదానం

రాయికల్ ప్రభాతవార్త: రాయికల్‌పట్టణంలోని నాగారం వాడలో నాగారం యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్‌రెడ్డి పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురికి అన్నదానం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కట్కం రవి, కౌన్సిలర్లు బత్తిని మహేశ్వరి నాగరాజు, రాకేష్ నాయక్, మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ ,నాయకులు దావా సురేష్, శ్రీధర్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, గోపి, రాజారెడ్డి, అనిల్, బర్కం మల్లేష్, భూమన్న, ఏనుగంటి రవి, పొన్నం చిట్టి తదితరులు పాల్గొన్నారు. అలాగే నాగారం యూత్ సభ్యులు సంజీవ్, శ్రీకాంత్, రాజేష్‌తో పాటు స్థానిక ప్రజలు పాల్గొన్నారు. యూత్ సభ్యులు సమన్వయంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి భక్తులు, స్థానికులకు భోజనం వడ్డించారు. సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.



జగిత్యాల వార్త



అంగన్వాడీ నిర్వహణ కమిటీలను బలోపేతం చేయాలి

.. సూపర్‌వైజర్ ఎన్. సుధారాణి



కొడిమ్యాల, ప్రభాతవార్త: కొడిమ్యాల మండల కేంద్రంలోని రామకిష్టాపూర్ అంగన్వాడీ కేంద్రాల్లో ఐసీడీఎస్ మల్యాల ప్రాజెక్టు ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ నిర్వహణ కమిటీలను బలోపేతం చేయడం, చిన్నారుల ఆరోగ్యం, పోషణపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం వంటి అంశాలపై కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూడూర్ సెక్టార్ సూపర్‌వైజర్ ఎన్. సుధారాణి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించే రోజువారీ కార్యక్రమాలను అంగన్వాడీ నిర్వహణ కమిటీలు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాలు క్రమపద్ధతిలో నిర్వహించబడేలా కమిటీ సభ్యులు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని అన్నారు. చిన్నారులకు అందించే పోషకాహారం, ప్రీస్కూల్ విద్య, ఆరోగ్య పరిరక్షణ, పరిశుభ్రత వంటి అంశాలపై తల్లులు, అంగన్వాడీ సిబ్బందికి తగిన సూచనలు చేశారు. పిల్లల సమగ్ర అభివృద్ధికి అంగన్వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నందున, వాటి నిర్వహణలో తల్లులు, కమిటీ సభ్యులు మరుకుగా భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు వినోద, విజయ, పంచాయతీ కార్యదర్శి నవీన్, ఆశా కార్యకర్త, పాఠశాల ఉపాధ్యాయుడు రమేష్, అంగన్వాడీ నిర్వహణ కమిటీ సభ్యులు, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ క్వార్టర్లను ప్రజావసరాలకు వినియోగించాలి



జగిత్యాల టౌన్,ప్రభాత వార్త: జగిత్యాల పట్టణంలోని శ్రీరామ థియేటర్ ఎదురు సందు నుంచి టీవీ స్టేషన్ వరకు వెళ్లే మార్గంలో శిథిలావస్థకు చేరుకున్న ప్రభుత్వ, మున్సిపల్ క్వార్టర్ల సమస్యను పరిష్కరించాలని కోరుతూ కౌన్సిలర్ అరవ లక్ష్మి, ఎ సి స్ రాజు ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.చాలా కాలంగా వినియోగంలో లేకపోవడంతో మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ డీఈ తదితర క్వార్టర్లు పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయని, భవనాలు ప్రమాదకరంగా మారడంతో పాటు పరిసర ప్రాంతాలు అపరిశుభ్రంగా మారుతున్నాయని వారు తెలిపారు. రాత్రి వేళల్లో ఈ ప్రాంతం అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రంగా మారే అవకాశం ఉండటంతో స్థానిక ప్రజలు, ముఖ్యంగా మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.అలాగే రైతుబజార్‌లో పెద్ద ఎత్తున కూరగాయల వ్యాపారం నిర్వహించే దళారుల బండ్లు రాత్రి వేళల్లో నివాస ప్రాంతాల గుండా రావడం వల్ల స్థానిక ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా కూరగాయల వ్యాపారాన్ని బీట్ బజార్‌లోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌కు తరలించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.గతంలో రైతుబజార్ కోసం మున్సిపల్ నుంచి 32 గుంటల స్థలం తీసుకున్న నేపథ్యంలో, దరూర్ క్యాంప్ ప్రాంతంలో మున్సిపాలిటీకి కేటాయిస్తామని మార్కెటింగ్ శాఖ అధికారులు తెలిపిన 5 ఎకరాల స్థలాన్ని ఇప్పటికైనా కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.శిథిలమైన క్వార్టర్లను సంబంధిత అధికారులు తక్షణమే పరిశీలించి, అవసరమైన భద్రతా చర్యలు చేపట్టి, సాధ్యమైన చోట వాటిని ప్రజోపయోగ కార్యక్రమాలకు వినియోగంలోకి తీసుకురావాలని కౌన్సిలర్ అరవ లక్ష్మి, ఎ సి స్ రాజు జిల్లా కలెక్టర్‌ను కోరారు.

చింతకుంట కెనాల్ వద్ద తీవ్ర ఉద్రిక్తత

బీజేపీ నాయకులు, కార్యకర్తలపై పోలీసుల లాఠీఛార్జ్

రూరల్ ఏ సీ పీ, కొత్తపల్లి సీ ఐ పై మండిపాటు

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

కరీంనగర్ నగర శివారులోని చింతకుంట కెనాల్ వద్ద సోమవారం తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గణేష్ నిమజ్జనం కోసం చింతకుంట కెనాల్‌కు నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నాకు దిగిన బీజేపీ నాయకులు, కార్యకర్తలపై పోలీసులు లాఠీఛార్జ్ చేశారు. ఈ క్రమంలో పోలీసులు, బీజేపీ శ్రేణుల మధ్య తీవ్ర వాగ్వాదం, తోపులాట జరిగింది. గణేష్ విగ్రహాల నిమజ్జనానికి నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్ డిప్యూటీ మేయర్ సునీల్ రావు,బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం, పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావు ఆధ్వర్యంలో కార్యకర్తలు చింతకుంట కెనాల్ వద్ద నిరసనకు దిగారు. ధర్నా చేస్తున్న కార్యకర్తలను పోలీసులు అడ్డుకోవడంతో వాతావరణం వేడెక్కింది. ఏసీపీ విజయ్ కుమార్, కొత్తపల్లి సీఐ కోటేశ్వర్ ఆధ్వర్యంలో పోలీసులు ప్రదర్శించిన తీరుపై



బీజేపీ శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. అనంతరం నిరసనకారులను అదుపు చేసే క్రమంలో పోలీసులు విచక్షణారహితంగా లాఠీఛార్జ్ చేశారని నాయకులు ఆరోపించారు.

హిందూ పండుగలంటే కాంగ్రెస్‌కు చులకన:

సాయిని మల్లేశంఅరెస్ట్ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం మాట్లాడుతూ.. హిందూ పండుగలంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి అంత చులకన ఎందుకని ప్రశ్నించారు. కాంగ్రెస్‌కు పోయే కాలం దాపురించిందని, కెనాల్‌కు నీటిని వదిలేవరకు తమ ఉద్యమాన్ని ఆపేది లేదని స్పష్టం చేశారు.

పోలీసుల లాఠీలతో ఉద్యమాలు ఆగవు:

బోయినిపల్లి ప్రవీణ్ రావుపార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావు మాట్లాడుతూ.. గణేష్ నిమజ్జనానికి నీళ్లివ్వాలని అడిగితే లాఠీలతో కొట్టిస్తారా అని నిలదీశారు. కాంగ్రెస్ నేతలు ఖబర్దార్ అని హెచ్చరిస్తూ, బీజేపీ కార్యకర్తలు తలుచుకుంటే కాంగ్రెస్ నాయకులు రోడ్లపై తిరగలేరని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రాజకీయంగా నిమజ్జనం చేస్తాం:

డిప్యూటీ మేయర్ సునీల్ రావుడిప్యూటీ మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ.. గణేష్ నిమజ్జనానికి కేవలం అర టీఎంసీ నీళ్లు అడిగితే ఇవ్వకపోవడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర మంత్రినా లేక కేవలం కోదాడ, హుజూర్ నగర్‌లకే మంత్రినా అని ఎద్దేవా చేశారు. స్వార్థ రాజకీయం కోసం నీళ్లను కోదాడకు తరలించుకుపోతున్నారని ఆరోపించారు. నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేసినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం నీటిని విడుదల చేయకపోవడం దారుణమన్నారు.

వార్డు మెంబెర్ల ఫోరమ్ జిల్లా కో. ఇంచార్జీగా అసిఫ్ హబీబ్

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

కరీంనగర్ జిల్లా వార్డు మెంబర్ల ఫోరం జిల్లా కో ఇంచార్జీ గా తిమ్మాపూర్ మండలం రామకృష్ణకాలనీ గ్రామానికి చెందిన వార్డు మెంబర్ ఆసిఫ్ హబీబ్ నియామకమయ్యారు. ఈ మేరకు ఫోరం వ్యవస్థాపక అధ్యక్షురాలు నాగబెల్లి జ్యోతి ఉత్తర్వులు జారీ చేశారు. వార్డు సభ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.



సీఎంఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

తిమ్మాపూర్, ప్రభాత వార్త

తిమ్మాపూర్ మండలానికి చెందిన 119 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా రూ.43.66 లక్షల ఆర్థిక సాయం మంజూరైనట్లు మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు.సోమవారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే కవ్వంపల్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో చికిత్స పొందుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఆర్థికంగా అండగా నిలుస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, ప్యాక్స్ చైర్మన్ గోపు మల్లారెడ్డి, నాయకులు పొన్నాల సంపత్, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, బిల్ల సంతోష్, అసోద శ్రీనివాస్, మామిడి అనిల్ కుమార్, బుదారపు శ్రీనివాస్, చింతల లక్ష్మారెడ్డి, కొత్త తిరుపతిరెడ్డి, గుంటి మల్లేశం, గొట్టిముక్కుల సంపత్ రెడ్డి, పోలు రాము, రమేశ్, పోతుగంటి శ్రీనివాస్, రావుల శ్రీనివాస్, రజాక్‌తో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.



పార్కింగ్ స్థలాలు లేక నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నటువంటి వైన్ షాపులపై చర్యలు తీసుకోవాలి



తిమ్మాపూర్, ప్రభాత వార్త :

నుస్తులాపూర్ నుండి నల్లగొండ రూట్ లో రోడ్డుకు ఆనుకొని ఉన్నటువంటి రెండు వైన్స్ షాపులకు పార్కింగ్ స్థలాలు లేక రోడ్లపైనే బండ్లు విచ్చలవిడిగా పార్కు చేస్తూ మద్యం విక్రయాలు జరుగుతున్నాయి సాయంత్రం వేళ అయితే ఫ్యామిలీల తో వెళ్లేటువంటి వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తుంది నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నటువంటి వైన్ షాపులపై చర్యలు తీసుకోవాలని తిమ్మాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో జరిగినటువంటి ప్రజావాణిలో ఎంపీడీవో మల్హోత్ర , ఎక్సైజ్ ఎస్సై సింధు కు ఫిర్యాదు చేశారు

మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి

మానకొండూర్, ప్రభాతవార్త :



మానకొండూరు మండల కేంద్రానికి చెందిన నందగిరి రామచంద్రం ఇటీవల మృతి చెందాడు. సోమవారం మానకొండూరు మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండి తాజుద్దీన్, కొండ్ర శంకర్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ఆద్యాయని కూచిపూడి నృత్యం

తిమ్మాపూర్, ప్రభాత వార్త :



కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని ఎనిమిదో డివిజన్ అలుగునూరు వినాయక మండపం వద్ద పదో తరగతి విద్యార్థిని ఇటుకల ఆద్యాయని చేసిన కూచిపూడి నాట్య ప్రదర్శన అందరినీ విశేషంగా అలరించింది. పెద్దపల్లి జిల్లా రానాపూర్‌కు చెందిన ఆద్యాయని, తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతోంది. నాట్యంపై ఉన్న మక్కువతో ఈమె కరీంనగర్‌లో గత నాలుగు సంవత్సరాలుగా కూచిపూడి నృత్యంలో శిక్షణ తీసుకుంటోంది.ఈ ఉత్సవాల్లో భాగంగా ఆద్యాయని ప్రదర్శించిన జతీ స్వరం, నంద బాల నృత్య రూపకాలు భక్తులను మంత్రముగ్ధులను చేశాయి. గతంలో తాను శ్రీశైలం దేవస్థానంలో జరిగిన నాట్య ప్రదర్శనలోనూ పాల్గొన్నట్లు ఆద్యాయని తెలిపింది. ఈ బాలిక తండ్రి ఒక కారు షోరూమ్‌లో మేనేజర్‌గా పనిచేస్తుండగా, తల్లి టైలరింగ్ చేస్తారు. తమ కూతురికి నృత్యంపై ఉన్న ఆసక్తిని గుర్తించి, ఎంతో శ్రమపడి కోచింగ్ ఇప్పిస్తున్నట్లు తల్లిదండ్రులు తెలిపారు. అద్భుతమైన ప్రదర్శన ఇచ్చిన విద్యార్థినిని ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానికులు ప్రత్యేకంగా అభినందించారు.

కరీంనగర్ వార్త

ప్రజావాణి దరఖాస్తులనుపెండింగ్ లో ఉంచొద్దు

కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ టౌన్,ప్రభాత వార్త:



ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరం పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ చిత్రా మిశ్రా, సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించగా అదనపు కలెక్టర్లు శ్రీనివాసరెడ్డి , అశ్విని తానాజీ వాకడే, డీఆర్వో స్వామి, ఆర్డీవో షర్మిల, తదితర శాఖల అధికారులతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. మొత్తం 145 అర్జీలు రాగా, అత్యధికంగా గృహ నిర్మాణ శాఖకు 37, కరీంనగర్ నగరపాలక కు32 దరఖాస్తులు వచ్చాయి. వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మైనర్లకు పాగాకు ఉత్పత్తులు అమ్మొద్దు

సీనియర్ సివిల్ జడ్జి యశ్వంత్ సింగ్ హెచ్చరిక

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త :



మైనర్లకు పొగాకు ఉత్పత్తులు అమ్మితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి వై. యశ్వంత్ సింగ్ స్పష్టం చేశారు. జిల్లా న్యాయ సేవా సదన్ లో కరీంనగర్ పట్టణ పరిధిలోని పాన్ షాప్, టేలా వ్యాపారస్తులతో ఆయన ఒక ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి యశ్వంత్ సింగ్ మాట్లాడుతూ.. కొందరు అక్రమార్కులు గంజాయిని చాక్లెట్ల రూపంలో విక్రయిస్తున్నట్లు సమాచారం ఉందని, వీటిపట్ల పాన్ టేల వ్యాపారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గంజాయిని నిర్మూలించడంలో వ్యాపారులు కీలక పాత్ర పోషించాలని, ఎవరైనా గంజాయి విక్రయించినా, సరఫరా చేసినా లేదా సేవిస్తున్నట్లు తెలిసినా తక్షణమే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని పిలుపునిచ్చారు. డిప్యూటీ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేష్, న్యాయవాది సిద్ధికి, కరీంనగర్ వన్ టౌన్ ఎస్ ఐ రాజన్న,, టూ టౌన్ఎస్ ఐ శ్రీనాథ్ , త్రీ టౌన్ ఎస్ఐ చేరాలు లతో పాటు పలువురు పాన్ టేలా వ్యాపారస్తులు పాల్గొన్నారు

డీసీఎం వ్యాన్ అసోసియేన్ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం

కొత్తపల్లి సెప్టెంబర్ 21 (ప్రభాతవార్త) కరీంనగర్ జిల్లా డీసీఎం వ్యాన్ ఓనర్ అసోసియేషన్ అధ్యక్షుడు బండి మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో శ్రీ విఘ్నేశ్వర స్వామి అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలో ప్రాథమి గొర్రెల పెంపుగా దార్ల .సహకార యూనియన్ లిమిటెడ్ కరీంనగర్ జిల్లా చైర్మన్ భాష వేణి మల్లేష్ యాదవ్ వైస్ చైర్మన్ చిగుర్ల శ్రీనివాస్ కురుమ. డైరెక్టర్స్ సదానందం యాదవ్ సురేష్ యాదవ్ పరశురాం యాదవ్ అయితే రవీందర్ కురుమ దాడి అంజనేయులు యాదవ్ లు పాల్గొన్నారు.

స్వచ్ఛత మన అందరి బాధ్యత

చిగురుమామిడి, ప్రభాత వార్త : చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లి గ్రామంలో సోమవారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని సర్పంచ్ సన్నిల్ల కవితవెంకటేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతు పరిశుభ్రమైన గ్రామమే మన లక్ష్యం అనే సందేశంతో గ్రామంలో నిరంతరం పారిశుధ్య పనులు చేపడుతూ ఎప్పటికప్పుడు చెత్తను తొలగిస్తూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తున్నవారే పారిశుధ్య కార్మికుల పాత్ర చాల గొప్పదాని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు సహకరించాలని అన్నారు. గ్రామ సర్పంచ్ సన్నిల్ల కవిత వెంకటేష్, ఉప సర్పంచ్ నరేందర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు మంద శ్రీనివాస్, వెంకటేశం గౌడ్, అన్నవేణి శ్రీనివాస్ మానస మంజుల రమ పంచాయతీ కార్యదర్శి సంపత్, పారిశుధ్య కార్మికులు రాజేశం సాంబయ్య, సమ్మయ్య రామవ్వ, ముత్తవ్వ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

తెలంగాణ ఉద్యమకారుడు కొండా లక్ష్మ ణ్ బాపూజీ 14వ వర్ధంతి వేడుకలు సోమవారం హుజురాబాద్ పట్టణంలోని ఆర్టీసీ డిపో క్రాస్ రోడ్ వద్ద ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం నాయకులు ఆయన ఫ్లెక్సీకి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమం కోసం ఎన్నో త్యాగాలు చేసిన వారిలో కొండా లక్ష్మ ణ్ బాపూజీ ముందుంటారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ఆయన కీలకపాత్ర పోషించారని అన్నారు.

ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు చందుపట్ల జనార్ధన్, విడపు రాజు, సంఘం ఐలయ్య, వేముల యాదగిరి, మచ్చికట్ల కమలాకర్, ఆడెపు సూర్యం, సంగం సత్యనారాయణ, చిలకమారి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కొండ గణేష్, ఇప్పలపల్లి చంద్రశేఖర్, కుడికాల సాయి, సబ్బని రాజేందర్, సంగెం భాస్కర్, శ్రీధర్, సమ్మయ్య, కె.ఆర్ భిక్షపతి, మార్త రవీందర్, మండల యాదగిరి, వెంకటరాజం, శ్రీనివాస్, సంగెం శ్రీనివాస్, కుమార్, రమేష్, ఎలిగేటి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

జమ్మికుంటలో....

జమ్మికుంట పట్టణ పరిధిలోని గాంధీ చౌరస్తాలో కొండా లక్ష్మ ణ్ బాపూజీ వర్ధంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ ముఖ్య అతిథిగా హాజరై బాపూజీకి నివాళులు అర్పించారు. అనంతరం పద్మశాలి స్ట్రీట్‌లో బాపూజీ విగ్రహ ఏర్పాటు కోసం కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు.

ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ... తెలంగాణ సాధన కోసం పదవులను సైతం వదులుకుని మలిదశ ఉద్యమానికి మార్గదర్శిగా నిలిచిన గొప్ప రాజకీయ, సామాజిక వేత్త బాపూజీ అని కొనియాడారు. జీవితాంతం బడుగు, బలహీన వర్గాల కోసం పాటుపడిన ఆయన స్ఫూర్తి అందరికీ ఆదర్శమన్నారు. జమ్మికుంట పట్టణంలోని పద్మశాలి కులస్తులతో తనకు ఎంతో అవినాభావ సంబంధం ఉందని, గతంలో 12వ వార్డు నుండి తనను రెండుసార్లు కౌన్సిలర్‌గా గెలిపించారని గుర్తు చేశారు. తానెప్పటికీ మీ కుటుంబ సభ్యుడినే అని పేర్కొన్నారు.

మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం ద్వారా పద్మశాలి వార్డుకు వెళ్లే దారిలో ఒక కమాన్ నిర్మించి, అందులో మగ్గం నేస్తున్న చేనేత కార్మికుడి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఇందుకు స్థానిక కౌన్సిలర్ చుంచు రమ, దిడ్డి కోమల, దిడ్డి రాము సహకారం కూడా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు చుంచు రమాదేవి, చింతల శ్రీనివాస్, నాయకులు దిడ్డి రాము, చుంచు శివ, ఉడుత రమేష్, మనోహర్, అరకాల వీరేశలింగం, పద్మశాలి సంఘం నాయకులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రసాభాసగా మండల సమీక్ష సమావేశం...వీణవంక మండల సమీక్ష సమావేశం రసాభాసగా సాగింది.సోమవారం మండల ప్రత్యేకాధికారి సల్మాన్ రాజు అధ్యక్షతన సమావేశం జరిగింది . ఈ సందర్భంగా జరిగిన సమీక్షలో మిషన్ భగీరథ ఇంజనీర్ పనితీరు పై కొండపాక సర్పంచ్ దాట్ల వీరస్వామి ,అదే విధంగా రోడ్డు, భవనాల ఇంజనీరునీ నర్సింగాపూర్ లో పనులు నిరోధకంగా జరుగుతున్నాయని జడల రమేష్ నిలదీశారు.ఇదిలా ఉండగా సాగునీటి పారుదల ఇంజనీరు ను లస్మక్కపల్లి చెక్ డామ్ ఎత్తునిర్మించి,కరకట్ట తక్కువ నిర్మించడంతో వెనుకకు నీటి ఒత్తిడితో పంటలు మునిగి నష్టం జరిగింది,గతములో కూడా వివరించమని,నేటి వరకు సమస్య పూర్తి కాకపోవడంతో లసమక్క పల్లి సర్పంచ్ గెల్లు శ్రీనివాస్ ఏ ఇ నాగరాజు తో వాగ్వాదానికి దిగడంతో సమావేశం రసాభాసగా జరిగింది.దీంతో మండల ప్రత్యేక అధికారి కలుకజేసుకొని అధికారులు జవాబు దారిగిగా పనిచేయాలని సూచించాడు.దీంతో సభా ప్రశాంతంగా ముగిసింది.ఈ సమావేశంలో తహసిల్దార్ ముద్దసాని రమేష్,ఇంచార్జి ఎంపిడిఓ కె.ప్రభాకర్ తో పాటు వివిధ శాఖల అధికారులు,సర్పంచులు పాల్గొన్నారు.



ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారుల నిరక్ష్యం..!

సమన్వయంతో పని చేయాలని సూచించిన ఆర్డీవో జలకుమారి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

ప్రజా సమస్యలను పరిష్కరించడంలో వివిధ శాఖల అధికారులు పూర్తి నిరక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, వారి పనితీరులో చిత్తశుద్ధి లోపించిందని హుజురాబాద్ మండల సభలో సర్పంచులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం హుజురాబాద్ ఆర్డీవో జలకుమారి నాయక్వాడి అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం వాడివేడిగా సాగింది. ఈ సమావేశంలో వివిధ గ్రామాల సర్పంచులు అధికారుల తీరును తీవ్ర స్థాయిలో ఎండగట్టారు.

బిల్లుల జాప్యం.. కరెంట్ కోతలు...

ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల చెల్లింపుల్లో తీవ్ర జాప్యం జరుగుతోందని, దీంతో లబ్ధిదారులు అప్పుల పాలవుతూ ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని సర్పంచులు సభ దృష్టికి తెచ్చారు. మరోవైపు అప్రకటిత విద్యుత్ కోతలతో రైతులు, సామాన్య ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని మండిపడ్డారు. ప్రత్యేకించి చెల్పూర్ లాంటి గ్రామాల్లో కరెంటు ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. అలాగే తోకలపల్లె స్టేజ్ వద్ద ఆర్టీసీ బస్సులు నిలపకపోవడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లినా ఫలితం శూన్యమని ఆవేదన వ్యక్తం చేశారు.

సర్పంచులకు ప్రాధాన్యత ఏదీ...?

చెల్పూర్, సిర్సపల్లి తదితర గ్రామాల్లో ఐసీడీఎస్ ఉద్యోగులు, అంగన్‌వాడీ టీచర్లు తమ విధులను సక్రమంగా నిర్వర్తించడం లేదని సర్పంచులు వంతడుపుల కస్తూరి, పోల్సాని రామారావు, ముప్పు మహేష్ లు సమావేశంలో ఆరోపించారు. గ్రామంలో ఏ పనులు చేసినా కనీసం సర్పంచులకు ఎలాంటి సమాచారం, ప్రాధాన్యత ఇవ్వడం లేదని అసహనం వ్యక్తం చేశారు. మహిళా సర్పంచులకు సైతం ఉద్యోగులు సరైన గౌరవం ఇవ్వడం లేదని సర్పంచ్ కస్తూరి నేరుగా ఎంపీడీవోకు ఫిర్యాదు చేశారు.

సమన్వయంతో ముందుకు సాగాలి.... ఆర్డీవో

సర్పంచులు లేవనెత్తిన ఫిర్యాదులు, సమస్యలపై ఆర్డీవో జలకుమారి స్పందించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులందరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆదేశించారు. ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు పరస్పరం సమన్వయం చేసుకుంటూ గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. తన వంతుగా మండలంలోని సమస్యల పరిష్కారానికి పూర్తి స్థాయిలో కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో హుజురాబాద్ ఎంపీడీవో తూర్పాటి సునీత, తహశీల్దార్ జక్కని నరేందర్, అధికారులు లతా మంగేశ్వరి, ఉష శ్రావణి, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, సర్పంచులు పాల్గొన్నారు.



గణనాథుల నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

నిమజ్జన ప్రాంతాన్ని పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్, ఆర్డీవో, ఏసీపీ

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:;;

హుజురాబాద్ పట్టణంలో త్వరలో జరగనున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల ముగింపు (నిమజ్జనం) వేడుకలను ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్వహించేందుకు అధికారులు కసరత్తు ప్రారంభించారు. ఇందులో భాగంగా సోమవారం మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక సమీక్ష నిర్వహించిన పాలకవర్గం, ఉన్నతాధికారులు.. అనంతరం నిమజ్జనం జరిగే ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నారు. ఈ ఏడాది ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో ఎస్సారెస్పీ కెనాల్‌లో ప్రస్తుతం నీటి లభ్యత లేదు. దీంతో నిమజ్జనానికి నీటి సమస్య తలెత్తకుండా అధికారులు ఇరిగేషన్ శాఖతో మంతనాలు జరిపారు. కెనాల్‌లో నీటిని విడుదల చేస్తామని ఇరిగేషన్ అధికారులు హామీ ఇచ్చినప్పటికీ.. ఆ నీరు హుజురాబాద్‌లోని నిమజ్జన పాయింట్‌కు పూర్తిస్థాయిలో చేరుకుంటుందా లేదా అనే దానిపై అధికారుల్లో కొంత సందిగ్ధత నెలకొంది. కెనాల్ నీరు ఆశించిన మేర రాకపోతే ఎదురయ్యే పరిస్థితులను అధిగమించేందుకు అధికారులు ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించారు. అవసరమైతే కెనాల్‌లో ఇసుక బస్తాలను అడ్డుకట్టగా వేసి, నీటిని నిల్వ చేసి గణనాథుల నిమజ్జనానికి అనువైన వాతావరణం కల్పించాలని యోచిస్తున్నారు. ఏది ఏమైనా నిమజ్జన కార్యక్రమం సజావుగా సాగేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని అధికారులు స్పష్టం చేశారు. ఈ పరిశీలన కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని, ఆర్డీవో జలకుమారి, ఏసీపీ మాధవితో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.





కమలాపూర్ లో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ 14వ వర్ధంతి

కమలాపూర్: ప్రభాత వార్త.

కమలాపూర్ మండల కేంద్రంలోని ఎంఆర్వో కార్యాలయం వద్ద ఉన్న పద్మశాలి సహకార సంఘం ప్యాకేజీ యూనిట్ లో సోమవారం తెలంగాణ పోరాట యోధుడు, పద్మశాలి బిడ్డ కొండా లక్ష్మ ణ్ బాపూజీ 14వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి



యూత్ అధ్యక్షుడు ఆడెపు శ్రీకాంత్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన మంత్రి పదవినే త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి బాపూజీ అని, చేనేత కార్మికుల సంక్షేమం కోసం, బీసీ కులాల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటాలు మరువలేనివని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మెండు రమేష్, కమలాపూర్ పద్మశాలి కుల సంఘం ప్రధాన కార్యదర్శి మార్గం చైతన్య, క్యాషియర్ చెనుమల్ల శ్రీకాంత్, సహాయ కార్యదర్శి చేరాల సాయికృష్ణ, కమిటీ సభ్యులు ఉడుత సురేష్, గాజుల అరుణ్, చందనాల నాగరాజు, బూర రాజు, తుమ్మ రఘుపతి, ఆడెపు సాంబయ్య, బైరి శివానందం, తుమ్మ రాజమోళి తదితరులు పాల్గొని బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

దివ్యాంగ విద్యార్థులకు ఆర్థిక సహాయం, అన్నప్రసాద వితరణ...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

జమ్మికుంట పట్టణంలోని మారుతి నగర్ లో గ శ్రీ సత్యసాయి సదన్,సాయి మానసిక దివ్యాంగ విద్యార్థుల ప్రత్యేక పాఠశాలలో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎల్క దేవేందర్ రెడ్డి రూ 5వేల ఆర్థిక సహాయంతో పాటు ఒక పూట భోజనం పండ్లు, స్వీట్స్ ను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎల్క దేవేందర్ రెడ్డి డాక్టర్ మహిపాల్, డాక్టర్ పిఎంపి వేణు, ఆశ్రమ వ్యవస్థాపకులు సూత్రపుబుచ్చి రాములు, స్పెషల్ టీచర్లు బుర్కపల్లి కోమలత,సూత్రపు శాంత ,మానస,క్యాతం హైమావతి తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణికి వచ్చే అర్జీల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతనివ్వాలి

పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: ప్రజావాణికి వచ్చే అర్జీల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతనివ్వాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ శ్రీరాములుతో కలిసి కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా రామగుండం మండలం గోదావరిఖని సిక్కు వాడకు చెందిన మేదరి లలిత తన కూతురు మేదరి సౌజన్య తన పేరు మీద ఉన్న ఇల్లును రిజిస్ట్రేషన్ చేసుకొని తమ బాగోగులు చూసుకోకుండా ఇంటి నుంచి వెళ్లిపోవాలని వేధింపులకు గురి చేస్తున్నారని దరఖాస్తు చేసుకోగా, ఆర్డీవో పెద్దపల్లికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే పెద్దపల్లి మండలం గుర్రంపల్లి గ్రామానికి చెందిన పైడిపండ్ల తిరుపతమ్మ గృహ జ్యోతి పథకంలో 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సబ్సిడీ అమలు కోసం దరఖాస్తు చేసుకోగా, ఎంపీడీవో పెద్దపల్లికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. కమాన్‌పూర్ మండలానికి చెందిన చాట్ల అనూష తాము నిరుపేద కుటుంబానికి చెందిన వారమని, తమకు డబుల్ బెడ్రూమ్ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పీడీ హౌసింగ్‌కు రాస్తూ తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. మంథని మండలం బిట్టుపల్లి గ్రామానికి చెందిన జె. కృష్ణయ్య గ్రామ శివారులోని సర్వే నంబర్ 56లో గల భూమి సాదాబైనామ అమలు గురించి కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహశీల్దార్ మంథనికి రాస్తూ విచారణ చేసి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 23న మెగా ఆయుర్వేద వైద్య శిబిరం..

పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించి పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆసుపత్రి ఆవరణలో నిర్వహించనున్న మెగా హెల్త్ క్యాంప్ వాల్ పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సోమవారం తన కార్యాలయంలో విడుదల చేశారు. ఈ నెల 23న స్థానిక ఆయుష్ వింగ్స్ హాస్పిటల్, జిల్లా ఆసుపత్రి, పెద్దపల్లిలో జరిగే ఈ మెగా హెల్త్ ఆయుర్వేద క్యాంప్‌ను జిల్లా ప్రజలు ఎత్తున వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష విజ్ఞప్తి చేశారు. ఈ వైద్య శిబిరం ద్వారా ప్రజలకు మెరుగైన ఆయుర్వేద వైద్య సేవలు అందుతాయని వెల్లడించారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయుష్ జిల్లా ఇంచార్జ్ డాక్టర్ జి.ఎన్. అరుణ, ఆయుర్వేద సీనియర్ వైద్యాధికారి డాక్టర్ పి. శోభారాణి, వైద్యాధికారులు డాక్టర్ కె. అమర్‌నాథ్, డాక్టర్ వి. మారుతి, జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ ఎస్. విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.





కొండా లక్ష్మణ్ బాపూజీకి ఓదెల పద్మశాలి సంఘం ఘన నివాళి

ఓదెల,ప్రభాతవార్త: కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా ఓదెల మండల కేంద్రంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి మెరుగు సారంగం ఆధ్వర్యంలో లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రూపు నారాయణపేట మాజీ సర్పంచ్ అంకం రమేష్, ఓదెల పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు మెరుగు భీష్మచారి, మాజీ అధ్యక్షులు క్యాతం వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు క్యాతం శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్, సదానందం, సత్యనారాయణ, తాటికొండ సత్యం, వంగరి రమేష్, తుమ్మ మధు, సింగని నరసింహులు, గుండేటి కుమార్, బూర రామచంద్రం, ఆడెపు రవి, కొక్కుల సదానందం, అరూకాల సదానందం, దిడ్డి బన్నీతో పాటు పలువురు పాల్గొన్నారు

మీ సేవా వ్యవస్థ 15వ వార్షికోత్సవ వేడుకలను జయప్రదం చేయాలి

ఆర్టీసీ కళాభవన్‌లో ఘనంగా వేడుకల నిర్వహణ

తెలంగాణ మీ సేవా ఫెడరేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాస్



పెద్దపల్లి, ప్రభాతవార్త: తెలంగాణ మీ సేవా వ్యవస్థ 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించనున్న 15వ వార్షికోత్సవ వేడుకలకు మీ సేవా మిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని తెలంగాణ మీ సేవా ఫెడరేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాస్ కోరారు. సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, తెలంగాణ మీ సేవా 15 ఇయర్స్ ఆఫ్ ట్రస్ట్, సర్వీస్ అండ్ సక్సెస్ పేరుతో ఈ నెల 23న హైదరాబాద్‌లోని ఆర్టీసీ కళాభవన్‌లో వార్షికోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి జరిగే ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ముఖ్య అతిథిగా హాజరవుతారని చెప్పారు. టీజీటీఎస్ చైర్మన్ మన్నె సతీష్‌కుమార్ గౌరవ అతిథిగా పాల్గొంటారని, తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, మీ సేవా కమిషనర్ టీ. రవి కిరణ్ తదితరులు కార్యక్రమానికి హాజరవుతారని శ్రీనివాస్ తెలిపారు. గత 15 సంవత్సరాలుగా మీ సేవా కేంద్రాలు ప్రజలకు వివిధ ప్రభుత్వ సేవలను అందించడంలో కీలకపాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ఇప్పటివరకు మీ సేవా వ్యవస్థ ద్వారా సుమారు రూ.1,800 కోట్ల మేర లావాదేవీలు జరిగినట్లు తెలిపారు. ఈ ఏడాది సుమారు 2 కోట్ల లావాదేవీలు నమోదయ్యాయని, ప్రజల్లో మీ సేవా కేంద్రాలకు ఆదరణ రోజురోజుకూ పెరుగుతోందని పేర్కొన్నారు. ప్రజలకు మరింత వేగవంతమైన, మెరుగైన సేవలు అందించడంతో పాటు మీ సేవా వ్యవస్థను మరింత విస్తరించి దేశంలోనే అగ్రగామిగా నిలిపేందుకు తెలంగాణ మీ సేవా ఫెడరేషన్ కృషి చేస్తోందని శ్రీనివాస్ తెలిపారు. మీ సేవా కేంద్రాల అభివృద్ధిపై ప్రభుత్వం కూడా ప్రత్యేక దృష్టి సారిస్తోందని చెప్పారు. 15వ వార్షికోత్సవ వేడుకల్లో మీ సేవా వ్యవస్థ 15 ఏళ్ల ప్రస్థానం, సాధించిన పురోగతి, ప్రజలకు అందించిన సేవలను సమీక్షించడంతో పాటు భవిష్యత్‌లో సేవలను మరింత మెరుగుపరిచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించనున్నట్లు వెల్లడించారు. పెద్దపల్లి జిల్లాకు చెందిన మీ సేవా మిత్రులు, కేంద్రాల నిర్వాహకులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో హైదరాబాద్‌కు తరలివచ్చి ఈ వేడుకలను విజయవంతం చేయాలని శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

రహదారి భద్రత కోసం బారికేడ్ల వితరణ

మెడికవర్ ఆసుపత్రి యాజమాన్యం ఉదారత



పెద్దపల్లి, ప్రభాతవార్త: ప్రమాదాల నివారణకు, మెరుగైన ట్రాఫిక్ నియంత్రణకు దోహదపడేలా పెద్దపల్లి ట్రాఫిక్ పోలీసులకు మెడికవర్ ఆసుపత్రి యాజమాన్యం పది బారికేడ్లను అందజేసింది. రామగుండం కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో దాదాపు రూ.70 వేల విలువైన 10 ట్రాఫిక్ బారికేడ్లను పోలీసులకు అందజేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో పోలీసులకు సహాయకారిగా ఉండాలనే ఉద్దేశంతోనే ఈ సామగ్రిని అందజేసి నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రజా రవాణాకు, ప్రయాణికుల భద్రతకు పోలీసు శాఖ చేస్తున్న కృషితో పాటు తాము కూడా భాగస్వామ్యం అవుతు న్నామని ఆసుపత్రి ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, అబ్దుల్ వకీల్ పాల్గొన్నారు.

పెద్దపల్లి వార్త





పెద్దపల్లి ఐటీఐ కళాశాల మైదానంలో ఉత్సాహంగా జోనల్ స్థాయి అథ్లెటిక్స్ పోటీలు

పెద్దపల్లి, ప్రభాతవార్త: పెద్దపల్లి స్థానిక ఐటీఐ కళాశాల మైదానంలో పెద్దపల్లి జోనల్ స్థాయి అథ్లెటిక్స్ పోటీల ఉత్సాహంగా జరిగాయి. ఈ పోటీల్లో శ్రీరాంపూర్, పెద్దపల్లి, ధర్మారం, కమాన్పూర్ నాలుగు మండలాలకు సంబంధించిన బాలబాలికలకు అండర్ 14, 17 విభాగాలలో రన్నింగ్, జంపింగ్, త్రోయింగ్ ఈవెంట్లను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 3వ వార్డు కౌన్సిలర్ మొల్మూరి కమల్, అప్పన్నపేట పీఏసీఎస్ డైరెక్టర్ ఆరె తిరుపతి, ఐటీఐ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వర్ రెడ్డి, పీఈటీ సంఘం అధ్యక్షులు డాక్టర్ వేల్పుల సురేందర్ హాజరై విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు సి.హెచ్. శైలజ, సౌజన్య, కుమార స్వామి, కవిత, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో మాదిగ సామాజిక వర్గానికి తీవ్ర అన్యాయం

పెద్దపల్లి, ప్రభాతవార్త: కమాన్‌పూర్ గ్రామంలో ఇటీవల ప్రకటించిన 21 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితాలో మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఒక్క కుటుంబానికి కూడా చోటు దక్కలేదని బీజేపీ నాయకుడు మల్లారపు అరుణ్‌కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షను కలిసి ఈ విషయమై ఆయన వినతి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామంలో మాదిగ కులానికి చెందిన నిరుపేదలు సొంత గూడు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సామాజిక న్యాయం పాటిస్తూ అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందేలా జిల్లా యంత్రాంగం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

రైతు గుర్తింపు కార్డుతో ప్రభుత్వ రాయితీలు, ఎరువుల బుకింగ్‌కు సులభంగా అవకాశం



పెద్దపల్లి, ప్రభాతవార్త: కొత్తగా పట్టాదారు పాస్‌బుక్‌లు పొందిన రైతులు, ఇంత వరకు రైతు గుర్తింపు కార్డు లేని వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని పెద్దపల్లి మండల వ్యవసాయ అధికారి నాగార్జున ఒక ప్రకటనలో వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం, వ్యవసాయ శాఖ ఆదేశాల మేరకు 2025 సెప్టెంబర్ నుండి 2026 ఆగస్టు వరకు కొత్త పుస్తకాలు వచ్చిన రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్డు ద్వారా నూతన ఫెర్టిలైజర్ యాప్ ద్వారా సులభంగా ఎరువులు బుక్ చేసుకోవచ్చని, భవిష్యత్తులో ప్రభుత్వపరంగా లభించే సబ్సిడీలు, రాయితీలను పొందడానికి ఇది ఎంతో ఉపయోగపడుతుందని ఆయన వివరించారు. రైతులందరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

గణనాథుల నిమజ్జనం ప్రశ్నార్థకం...

ఉత్తంకుమార్ రెడ్డితో మాట్లాడిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

నిమజ్జనం కై ఎస్సారెస్పీ నీటి విడుదలకు ఆదేశాలు

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు

చొప్పదండి,ప్రభాతవార్త: ఎన్నో ఏళ్ల నుండి విఘ్నేశ్వర నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణనాథుల విగ్రహాలను నిమజ్జనం చేసే కార్యక్రమాల్లో భాగంగా ప్రధానంగా ఎస్సారెస్పీ ప్రధాన కాలువ తోపాటు ఉపకాల్వలలో నిమజ్జనం చేస్తూ ఉంటారు. కానీ ఈసారి ఎస్సారెస్పీ నీటిని విడుదల చేయకపోవడంతో గణనాథుల విగ్రహాలను నిమజ్జనం చేయడం ప్రశ్నార్థకంగా మారింది. గణనాథుల విగ్రహాలను నిమజ్జనం చేయడంపై చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దృష్టికి ప్రజలు, నిర్వాహకులు, కాంగ్రెస్ నేతలు తీసుకురావడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సోమవారం నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి ఫోన్ చేసి ఎస్సారెస్పీ నీటిని విడుదల చేయాలని, గణనాథుల విగ్రహాలను నిమజ్జనం చేయడానికి ప్రధానమైన ఎస్సారెస్పీ కాలువల నీటి విషయాన్ని విన్నవించారు. వెంటనే స్పందించిన ఉత్తంకుమార్ రెడ్డి ఎస్సారెస్పీ అధికారులతో మాట్లాడి నీటి విడుదలకు ఆదేశాలు ఇవ్వడంతో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఎస్సారెస్పీ సి



ఈ తో మాట్లాడి నీటి విడుదల చేయాలని ఆదేశాలు జారీ చేశారు. సి ఈ నీటిని విడుదల చేస్తామని తెలిపారు. దీంతో ఎస్సారెస్పీ ప్రధాన కాలువ పరిధిలోని పలు మండలాలకు, ఉప కాలువలైన డి 83, డి 86 తో పాటు ఇతర ఉపకాల్వలకు నీటి విడుదల అవుతుండడంతో పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణనాథుల విగ్రహాల నిమజ్జనానికి మార్గం సుగమనం అయింది. ప్రజల కోరిక మేరకు వెంటనే స్పందించి ఎస్సారెస్పీ నీటిని విడుదల చేయించేందుకు కృషి చేసిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను నియోజకవర్గ ప్రజలతో పాటు, గణనాథుల విగ్రహాల ఏర్పాటు నిర్వాహకులు, కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.



మూడు తరాల ఉద్యమ దార్శనికుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ

రామడుగు తహసీల్దార్ దాసరి రాజమల్లు

రామడుగు,ప్రభాతవార్త: గోపాల్రావుపేట్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పద్మశాలి భవనంలో సోమవారం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ దాసరి రాజమల్లు మాట్లడుతూ తెలంగాణ ప్రాంతంలో బాపూజీ గా పిలువబడే కొండా లక్ష్మణ్ తన జీవిత కాలంలో తెలంగాణ కోసం ప్రాధాన్యత ఇవ్వడం వల్ల అనేక సార్లు ముఖ్యమంత్రి పదవి కూడా వదులుకున్నాడని, ఎన్నో కుల సంఘాలకు సహకార సంఘాలకు మార్గదర్శకత్వం వహించిన బాపూజీ సంఘాలకు నిరంతరం మద్దతిచ్చి ముందుకు సాగారన్నారు. బహుజనులు అన్ని రంగాలలో సాధికారత సాధించాలని ఆశించిన బాపూజీ అందుకు విద్య మార్గమని విద్యని అందుకోవడానికి హాస్టల్ సౌకర్యాలను సమకూర్చడంలో కృషి చేశారు. జాతీయ యువజన అవార్డు గ్రహీత, పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు అలువాల విష్ణు మాట్లాడుతూ 1977 ఎన్నికల్లో శాసనసభ్యునిగా గెలిచి మంత్రి పదవి దక్కిన ప్పటికీ ఉమ్మడి రాష్ట్రాన్ని రాష్ట్ర పాలనను వ్యతిరేకించారు. 1969 లో తొలి దశ తెలంగాణ ఉద్యమంలో ఆయన కీలక పాత్ర పోషించారు. తెలంగాణ కోసం 1969 మార్చి 27న ఆయన మంత్రి పదవికి రాజీనామా చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఎడవల్లి వనజా నరేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ బుర్ర నరేష్ గౌడ్, పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు కొలిపాక మల్లయ్య, వర్తక సంఘం అధ్యక్షులు కొలిపాక నాగరాజు, పద్మశాలి సంఘం నాయకులు, సిరిపురం మల్లేశం, కొలిపాక శ్రీనివాస్, మచ్చ గంగయ్య, అలవాల శంకర్, మామిడాల నాగరాజు, నల్ల శ్రీనివాస్, గోనె రాజు,కొలిపాక కమలాకర్, సిరిపురం గంగరాజు, కొలిపాక సత్తయ్య , కోలిపాక లక్ష్మణ్, ఆడేటి సంతోష్, కొలిపాక అజయ్, కొలిపాక మల్లేశం, కొలిపాక నాగరాజు, కొలిపాక రాములు, అలువాల జగదీష్, కొలిపాక పురుషోత్తం, కొలిపాక భూమయ్య, కొలిపాక సీతారాములు, పలువురు కుల సంఘ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా కొండా బాపూజీ వర్ధంతి

మల్యాల, ప్రభాతవార్త: తెలంగాణ తొలితరం ఉద్యమ పోరాట యోధుడు, బలహీన వర్గాల ఆశాజ్యోతి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 14వ వర్ధంతిని సోమవారం మల్యాల మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా, బైపాస్ చౌరస్తా వద్ద గల కొండా లక్ష్మణ్ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు, కార్యక్రమంలో మండల, పట్టణ పద్మశాలి సంఘం నాయకులతోపాటు, పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు,





సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకం

ఉత్తమ ఉపాధ్యాయుల ఘనంగా సన్మానించిన

చొప్పదండి విండో చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి

చొప్పదండి,ప్రభాతవార్త: మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన చొప్పదండి మండలంలోని కాట్నపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి, ఉపాధ్యాయురాలు రజిత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు సునీత లను సోమవారం చొప్పదండి మండల కాంగ్రెస్ అధ్యక్షులు సింగిల్ విండో చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి పాఠశాలలో ఘనంగా సన్మానించారు. అనంతరం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యా రంగానికి ఉపాధ్యాయులు అందిస్తున్న సేవలు అమూల్యమైనవని, సమాజ నిర్మాణంలో వారి పాత్ర అత్యంత కీలకమైనదని కేవలం పాఠ్యాంశాలను బోధించడమే కాకుండా విద్యార్థులలో నైతిక విలువలను పెంపొందిస్తూ, వారిని బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులను అభినందించారు. సమాజంలో గురువు స్థానం ఎల్లప్పుడూ అత్యున్నతమైనదని కొనియాడారు ముఖ్యంగా మన కాట్నపల్లి పాఠశాలలో సేవలు అందిస్తున్న మీరు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికవడం చాలా గర్వంగా ఉంది అని మన గ్రామ ప్రజల తరుపున శుభాకాంక్షలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ గన్ను శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్స్ గుర్రం రాజేందర్ రెడ్డి, పిట్టల వెంకటేష్,మాజీ ఎంపీటీసీలు గాజంగి రాములు, కట్టేకోల లక్ష్మణ్ సింగిల్ విండో కార్యదర్శి కళ్లెం తిరుపతి రెడ్డి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్ట్రేంజర్స్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ

రామడుగు, ప్రభాతవార్త రామడుగు మండల కేంద్రం లో స్ట్రేంజర్స్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో, విగ్రహదాత స్థానిక 7వ వార్డు సభ్యులు ఎండీ ఆరీఫ్ ఆధ్వర్యంలో కుల మతాలకు అతీతంగా సోమవారం అన్నప్రసాదం, కుంకుమ పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చొప్పదండి శాసనసభ్యులు డా.మేడిపల్లి సత్యం హాజరయ్యి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.వారితో పాటు స్థానిక సర్పంచ్ ఎం డి మొయిజ్ ,ఉపసర్పంచ్ పెందోటా రాజు,వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,. మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.కుల మతాలకు అతీతంగా ఇట్టి మహోత్తర దైవ కార్యాన్ని చేపట్టిన ఎండీ ఆరీఫ్, స్ట్రేంజర్స్ యూత్ క్లబ్ సభ్యులకు గ్రామస్తులు అభినందనలు తెలిపారు



చొప్పదండి వార్త





ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి

చొప్పదండి,ప్రభాతవార్త: చొప్పదండి పట్టణ పద్మశాలి కుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు దండె రాజయ్య ఆధ్వర్యంలో సోమవారం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి కార్యక్రమాన్ని స్థానిక నేతన్న విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలి కుల సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ తొలితరం ఉద్యమానికి సారథిగా నిలిచి రాష్ట్ర సాధన కోసం పోరాడిన యోధుడని, స్వరాష్ట్ర సాధన కోసం మంత్రి పదవిని సైతం త్యాగం చేసిన నిబద్ధత గల రాజకీయవేత్త అని కొనియాడారు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు అనుమల్ల సత్యనారాయణ, పద్మశాలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఒల్లాల క్రిష్ణహరి, యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మహేషుని మల్లేశం, పద్మశాలి యువజన సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి గుండేటి వెంకటరమణ, ముఖ్య సలహాదారులు మంచికట్ల మల్లేశ్, చేనేత సహకార సంఘం అధ్యక్షులు బూర్ల రాజేశం, నాయకులు ఎన్నం మునిందర్, మంచికట్ల విఠల్, జక్కని మల్లేశం, చెట్టిపెల్లి శ్రీనివాస్, ఒల్లాల నగేష్, దండె లింగన్న, ఎలిగేటి శ్రీనివాస్, ఒల్లాల జగన్, కొక్కుల ఇస్తారి, దూస రమేష్, అడిగొప్పుల రాజేశం, పోరండ్ల నితీష్, దేవసాని మల్లేశం, మరంపెల్లి నాగభూషణం, దండె రవీందర్, తౌటు హరికృష్ణ, కొక్కుల దేవయ్య, పెంటి భూమయ్య, స్వర్గం వెంకటనర్సయ్య, అనుబంధ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్వచ్ఛ తాగునీరుకు విరాళం

మల్యాల, ప్రభాతవార్త; మల్యాల మండలం లంబాడి పల్లి లోని బుడిగ జంగం కాలనీ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు స్వచ్ఛమైన మినరల్ తాగునీరు అందించేందుకుగాను హైదరాబాదులో నివాసముంటున్న గ్రామానికి చెందిన లింగంపల్లి కృష్ణారెడ్డి రూ, 12500 లను విరాళంగా అందజేశారని విద్యా కమిటీ చైర్మన్ మిల్కూరి గంగారెడ్డి తెలిపారు, అంతే కాకుండా పాఠశాల విద్యానిధిలో తమ వంతు రూ,10 వేలు, పాఠశాల స్థలం కొనుగోలుకు రూ,50001 సహాయం అందించారని కూడా ఆయన తెలిపారు, పాఠశాల అభివృద్ధికి సహాయం అందిస్తున్న కృష్ణారెడ్డికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు,

శాంతియుత వాతావరణంలో నిమజ్జనం పూర్తి చేయాలి

మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్

చొప్పదండి,ప్రభాతవార్త: వినాయక నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణనాథుని విగ్రహాలను తొమ్మిది రోజుల పూర్తి అనంతరం నిర్వహించే నిమజ్జనా ఊరేగింపు కార్యక్రమాలను ప్రశాంతంగా ముగించాలని చొప్పదండి మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, కమిషనర్ కీర్తి నాగరాజు, చొప్పదండి ఎస్ఐ నరేష్ రెడ్డిలు కోరారు. ఈ మేరకు సోమవారం చొప్పదండి మున్సిపల్ కార్యాలయం ఆవరణలో వినాయక నిమజ్జన ఉత్సవాలు సన్నాహక సమావేశం వివిధ శాఖల అధికారులు, గణనాథుల మండపాల ఇన్చార్జిలు, మున్సిపల్ పాలకవర్గం తో నిర్వహించారు. పోలీసు విభాగం, విద్యుత్ విభాగం, పురపాలక శాఖ, ఫైర్ విభాగం, వైద్యశాఖ, మత్స్య శాఖ, ఇరిగేషన్ విభాగం అధికారులు సరైన ఏర్పాట్లను పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ పేరుమాండ్ల మానస గంగయ్య, కౌన్సిలర్లు కనుమల్ల రాజశేఖర్, రాజన్నల రాజు, గుర్రం రాజేందర్ రెడ్డి, గుర్రం సుజిత్ రెడ్డి, పిట్టల వెంకటేష్ , చిన్న అర్చన శ్రవణ్ కుమార్, వడ్లూరి అనూష శ్యాంసుందర్, కొత్త సుమలత గంగారెడ్డి తో పాటు పాలు శాఖల అధికారులు పాల్గొన్నారు.



రైతులకు మెరుగైన సేవలు అందిస్తాం

సింగిల్ విండో చైర్మన్ గసికంటి ప్రభాకర్

బాధ్యతలు చేపట్టిన పాలకవర్గ సభ్యులు

చందుర్తి: ప్రభాతవార్త

చందుర్తి మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో కొత్త పాలకవర్గం సోమవారం బాధ్యతలు స్వీకరించింది. 12 మంది డైరెక్టర్లతో నూతన కమిటీని నియమిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయగా చైర్మన్ గా గసికంటి ప్రభాకర్ బాధ్యతలు స్వీకరించారు. వీరితో పాటు మరో 12 మంది డైరెక్టర్లు కూడా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ ప్రభాకర్ మాట్లాడుతూ రైతులకు మెరుగైన.నాణ్యమైన సేవలందిస్తామన్నారు. వేములవాడ ఎమ్మెల్యే. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో చందుర్తి సహకార సంఘాన్ని బలోపేతం చేసి రైతులకు అన్ని రకాలుగా సేవలు అందిస్తామన్నారు.ఇందుకు పాలక వర్గ సభ్యులు. ప్రజా ప్రతినిధులు సహకరించాలన్నారు. నూతన చైర్మన్ ప్రభాకర్ ను . డైరెక్టర్లను శాలువలతో సన్మానించారు. సీఈఒ శ్రీ వర్ధన్ చైర్మన్. డైరెక్టర్లకు బాధ్యతను అప్పగించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ ముస్కు



ముకుంద రెడ్డి. రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేలకల తిరుపతి. సర్పంచ్ లు అవారీ రమేష్. దూది మనిషా శ్రీనివాసరెడ్డి. పులి సత్యం ,ఉప సర్పంచులు గంట మల్లేశం. ప్రవీణ్ రెడ్డి. దశరథం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొట్టే ప్రభాకర్. నాయకులు చింతపంటి రామస్వామి.లండే తిరుపతి, బాణాల రవీందర్ రెడ్డి,ఎదురుగట్ల అజయ్. ప్రణయ్ , లింగంపల్లి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు,

అన్నా చెల్లెలను వరించిన పదవులు

సనుగుల సొసైటీలో అన్న
చందుర్తి సొసైటీలో చెల్లి

చందుర్తి: ప్రభాతవార్త

ప్రస్తుతపోటీరాజకీయాల్లోవినూత్న పరిణామం చోటుచేసుకుంది....ఇటీవల ప్రకటించిన సింగిల్ విండో సొసైటీ డైరెక్టర్ల నియామకంలో అన్న చెల్లెలను అదృష్టం వరించింది... వివరాల్లోకి వెళ్తే చందుర్తి మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన ఉగిలే శ్రీనివాస్‌లాండే సుజాత అన్నా చెల్లెలు కాగా కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీ క్రియాశీలక రాజకీయాల్లో చురుకైన పాత్ర వహిస్తున్నారు.వీరి సేవలను గుర్తించిన కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం సొసైటీ డైరెక్టర్ల నియామక ప్రక్రియలో అవకాశాన్ని కల్పించింది... వీరిది ఒకే సొంత మండలం చందుర్తి కావడంతో ఒకేసారి అన్న చెల్లెలు సొసైటీ డైరెక్టర్లుగా ఎంపికవ్వడంతో కిష్టంపేట గ్రామంతో పాటు ఎన్గల్ గ్రామాల్లో పలువురు అభినందించారు ...తమ నియామకానికి సహకరించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు..



ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు

చందుర్తి: ప్రభాతవార్త

ప్రముఖ స్వతంత్ర సమరయోధుడు. తెలంగాణ ఉద్యమకారుడు ప్రజాసేవ కోసం అనుక్షణం తపించిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలను చందుర్తి మండల కేంద్రంలో సోమవారం తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద మాజీ ఎంపీపీలు చిలుక పెంటయ్య. తిప్పని శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశ స్వతంత్ర ఉద్యమంలో. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు దుమ్ము అంజయ్య. పోతరాజు నగేష్. రవీందర్ రెడ్డి. మొగిలి రవి. బట్టు తిరుపతి.



తిరుపతిరావు. హరిబాబు. బత్తుల వంశీ. రాజూరి రవీందర్. నడిగట్ల అశోక్. గుడిసె రమేష్. శంకరయ్య. లింగాల రాంప్రసాద్ . చిలక దేవరాజు. మర్రి రాములు. సుద్దాల రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

చదువుకు చూపు అడ్డుకాదు

బ్రెయిలీ కిట్‌తో పల్లవికి కొత్త భరోసా

వేములవాడ ప్రభాతవార్త:

చూపు లేకపోయినా చదువుపై ఉన్న ఆసక్తికి ఎలాంటి అడ్డంకులు ఉండవని నిరూపిస్తోంది వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న జి. పల్లవి. చదువును కొనసాగించేందుకు అవసరమైన బ్రెయిలీ పరికరాలు అందడంతో ఆమె విద్యాభ్యాసానికి మరింత తోడ్పాటు లభించింది.ఆలింకో ద్వారా అందిన బ్రెయిలీ కిట్, బ్రెయిలీ స్లేట్‌ను సోమవారం వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థిని పల్లవికి అందజేశారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శేఖర్, లెక్చరర్ అంజయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రత్యేక ఉపాధ్యాయురాలు జయలక్షి మ పాల్గొని విద్యార్థినికి కిట్‌ను అందజేశారు.ఈ సందర్భంగా కళాశాల సిబ్బంది మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థులు తమలోని ప్రతిభను గుర్తించి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని ఆకాంక్షి ంచారు.



ప్రభుత్వం, అలింకో ద్వారా అందుతున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని చదువులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు.పల్లవి వంటి విద్యార్థులకు అవసరమైన పరికరాలు అందించడం కేవలం ఒక సహాయం మాత్రమే కాకుండా.. వారి చదువుకు, ఆత్మవిశ్వాసానికి అందించే అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. విద్యార్థినికి బ్రెయిలీ కిట్ అందేలా సహకరించిన ప్రత్యేక ఉపాధ్యాయురాలు జయలక్షి మకి కళాశాల సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు

నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

వేములవాడ ప్రభాతవార్త:

బుధవారం జరిగే వినాయక నిమజ్జనం సందర్భంగా చెరువు కట్ట వద్ద చేపట్టిన ఏర్పాట్లను మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, కమిషనర్ లోకేష్తో కలిసి పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విద్యుత్ దీపాలు, బారికేడింగ్, పారిశుద్ధ్య పనులు, మొలిక వసతులు కల్పిస్తున్నట్లు చైర్మన్ తెలిపారు. ప్రజలు, యువత భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ నరాల శేఖర్, కౌన్సిలర్ కొండ రాజశేఖర్, మేనేజర్ సంపత్‌రెడ్డి, సానిటరీ ఇన్‌స్పెక్టర్ సుకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



వేములవాడ వార్త

పౌష్టికాహారంతోనే చిన్నారుల సంపూర్ణ ఎదుగుదల



.వేములవాడ ప్రభాతవార్త:

పట్టణంలోని 15వ వార్డు బాల్‌నగర్ అంగన్వాడీ కేంద్రంలో 9వ మాస పోషణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు హాజరై చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారుల శారీరక, మానసిక ఎదుగుదలకు సమతుల్యమైన పౌష్టికాహారం ఎంతో అవసరమన్నారు. గర్భిణీలు, బాలింతలు కూడా పోషకాహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. కార్యక్రమంలో సిడిపివో, అంగన్వాడీ టీచర్, ఆశా వర్కర్, వార్డు ఆఫీసర్, సిబ్బంది పాల్గొన్నారు.

రెండు గ్రామాల్లో పోషణ మాసం వారోత్సవాలు

అవగాహన కల్పించిన ఐసిడిఎస్ సూపర్వైజర్



చందుర్తి : ప్రభాతవార్త

చందుర్తి మండలం రామన్నపేట. తిమ్మాపూర్ గ్రామాలలో అంగన్వాడి కేంద్రాల్లో పోషణ మాసం కార్యక్రమాలను సోమవారం నిర్వహించారు. పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి ద్వారా అందిస్తున్న సేవలపై ఐసిడిఎస్ సూపర్వైజర్ శంకరమ్మ అవగాహన కల్పించారు.ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రాల్లో పోషణ మాసం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అంగన్వాడి కేంద్రాలను చిన్నారులు. గర్భిణీలు. బాలింతలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పోషకాహారం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అలాగే ఏఎంసి సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పోతరాజు భారతి నగేష్. శంకర్ ఉప సర్పంచ్ ఎడ్ల హరీష్ అంగన్వాడి టీచర్లు గంగాజల. మంజుల పిల్లల తల్లులు పాల్గొన్నారు,

భీమన్న ఆలయంలో భక్తుల రద్దీ

.వేములవాడ ప్రభాతవార్త:



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన భీమన్న ఆలయంలో సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిటకిటలాడాయి భక్తులు వాటర్ షవర్ల కింద పుణ్య స్నానాలు ఆచరించి క్యూలైన్ ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. కోడి మొక్కులు చెల్లించుకున్నారు. దాదాపు 20 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

పలు గణనాథులను దర్శించుకున్న సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

మంథని రూరల్ ప్రభాతవార్త

వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ సోమవారం మంథని మండలం పుట్టపాక, చల్లపల్లి, మహబూబ్‌పల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన పలు గణనాథులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణనాథుని ఆశీస్సులతో ఆయా గ్రామాల ప్రజలు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో పుట్టపాక సర్పంచ్ కన్నూరి రాజబాబు, నగరంపల్లి సర్పంచ్ నాతరి లతా శ్రీనివాస్, వార్డు సభ్యులు కొత్త మోనిక, ప్రవీణ్, చాట్లపల్లి మధు, కన్నూరి సుదర్శన్, కాంగ్రెస్ నాయకులు



సదానందం, శీలం ప్రభాకర్, కొత్త సతీష్, కొత్త రవీందర్, ఇసంపల్లి చంద్ర మూర్తి, పుట్టపాక గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు ప్రచారంపై విచారణకు మానవ హక్కుల కమిషన్ ఆదేశం

మంథని ప్రభాతవార్త

తన ఫోటోను ఉపయోగించి సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ నాయిని సంతోష్ చేసిన ఫిర్యాదుపై తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ స్పందించింది. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి భాద్యులపైన తగిన చర్యలు తీసుకోవాలని గోదావరిఖని ఏసీపీని కమిషన్ ఆదేశించింది. తన ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా నిరాధార ఆరోపణలతో తప్పుడు ప్రచారం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నాయిని సంతోష్ పేర్కొన్నారు. ఇదే అంశంపై పరువు నష్టం దావా కూడా న్యాయస్థానంలో దాఖలు చేస్తున్నట్లు ఆయన

ఉత్పత్తికి సంబంధించిన పరికరాలను వెంటనే సమకూర్చాలి

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వినతులు

రామగిరి ప్రభాతవార్త

ఉత్పత్తికి సంబంధించిన పరికరాలను వెంటనే సమకూర్చాలని కోరుతూ ఆర్ జి త్రీ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సోమవారం వినతి పత్రాలు అందజేశారు.సోమవారం ఓ సి పి లలో మరియు ఏ ఎల్ పి మైన్ లో రక్షణ ఉత్పత్తి కి సంబంధించిన పరికరాలను తక్షణమే నివారించ వలసినదిగా మరియు అవసరమైన రక్షణ పరికరాలను ఉత్పత్తికి సంబంధించిన డ్రిల్ రాడ్స్ డ్రిల్ బిట్స్ గిరిమిట్లు టెక్నిషన్లకు అవసరమైన టూల్స్ ను మరియు బూట్లను, బ్లౌజ్లను లాకర్లను ఓపెన్ కాస్ట్ లలో ఉత్పత్తికి సంబంధించిన డోజర్స్, గ్రేడర్స్ , శవల్స్ విడిభాగాలను ఆరో ప్లాంట్ విడిభాగాలను సేఫ్టీ కి సంబంధించిన అన్నింటిని సమకూర్చాలని మైన్స్ !! డిపార్ట్మెంట్లలో



సంబంధిత అధికారుల ద్వారా ఆర్ జి త్రీ జిఎం కు వినతి పత్రాలు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్ జి త్రీ బ్రాంచ్ కార్యదర్శి ఎం రామచంద్రారెడ్డి అదనపు కార్యదర్శి డి.టి.రావు ఆర్గనైజింగ్ సెక్రెటరీ రంజిత్ ఫిట్ కార్యదర్శిలు గంగాధర్ సురేష్, మల్లేష్ ,పోశం, నక్క రమేష్, అన్ని కమిటీల మెంబర్స్ పాల్గొన్నారు.

మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా బలోపేతం కావాలి

సర్పంచ్ కొండ మంజుల శ్రీనివాస్ పటేల్

రామగిరి ప్రభాతవార్త

మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా బలపేతం కావాలని చందనాపూర్ గ్రామ సర్పంచ్ కొండ మంజుల శ్రీనివాస్ పటేల్ అన్నారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సౌజన్యంతో అలీఫ్ సంస్థ ఆధ్వర్యంలో రామగిరి మండలం చందనాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టుమిషన్ విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా శిక్షణ పూర్తి



చేసుకున్న మహిళలకు ధ్రువపత్రాలను గ్రామ సర్పంచ్ కొండ మంజుల శ్రీనివాస్ పటేల్ చేతుల మీదుగా అందజేశారు. మహిళలు ఈ ఉచిత కుట్టు మిషన్ తో మరింత ఆర్థికంగా అభివృద్ధి చెందాలని వారు ఆకాంక్షి ంచారు. గ్రామంలో ఉచిత కుట్టు మిషన్ ఏర్పాటు చేసినందుకు గ్రామ సర్పంచ్ మంజుల శ్రీనివాస్ కు మహిళలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రజిత రామ్ చందర్ తదితరులు పాల్గొన్నారు

త్యాగధనుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళులు

రామగిరి ప్రభాతవార్త

స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ తొలి తరం ఉద్యమకారుడు, చేనేత కార్మికుల ఆరాధ్య దైవం ఆచార్య కొండా లక్ష్మ ణ్ బాపూజీ 14వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ పద్మశాలి ఉద్యోగ సంఘం (టీపీయస్) పెద్దపల్లి జిల్లా తరపున ఘన నివాళులు అర్పిస్తున్నామని జిల్లా అధ్యక్షులు కొలిపాక సారయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...1915 సెప్టెంబర్ 27న అప్పటి ఆదిలాబాద్ జిల్లా వాంకిడిలో పద్మశాలి కుటుంబంలో జన్మించిన బాపూజీ, నిజాం నిరంకుశ పాలనకు, రజాకార్ల దాష్టీకాలకు వ్యతిరేకంగా పోరాడిన వీరుడు. చేనేత అనేది కేవలం వృత్తి కాదు, లక్షల కుటుంబాల జీవనాధారం అని చాటి చెప్పి, పద్మశాలి సమాజంలో విద్యా చైతన్యం కోసం జీవితాంతం కృషి చేశారు. 1952లో ఆసిఫాబాద్ ఎమ్మెల్యేగా, 1957లో డిప్యూటీ స్పీకర్ గా, తర్వాత మంత్రిగా



ఎన్నో ఉన్నత పదవులు అనుభవించినా, 1969 మార్చి 29న ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన మంత్రి పదవికి రాజీనామా చేసి అధికారం కంటే ఆశయమే గొప్పదని నిరూపించిన మహనీయుడు బాపూజీ అని కొనియాడారు. 2012 సెప్టెంబర్ 21న ఆయన మరణించినా, ఆయన కన్న కలల తెలంగాణ 2014లో సాకారమైందని, బాపూజీ త్యాగం మూడు తరాల ఉద్యమానికి స్ఫూర్తి అని అన్నారు. బాపూజీకి నిజమైన నివాళి విగ్రహాలకు దండలు వేయడం మాత్రమే కాదని, ప్రభుత్వం చేనేత రంగాన్ని ఆదుకోవాలని, పాఠ్యపుస్తకాల్లో బాపూజీ జీవిత చరిత్రను చేర్చాలని, పద్మశాలి యువతలో విద్య, ఉద్యోగ అవకాశాలపై చైతన్యం తీసుకురావాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

బిట్టుపల్లిలో గణపతి మండపంలో అన్నదానంపెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు

మంథని రూరల్ ప్రభాతవార్త:వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంథని మండలం బిట్టుపల్లి గ్రామంలో సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో భక్తులు నిర్వహించారు. వినాయక మండపం వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా సర్పంచ్.. అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు భోజనం వడ్డించారు. వినాయకుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. గ్రామంలో సోదరభావం, ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనేలా ఉత్సవ కమిటీ సభ్యులు కార్యక్రమాన్ని నిర్వహించారు.వినాయక నవరాత్రి ఉత్సవాలు గ్రామ ప్రజలను ఐక్యం చేసేలా కొనసాగుతున్నాయని నాయకులు పేర్కొన్నారు. భక్తులు ప్ర శాం త ం గా స్వా మి వా రి ని దర్శించుకుని అన్నదాన .కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



మంథని వార్త



కుమారుడి జన్మదినం....రూ. ఐదు వేల నోట్ పుస్తకాల పంపిణీ



రామగిరి ప్రభాతవార్త

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పంచాయితీ పరిధిలోని రాంనగర్ లోని సెంటినరీ కాలనీ ప్రభుత్వ పాఠశాలలో సోమవారం విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణి చేశారు. ఓసీపీ3 ఉద్యోగి, పోతనకాలని కి చెందిన పోలు నాగరాజుమమత ల కుమారుడు రియాన్ష్ 4వ జన్మదిన వేడుకలు పాఠశాలలో నిర్వహించారు. నాగరాజు స్నేహితుడు శనిగరపు పోచయ్య సతీమతి మారేపల్లి ఈశ్వరి ఈ పాఠశాలలో హెచ్ఏంగా పనిచేస్తున్నారు. దీనితో నాగరాజు తన కుమారుడి పుట్టిన రోజు సందర్భంగా రూ.5వేల పుస్తకాలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఏం మారేపల్లి ఈశ్వరి, శనిగరపు పోచయ్య, పాఠశాల ఉపాధ్యాయులు బొడ్డు సతీష్, తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శిపై సిబ్బంది ఫిర్యాదు

రామగిరి ప్రభాతవార్త

రామగిరి మండలంలోనిపన్నూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి భూక్యా ప్రేమలత విధుల నిర్వహణలో నిరక్ష ్య్ల వహిస్తూ, తనపై ఒత్తిడి తెస్తున్నారని ఆరోపిస్తూ గ్రామపంచాయతీ సిబ్బంది పెరుమాండ్ల అభిషేక్ రామగిరి ఎంపీడీవో కు ఫిర్యాదు చేశారు. కార్యదర్శి రాజకీయ కార్యకలాపాల్లో జోక్యం చేసుకుంటున్నారని, తనను పంచాయతీ కార్యాలయంలోకి రావద్దంటూ ఒత్తిడి చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. గతంలో ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా డిప్యూటేషన్‌పై బదిలీ ఆదేశాలు వచ్చినప్పటికీ, ఆమె తిరిగి పన్నూర్‌లోనే కొనసాగుతున్నారని తెలిపారు. కార్యదర్శిని పన్నూర్ నుంచి బదిలీ చేసి, తనపై ఒత్తిడి తెస్తున్న కారణాలపై విచారణ జరిపి లిఖితపూర్వకంగా తెలియజేయాలని అభిషేక్ కోరారు. అలాగే ఉపసర్పంచ్, వార్డు సభ్యులు కూడా కార్యదర్శి పనితీరుపై అసంతృప్తిగా ఉన్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

ముత్తారంలో ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం నిర్వహించాలి

ముత్తారం ఎస్ ఐ ఎన్.రవికుమార్

ముత్తారం, ప్రభాతవార్త: ముత్తారంలో ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనం నిర్వహించాలని ముత్తారం ఎస్ ఐ ఎన్.రవికుమార్ తెలిపారు. రాబోయే గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని మండలంలో అత్యంత ప్రశాంతంగా, సురక్షి తంగా, సామరస్యపూర్వక వాతావరణంలో నిర్వహించేందుకు ముత్తారం పోలీసుల ఆధ్వర్యంలో గణేష్ మండప నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముత్తారం ఎస్ ఐ ఎన్.రవికుమార్ మాట్లాడుతూ.. ఉత్సవాలు ముగిసే వరకు అందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. గణేష్ నిమజ్జన ఊరేగింపు సందర్భంగా మండపాల నిర్వాహకులు పాటించాల్సిన భద్రతా చర్యలు, ట్రాఫిక్ నిర్వహణ, శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన ముఖ్యమైన సూచనలను వారికి క్షుణ్ణంగా వివరించారు. ఊరేగింపు సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రతి ఒక్కరూ పోలీసుల సూచనలు తూచా తప్పకుండా పాటించాలని కోరారు. ఎలాంటి ట్రాఫిక్ అంతరాయాలు కలగకుండా, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు ఎంతో క్రమశిక్షణతో వ్యవహరించాలని స్పష్టం చేశారు. గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని దిగ్విజయంగా, ఎలాంటి సమస్యలు లేకుండా పూర్తి చేసేందుకు పోలీసు శాఖకు మండప నిర్వాహకులు అందరూ పూర్తి సహకారం అందించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

టీపీఆర్టీయూ జగిత్యాల జిల్లా అధ్యక్షుడి గా రొట్టె శ్రీనివాస్

బుగ్గారం ప్రభాతవార్త

బుగ్గారం మండలం లోని చిన్నాపూర్ గ్రామంలో గల స్థానిక మండల పరిషత్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల యందు స్కూల్ అసిస్టెంట్ హిందీ పండితుడిగా విధులు నిర్వహిస్తున్న రొట్టె శ్రీనివాస్ తెలంగాణ పీఆర్టీయూ వ్యవస్థాపక అధ్యక్షుడు గా హర్ష వర్ధన్ రెడ్డి చేతుల మీదుగా సంఘ సభ్యత్వంను స్వీకరించిన తధానంతరం జగిత్యాల జిల్లా నూతన అధ్యక్షుడిగా రొట్టె శ్రీనివాస్ ను నియమించారు. ఆదివారం రోజు సాయంత్రం వేళలో ధర్మపురి పట్టణ కేంద్రంలో జరిగిన ముఖ్య సమావేశం నందు కార్యక్రమాన్ని ఉద్దేశించి గాల్ రెడ్డి హర్ష వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు సంబందించిన పెండింగ్ డిఏ లను వెంటనే చెల్లించి పీఆర్సీని వెంటనే అమలు చేయాలి అని కార్యక్రమాన్ని ఉద్దేశించి తమ అమూల్యమైన సందేశాన్ని ఇచ్చారు. సోమవారం రోజు పలువురు రొట్టె శ్రీనివాస్ చేపట్టిన పదవి బాధ్యతల పట్ల తమ హర్షం వ్యక్తం చేస్తూ



మున్ముందు మరెన్నో పదవి బాధ్యతలు చేపట్టి ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల పట్ల కృషి చేయాలి అని వారు కోరారు. ఇట్టి కార్యక్రమంలో టీపీఆర్టీయూ గౌరవ అధ్యక్షుడు పాతూరి రాజిరెడ్డి, కార్య నిర్వాహక అధ్యక్షుడు, చంద్ర శేఖర్ రావు, జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి నరుకుల్ల శ్రీధర్ లతో పాటు, ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు సంబందించిన నాయకులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, ఉద్యోగ ఉపాధ్యాయ సంఘ నాయకులు, తదితరులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నిమజ్జనంలో డీజేలకు . అనుమతి లేదు

శాంతియుతంగా ఉత్సవాలు నిర్వహించాలిఎస్సై కిరణ్ కుమార్

పెగడపల్లి, ప్రభాతవార్త: సెప్టెంబర్ 21

గణేష్ నిమజ్జన ఊరేగింపుల్లో డీజే సౌండ్ సిస్టమ్‌లను వినియోగించవద్దని పెగడపల్లి ఎస్ఐ కిరణ్ కుమార్ మండలంలోని గణేష్ మండపాల నిర్వాహకులు, యువజన సంఘాలు, భక్తులకు సూచించారు. అధిక శబ్దంతో ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా డీజేలు ఏర్పాటు చేస్తే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అధిక శబ్దం వల్ల చిన్నారులు, వృద్ధులు, గర్భిణులు, అనారోగ్యంతో ఉన్నవారు, గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందన్నారు. ఎక్కువసేపు అధిక శబ్దానికి గురికావడం వల్ల వినికిడి సమస్యలు కూడా తలెత్తే అవకాశం ఉందని తెలిపారు. శబ్ద కాలుష్య నియంత్రణ నిబంధనల ప్రకారం అధిక శబ్దాన్ని నియంత్రించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని పేర్కొన్నారు.సంప్రదాయ పద్ధతుల్లో నిమజ్జనంగణేష్ నిమజ్జనాన్ని డీజేలకు దూరంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని ఎస్ఐ సూచించారు. డీజేలకు బదులుగా డప్పులు, భజనలు, కోలాటాలు వంటి సంప్రదాయ పద్ధతులతో ఉత్సవాన్ని జరుపుకోవాలని కోరారు. నిమజ్జన ఊరేగింపులో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా,



ప్రజలకు ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.భద్రతపై అప్రమత్తంగా ఉండాలిఊరేగింపు సమయంలో విద్యుత్ వైర్లు, రహదారులు, ప్రమాదకర ప్రదేశాలు, వాహనాల రాకపోకల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించి ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా శాంతియుతంగా కార్యక్రమాన్ని నిర్వహించాలని కోరారు.నిబంధనలను ఉల్లంఘించి డీజేలను వినియోగిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు, నిబంధనలకు విరుద్ధంగా వినియోగించే సౌండ్ సిస్టమ్‌లను స్వాధీనం చేసుకుంటామని ఎస్ఐ కిరణ్ కుమార్ స్పష్టం చేశారు.

ధర్మారంలో వినాయకుడిని దర్శించుకున్న

మంత్రి అడ్లూరి లక్షణ్ కుమార్

ఎండపల్లి ప్రభాతవార్త

ధర్మపురి నియోజకవర్గం ధర్మారం మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్ మణ్ కుమార్, గురువారం దర్శించుకున్నారు.ఈ సందర్భంగా వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని మొక్కుకున్నారు. అనంతరం ఆర్యవైశ్య సంఘ సోదర సోదరీమణులు రాష్ట్ర మంత్రిని స్వాగతించి నా మహిళలు, ఆర్యవైశ్య సంఘం నాయకులు జైన రాజేశం, జైన రాజమోళి, చెన్న భూమయ్య,



యాంసాని మహేష్, మరియు ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఎనగందుల అశోక్, మరియు సభ్యులు మంత్రిని శాలువాతో సత్కరించారు.మంత్రి వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్ విరాళం

గొల్లపల్లి, ప్రభాతవార్త :

మండలంలోని ఇస్రాజిపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు ఇస్రాజిపల్లి ప్రగతిశీల కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో వాటర్ ప్యూరిఫైయర్‌ను విరాళంగా అందజేశారు. పాఠశాలలో తాగునీటి సమస్య ఉందని తెలుసుకున్న కమిటీ సభ్యులు, విద్యార్థుల అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా ఇస్రాజిపల్లి ప్రగతిశీల కార్యాచరణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, విద్య, వైద్యం, క్రీడలు, గ్రామాభివృద్ధి, సేవా కార్యక్రమాలను ప్రధానంగా తీసుకుని, ప్రజలకు అవసరమైన సందర్భాల్లో తమ వంతు సహకారం అందించాలనే ఉద్దేశంతో కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.అందులో భాగంగానే పాఠశాలలో తాగునీటి సమస్య ఉందని తెలుసుకుని, విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు వాటర్ ప్యూరిఫైయర్‌ను అందజేసినట్లు తెలిపారు.గ్రామంలో



విద్య, వైద్యం, మౌలిక వసతులు, ఇతర ప్రజా అవసరాలకు సంబంధించిన సమస్యలు తమ దృష్టికి వచ్చినప్పుడు, వాటి పరిష్కారానికి తమ వంతు సహకారం అందిస్తూ, ముందుండి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని కమిటీ సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

కొండ లక్ష్మణ్ బాపూజీ కి ఘన నివాళి

గొల్లపల్లి, ప్రభాతవార్త

:స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు కొండా లక్ష్ మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలను మండలంలోని రంగదాముని పల్లెలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, కుల బాంధవులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన మంత్రి పదవినే తృణప్రాయంగా త్యాగం చేసిన మహనీయుడు కొండా లక్ష్ మణ్ బాపూజీ అని కొనియాడారు. ఆయన చేసిన నిస్వార్థ సేవలకు గుర్తింపుగా రాష్ట్ర ప్రభుత్వం ఆయనను ఖితెలంగాణ జాతిపితఖిగా ప్రకటించి సముచితంగా గౌరవించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, వరంగల్ పట్టణంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన విమానాశ్రయానికి కొండా లక్ష



శ్ మణ్ బాపూజీ పేరు పెట్టాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు గుంటుకుల మహేందర్, ఉప సర్పంచ్ ఎనగందుల శ్రీనివాస్, నాయకులు పెద్దూరి తిరుపతి, జక్కుల మల్లేశం, భోగ ప్రశాంత్, రాపల్లి శ్రీహరి, మాటేటి రమణ, పతి, నడిమిట్ల రాజేశం, రాపల్లి కైలాసం, మాటేటి శ్రీను, నడిమెట్ల సత్తయ్య, పెద్దూరి ప్రభాకర్, పెద్దూరి శంకరయ్య, పెద్దూరి సంతోష్, నడిమెట్ల రవి, మాటేటి భీమరాజు, ఓల్లాల శివ, పెద్దూరి కుమారస్వామి తదితర కుల బాంధవులు

ధర్మపురి వార్త

విద్యార్థులకు స్ఫూర్తి నింపిన పూర్వ విద్యార్థినిలు



.ధర్మపురి, ప్రభాతవార్త:

తాము చదువుకున్న అదే కళాశాలలో ప్రస్తుతం విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులకు పూర్వ విద్యార్థినిలు ప్రేరణనిచ్చి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపారు. ధర్మపురి మండలం మగ్గిడిలో గల ఆదర్శ పాఠశాలలో సోమవారం గర్ల్ చైల్డ్ ఎంపవర్‌మెంట్ అండ్ అడల్ సెంట్ స్కిల్స్ కార్యక్రమంలో భాగంగా రోల్ మోడల్ మరియు మోటివేషనల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల పూర్వ పూర్వ పూర్వ విద్యార్థినులైన ప్రస్తుత వైద్యురాలు యు.శ్రీనిధి, ప్రభుత్వ ఉపాధ్యాయురాలు ఎన్ శివాంజలి, సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని డి అక్షర లు పాల్గొని తమ అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని క్రమశిక్షణతో చదువుతూ, భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదగాలని సూచించారు. సమయాన్ని సద్వినియోగం చేసుకోవడంతో పాటు, పట్టుదలతో కృషి చేయాలని పేర్కొన్నారు. విద్యార్థులు ఏ స్థాయిలో ఉన్న ఉన్నత స్థాయికి తీసుకు వెళ్ళేది కేవలం విద్య ఒక్కటేనని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మహేష్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలపై నేడు ఫిర్యాదుల స్వీకరణ

ధర్మపురి, ప్రభాతవార్త:

విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించేందుకు ధర్మపురిలో ఈ నెల 22న ప్రత్యేక ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు ఏడిఈ పి.జనార్ధన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ధర్మపురి పాత విద్యుత్ ఉపకేంద్రంలో ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరిగే ఈ వేదికలో వినియోగదారులు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావచ్చని పేర్కొన్నారు. సీజీఆర్ఎఫ్ 2 చైర్‌పర్సన్ కిషన్,టెక్నికల్ సభ్యులు జె.ఆర్.చవాన్, నిజామాబాద్ ఫైనాన్స్ సభ్యులు పి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇట్టి కార్యక్రమం కొనసాగుతుందని ప్రకటనలో పేర్కొన్నారు. ధర్మపురి సబ్‌డివిజన్ పరిధిలోని ధర్మపురి, బుగ్గారం, వెలుగటూర్, ఎండపల్లి మండలాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా ఓరగంటి రాజమల్లు



గొల్లపల్లి, ప్రభాతవార్త:

గొల్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా మండలంలోని బొంకూర్ గ్రామానికి చెందిన ఓరగంటి రాజమల్లు (జాన్) నియమితులయ్యారు. ఈ మేరకు జగిత్యాల జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ దోమల రాజకుమార్ సోమవారం ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా రాజమల్లు (జాన్) మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్ మణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్, ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకానికి కృషి చేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాపల్లి గంగన్నకు ధన్యవాదాలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ఎస్సీల అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానని జాన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి చిర్ర దిలీప్, ఆకుల సుమన్ గౌడ్, ములకల శిరీష-శ్రీనివాస్, మ్యాకల స్వామి, శ్రావంతిజమ్లాకార్, బెక్కెం గంగారం తదితరులు , శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మండపం మూగబోయింది.. వెంకన్న కొలువుదీరాలి!

తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణమండపం నిర్వీర్యం శ్రీ వెంకటేశ్వర ఆలయం నిర్మించండి

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను కోరిన కుల సంఘాల ప్రతినిధులు

చొప్పదండి,ప్రభాతవార్త: చొప్పదండి పట్టణంలోని నడి ఒడ్డున అత్యంత విలువైన స్థలం విజయనగర ఆబాది లో గల స్థలంలో 1993, 94 సమయంలో అప్పటి గ్రామపంచాయతీ లో గ్రామ ప్రజల సహకారంతో ఒక లక్ష రూపాయలు విరాళాలు సేకరించి గ్రామపంచాయతీ అనుమతితో 39 గుంటల స్థలంలో అప్పటి ఎమ్మెల్యే న్యాలకొండ రామకృష్ణారావు, కొణిజేటి రోశయ్య ల సహకారంతో టిటిడి కళ్యాణమండపం నిర్మాణం చేసి ప్రారంభించారు. కొంతకాలం ఈ కళ్యాణ మండపంలో శుభకార్యాలు జరిగాయి. కళ్యాణ మండపం చిన్నదిగా ఉండడంతోపాటు నిర్వాహణ లోపాలు ఉండడంతో ఇందులో శుభకార్యాలు గత కొన్ని సంవత్సరాలుగా జరగడం లేదు ప్రహరీ గోడ కూలిపోగా టీటీడీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దృష్టికి తీసుకువెళ్లి గోడ నిర్మాణం పూర్తి చేయించారు. టీటీడీ కళ్యాణ మండపం నిర్వహణ కోసం స్థానికులే తిరుపతి వెళ్లి టెండర్ వేసినప్పటికీ ఇక్కడి వారికి ఇవ్వకుండా ఎవరికో ఇవ్వడంతో వారి నిర్వహణ లేకపోవడం, సబ్ కాంట్రాక్టు ఇక్కడి వారికి కొన్ని రోజులు ఇవ్వడం వారు కూడా సక్రమంగా నిర్వహించకపోవడం తదితర నిర్వహణ లోపాల వారితో పాటు కళ్యాణ మండపం చిన్నదిగా ఉండి సౌకర్యాలలోపం ఉండడంతో ఎవరు కూడా శుభకార్యాలు నిర్వహించు పోవడానికి ముందుకు రాకపోవడంతో ప్రస్తుతం ఎలాంటి శుభకార్యాలు జరగకుండా కళ్యాణ మండపం నిర్వీర్యమై పోయి ఉంది. అత్యంత విలువైన ఖరీదైన స్థలాన్ని టీటీడీకి అప్పజెప్పడంతో ప్రస్తుతం పట్టణ ప్రజలకు ఏమాత్రం దీని ద్వారా ఉపయోగ లేకుండా పోయింది. మరో ప్రక్క ప్రస్తుతం కళ్యాణ మండపంలో బ్రహ్మకుమారీలు శివలింగం ఏర్పాటు చేసుకొని పూజలు చేస్తుండడంతో స్థానికులు వ్యతిరేకించగా ఆ శివలింగము వెనక భాగంలో



పెట్టుకొని పూజలు చేస్తున్నారు. దీనిని వ్యతిరేకించడం లేదు కానీ ప్రస్తుతం అది చెప్పదండి పట్టణ ప్రజలకు ఉపయోగపడడం లేదు. కళ్యాణ మండపం చుట్టూ ఖాళీ స్థలం ఎక్కువగానే ఉండడంతో కూరగాయలు చెట్లు, పూల మొక్కల చెట్లు పెట్టి పెంచుతున్నారు. ప్రస్తుతం కళ్యాణమండపంతో ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదు. ఇదే కళ్యాణ మండపం ఆవరణలో శ్రీ వెంకటేశ్వర దేవాలయం నిర్మాణం కు అనుమతి ఇవ్వాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. నిత్య పూజలు కూడా స్వంత ఖర్చులతో తామే చేసుకుంటామని ఎమ్మెల్యేకు ఇచ్చిన వినతి పత్రం లో పేర్కొన్నారు. వెంకటేశ్వర ఆలయం కూడా మా సొంత ఖర్చులతో నిర్మించుకుంటామని, ప్రజల కోరిక మేరకు వెంకటేశ్వర ఆలయం నిర్మించుకొనుటకు అనుమతి ఇప్పించవలసిందిగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను పట్టణంలోని కుల సంఘాలు, ప్రజలు కోరారు.

కొండగట్టు అంజన్న ఆలయ
ప్రధాన అర్చకులుగా చిరంజీవి



మల్యాల, ప్రభాతవార్త; ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ఉప ప్రధాన అర్చకులుగా కొనసాగుతున్న తిరుకోవెల చిరంజీవి కి ప్రధాన అర్చకులుగా పదోన్నతి కల్పిస్తూ సోమవారం ఆలయ ఈవో ఆంజనారెడ్డి ఆదేశాలు జారీ చేశారు, గత 1997 లో చిరంజీవి అర్చకులుగా బాధ్యతలు చేపట్టి అనంతరం ఉప అర్చక, ముఖ్య అర్చక, ఉప ప్రధాన అర్చకులుగా బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు, కాగా ఆలయంలో ఇటీవల ప్రధాన అర్చకులు రామకృష్ణ, రఘు లు పదవీ విరమణ పొందడంతో ఏర్పడిన ఖాళీలలో ప్రధాన అర్చకులుగా చిరంజీవితో పాటు, తిరుక్కోవెలురూ మారుతి ప్రసాద్ లకు కూడా పదోన్నతి కల్పిస్తూ నియమక పత్రాలను అందజేశారు,



అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించాలి

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా.. వివిధ శాఖల అధికారులతో సీపీ సమన్వయ సమావేశం

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: వినాయక నిమజ్జన కార్యక్రమాలను అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా అన్నారు. సోమవారం రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పోలీస్, సింగరేణి, మున్సిపల్, రెవెన్యూ, విద్యుత్, వైద్య ఆరోగ్య, ఎస్‌డీఆరఎఫ్, అగ్నిమాపక, ఫిషరీస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. వినాయక నిమజ్జనానికి సంబంధించిన ఏర్పాట్లు, భద్రతా చర్యలు, ప్రజలకు కల్పించాల్సిన మౌలిక సదుపాయాలు, అత్యవసర పరిస్థితుల్లో చేపట్టాల్సిన చర్యలపై సీపీ అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా సీపీ అంబర్ కిశోర్ ఝా మాట్లాడుతూ, వినాయక నిమజ్జన కార్యక్రమం పెద్ద ఎత్తున జరిగే నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని సూచించారు. గత సంవత్సరం నిమజ్జనం సందర్భంగా ఎదురైన సమస్యలు, ఇబ్బందులు, లోపాలను సమీక్షించి, అవే సమస్యలు ఈ సంవత్సరం పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నిమజ్జన ప్రదేశాలు, శోభాయాత్ర మార్గాలు, రద్దీ ప్రాంతాలు, పార్కింగ్ ప్రదేశాలను ముందుగానే పరిశీలించి అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఫిషరీస్, సంబంధిత శాఖల అధికారులు నిమజ్జన ప్రదేశాల్లో నీటి లోతు,



ప్రమాదకర ప్రాంతాలను ముందుగానే గుర్తించి, అవసరమైన చోట హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. అగ్నిమాపక శాఖ అధికారులు అత్యవసర పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అవసరమైన ఫైర్ టెండర్లు, సిబ్బంది, రక్షణ పరికరాలను కీలక ప్రాంతాల్లో సిద్ధంగా ఉంచాలని తెలిపారు. నిమజ్జన కార్యక్రమం సజావుగా జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు డీసీపీ (పరిపాలన) కె. శ్రీనివాస్, ఆర్‌జీ1 జీఎం లలిత్ కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రామగుండం సీఐ కృష్ణకుమార్, గోదావరిఖని 2 టౌన్ సీఐ ప్రసాద్ రావు, జైపూర్ సీఐ నవీన్ కుమార్, ఎసఐ భూమేష్‌తో పాటు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సామాన్య కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీ బలం

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి,ప్రభాతవార్త: సంస్థాగతంగా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంలో సామాన్య కార్యకర్తలే కీలకమని, వారి బలమే కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపులో కీలకం అవుతుందని, అలాంటి కార్యకర్తలను కడుపులో పెట్టుకొని చూసుకోవడమే నా కర్తవ్యం అని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని సాధారణ కార్యకర్త వడ్లూరి అజయ్ జన్మదిన సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సోమవారం ఎమ్మెల్యే నివాసంలో ఘనంగా సన్మానించి సత్కరించారు. సామాన్య కార్యకర్తలను కూడా గుర్తుపెట్టుకుని వారిని సంతోషపరచడంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ముందు ఉండడం పట్ల కాంగ్రెస్ కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య, కౌన్సిలర్లు గుర్రం రాజేందర్ రెడ్డి, పిట్టల వెంకటేష్, ముద్దం రాజేశ్వరి తిరుపతి, గొల్లపల్లి నరేష్, వడ్లూరి శేఖర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

గణనాథుడి సేవలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కృష్ణారావు, చైర్మన్ లింబాద్రి

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త

పట్టణంలోని పలు గణపతి మండపాల వద్ద సోమవారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు, మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాదం వడ్డించి, భక్తులతో కలిసి గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మొహమ్మద్ రైస్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు మైలారపు రాంబాబు, కౌన్సిలర్లు మొఖీమ్, మహేష్, అజయ్, సేవాదళ అధ్యక్షుడు సురేష్ తదితరులు పాల్గొన్నారు.



విజన్ హై స్కూల్ వినాయకుడికి 108 ప్రసాదాలు

కొత్తపల్లి సెప్టెంబర్ 21 (ప్రభాతవార్త) కరీంనగర్ రేకుర్తి లోని విజన్ హై స్కూల్‌లో వినాయక నవరాత్రి ఉత్సవాల వేడుకలలో భాగంగా సోమవారం వినాయకునికి మహా నైవేద్యం (108 ప్రసాదాలు) సమర్పించి పూజా కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ సిరిపురం ప్రసాద్ హాజరై వినాయక పూజలో పాల్గొని, నైవేద్యం సమర్పించినారు. వినాయక కృపా కటాక్షాలు ఎల్లప్పుడు మనందరిపై ఉండాలని కోరుకోవడం ఆకాంక్షించారు. పాఠశాల విద్యార్థులను గణనాథుని ఆకృతిలో కూర్చోబెట్టి, గణపతి దేవుని రూపాన్ని ఆవిష్కరించారు. పిల్లలు భక్తి భావంతో నిర్వహించిన ఈ కార్యక్రమం అందరిని ఎంతగానో ఆకట్టుకున్నది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సందవేణి వెంకట్, ఇంచార్జ్ ప్రతిభ భారతి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



బాపూజీ ఆశయాలే బాటగా..
సమాజ సేవే లక్ష్యంగా!

ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు

జూలపల్లి,ప్రభాతవార్త: జూలపల్లి మండల కేంద్రం లో సోమవారం గ్రామ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు,తెలంగాణ ఉద్యమ నాయకుడు,పద్మశాలి సమాజ అభ్యున్నతికి కృషి చేసిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో, తెలంగాణ ప్రజల హక్కుల కోసం చేసిన పోరాటాన్ని,సామాజిక న్యాయం, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి చేసిన కృషిని స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు, సభ్యులు, యువత, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



అథ్లెటిక్స్ పోటీలలో సిల్వర్ మెడల్ సాధించిన

నాగంపేట గురుకుల పాఠశాల విద్యార్థిని...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

37వ సౌత్ జోన్ నేషనల్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలలో జమ్మికుంట మండలంలోని నాగంపేట సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల విద్యార్థిని న్యాల సిరి తమ సత్తా చాటి సిల్వర్ మెడల్ సాధించారు.



పాండిచ్చేరిలో జరిగిన అథ్లెటిక్స్ పోటీల గేమ్స్ సెప్టెంబర్ 16 నుండి18 తేదీల్లో నిర్వహించగా ట్రయతలోన్ ఏ కాంపిటీషన్లో రన్నింగ్, 60 మీటర్ల లాంగ్ జంప్, ఐ జంప్ లలో సిల్వర్ మెడల్ సాధించిన్నిది. సిల్వర్ మెడల్ సాధించిన విద్యార్థిని న్యాల సిరిని నాగంపేట సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఇందిరా, పిఈటి స్వరూప, నిరోష, కోచెస్ ఏ ఎన్ శజి నాగరాజు ఎస్కార్టు అలివేలి కరీంనగర్ డిస్టిక్ అథ్లెటిక్స్ అసోసియేషన్ సుమన్ సోషల్ వెల్ఫేర్ సెక్రెటరీ శారద జాయింట్ సెక్రటరీ సక్రు నాయక్ సోషల్ వెల్ఫేర్ సిబ్బంది,కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు విద్యార్థిని అభినందించారు.

వరంగల్ ఎనుమాముల ఎయిర్పోర్టుకు

కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టాలి.....

ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గాదె గుణ సాగర్...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

తెలంగాణ ఉద్యమ యోధుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు ఆచార్య కొండా లక్ష్మ ణ్ బాపూజీ అని వరంగల్ ఎనుమాముల ఎయిర్పోర్టుకు ఆయన పేరు పెట్టాలని ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గాదె గుణసాగర్ కోరారు.తెలంగాణ ప్రాంత ప్రజల హక్కులు, ఆత్మగౌరవం కోసం కొండా లక్ష్మ ణ్ బాపూజీ చేసిన సేవలు చిరస్మరణీయమని ఆయన చేసిన సేవలను కొనియాడారు. నిజాం వ్యతిరేక పోరాటం నుంచి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం వరకు ఆయన ప్రజా సమస్యల కోసం నిరంతరం పోరాడారని తెలిపారు.వరంగల్కు చారిత్రక, సాంస్కృతికంగా ప్రత్యేకమైన గుర్తింపు ఉందని, అలాంటి ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న విమానాశ్రయానికి తెలంగాణ సమాజానికి స్ఫూర్తినిచ్చిన మహనీయుడి పేరు పెట్టడం ద్వారా ఆయన సేవలను భవిష్యత్ తరాలకు పరిచయం చేసినట్లవుతుందని తెలిపారు.కొండా లక్ష్మ ణ్ బాపూజీ జీవిత చరిత్రను యువతకు, విద్యార్థులకు తెలియజేసే విధంగా విమానాశ్రయంలో ఆయన పేరుతో స్మారక ప్రదేశం ఏర్పాటు చేయడంతో పాటు, ఆయన సేవలను ప్రతిబింబించే సమాచారాన్ని అందుబాటులో ఉంచాలని సూచించారు.వరంగల్ ఎనుమాముల ఎయిర్పోర్టుకు"కొండా లక్ష్మ ణ్ బాపూజీ అంతర్జాతీయ విమానాశ్రయం"గా నామకరణం చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆలయ ఫౌండేషన్ తరఫున కోరుతున్నామని ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు.తెలంగాణ కోసం త్యాగాలు చేసిన మహనీయుల సేవలకు తగిన గౌరవం కల్పించడం సమాజం, ప్రభుత్వాల బాధ్యత అని వారు ఈ సందర్భంగా తెలిపారు.



కమలాపూర్ పిఎసిఎస్ మొక్కజొన్న కొనుగోళ్లలో అక్రమాలు

రైతులకు న్యాయం చేయాలని ఎంపీడీవోకి వినతి...

కమలాపూర్: ప్రభాత వార్త.

కమలాపూర్ మండలంలో పిఎసిఎస్ ద్వారా ఈ ఏడాది ఏప్రిల్మే నెలల్లో కొనుగోలు చేసిన మొక్కజొన్నల విషయంలో తీవ్ర అక్రమాలు జరిగాయని, రైతులకు న్యాయం చేయాలని కోరుతూ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూడ శ్రీకాంత్ సోమవారం ప్రజావాణిలో ఎంపీడీవో కి వినతిపత్రం అందజేశారు.ఈ కొనుగోలు ప్రక్రియలో దాదాపు 233 మంది రైతులకు 1200 రూపాయల నుండి 20 వేల రూపాయల వరకు తక్కువగా చెల్లించారని, అలాగే 800 మందికి పైగా రైతులకు సంబంధించిన ట్రక్ షీట్ రవాణా డబ్బులు నేటికీ చెల్లించలేదని, కొందరికి గన్నీ బ్యాగులకు రావలసిన మొత్తాన్ని కూడా జమ చేయలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమస్యపై గతంలో జూన్ 3వ తేదీన హన్మకొండ జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగిందని, అప్పుడు జ్యోతి గోడౌన్ నిర్వాహకులు బాధిత రైతులకు త్వరలోనే బకాయిలు చెల్లిస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా జమ చేయలేదని గుర్తు చేశారు. కావున అధికారులు తక్షణమే స్పందించి పూర్తి స్థాయి విచారణ జరిపి బాధిత రైతులందరికీ రావలసిన బకాయిలు చెల్లించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు రిక్కల నారాయణ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొండ తిరుపతి, నకీర్త రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి వర్కుటి

మదన్ రావు మృతి పలువురి సంతాపం..

ఇల్లందకుంట, ప్రభాతావార్త :

కరీంనగర్ జిల్లా ఇల్లందుకుంట మండలంలోని కనగర్తి గ్రామానికి చెందిన వర్కుటి మదన్ రావు, మాజీ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి, అనారోగ్యంతో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో మృతి చెందారు. సోమవారం కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మోలుగూరి సదయ్య మదన్ రావు మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



వర్కుటి మదన్ రావు గతంలో దేశ రక్షణ రంగంలోని ఆర్మీ, రైల్వే శాఖల్లో విశిష్ట సేవలందించారు. ఉద్యోగ విరమణ అనంతరం కమ్యూనిస్ట్ పార్టీ లోకొంతకాలం పనిచేసిన తర్వాత ఆయన కాంగ్రెస్ పార్టీకి ఆకర్షితులై పార్టీ కార్యకర్తగా తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగా తనదైన శైలిలో సేవలందించారు. మదన్ రావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ, మదన్ రావు భౌతికదేహంపై కాంగ్రెస్ పార్టీ కండువా వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి మహమ్మద్ సజ్జు, రామంచ రాజు, ఎస్సీ సెల్ జిల్లా సెక్రెటరీ అకినపల్లి వెంకటేష్, మట్ట రాజు, అరవింద్ రెడ్డి పలువురు పాల్గొని మదన్ రావు మృతికి సంతాపం తెలిపారు.

పలు సమస్యలతో సమీక్ష సమావేశం..

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండల పరిషత్ సమావేశం మండల స్పెషల్ అధికారి లింగారెడ్డి అధ్యక్షతన సోమవారం మండల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని 17 మంది సర్పంచులు, వివిధ శాఖల అధికారులు ఎంపీడీఓ పద్మావతి, తహసీల్దార్



సుధాకర్ లు హాజరయ్యారు. అన్ని శాఖలలో అభివృద్ధి పనులుపై సమీక్షా నిర్వహించగా పలు సమస్యల పై సర్పంచ్ లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా హెల్త్ డిపార్ట్మెంట్ లో మందుల కొరత, సిబ్బంది కొరత, మండలంలోని రోడ్ల మరమ్మత్తులు మొదలగు సమస్యలు తెలియజేసారు. పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యే విదంగా చూస్తానని స్పెషల్ ఆఫీసర్ లింగారెడ్డి తెలిపారు. ప్రతి పనిలో సర్పంచ్ ల సహకారంపై సంతృప్తి వ్యక్తం చేసిన ఎంపీడీఓ లింగారెడ్డి.. ఇక పైన ప్రభుత్వం తరుపున అన్ని కార్యక్రమం లో సర్పంచ్ ల సహకారం ఉండాలని, ఉంటుందని ఆకాంక్షి ంచారు. సమావేశం సంతృప్తికరంగా జరిగిందని, సహకరించిన సర్పంచ్ లకు, అధికారులకు, ఎంపీడీఓ పద్మావతిలకు కృతజ్ఞతలు తెలిపారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

సైదాపూర్, ప్రభాత వార్త:

గ్రామీణ ప్రాంతాలలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో భూక్య యాదగిరి తెలియజేశారు. సోమవారం మండలంలోని ఆరెపల్లి గ్రామంలో రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు వైరల్ ఫీవర్ హెల్త్ క్యాంపు పెట్టడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఓపీ 120 మందిని చూడడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వర్నె లావణ్య, ఉప సర్పంచ్ వెంగళ రవి, డాక్టర్ కృష్ణారావు, డాక్టర్ డీఎంహెచ్ఓ ప్రభుదాస్, హెల్త్ ఎడ్యుకేటర్ ప్రతాప్, హెల్త్ఎడ్యుకేటర్ రాజు, మలేరియా ఆఫీసర్ సదానందం, మెడికల్ ఆఫీసర్ కృష్ణారావు, ఏఎన్ఎం ఇందిరా, ఆశ వర్కర్ శ్రవంతి, ప్రజలు పాల్గొన్నారు.



అనారోగ్యంతో వృద్ధుడు మృతి..

ఇల్లందుకుంట, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా జమ్మికుంట ప్రాంతానికి చెందిన పుల్ల మంకయ్య (70) జమ్మికుంటలో బిక్షాటన చేస్తూ జీవించేవాడు. కొన్ని రోజుల క్రితం ఇల్లందకుంట ఆలయం ముందు అనారోగ్యంతో పడి ఉండటంతో ఆలయ సిబ్బంది 108 అంబులెన్స్ ద్వారా ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ఏం.జి.ఏం.ఆసుపత్రి, వరంగల్ కి తరలించగా, అక్కడ చికిత్స పొందుతున్న సదరు వృద్ధుడు మృతి చెందాడని సమాచారంతో ఇల్లందుకుంట ఎస్సై క్రాంతి కుమార్ ఆదేశాల మేరకు హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ మృతుని కుటుంబ సభ్యులతో పిర్యాదు తీసుకుని కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

గోవును జాతీయ జంతువుగా

ప్రకటించాలి

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

గోవును భారత జాతీయ జంతువుగా గుర్తించాలని సాధు శ్రీ శ్రీ సంకటనందన్ దాస్ పిలుపునిచ్చారు. దేశవ్యాప్త పర్యటనలో భాగంగా సోమవారం హుజురాబాద్ పట్టణానికి చేరుకున్న ఆయన, పట్టణంలోని పలు



వినాయక మండపాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారతీయ సంస్కృతి, సంప్రదాయాలలో గోమాతకు విశిష్ట స్థానం ఉందని, గోసంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా పర్యటిస్తూ గోరక్షణ, సనాతన ధర్మ ప్రాముఖ్యతపై ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులు కంకణాల రవీందర్ రెడ్డి, ఈదులకంటి రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కొమురవెల్లి రాజు, వెంకటేష్, గుంటి శ్రీనివాస్, మంచికట్ల మురళి, గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాడాలి

సైదాపూర్, ప్రభాత వార్త:

పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరంతరం ప్రజా సమస్యల పై పోరాడాలని బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ అన్నారు. భారతీయ జనతా పార్టీ సైదాపూర్ మండల కార్యవర్గ సమావేశం సోమవారం శ్రీ లక్షి మ్ గార్డెన్స్ చింతలపల్లిలో మండల అధ్యక్షులు దంచనాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ హాజరై పార్టీ సంస్థాగత అంశాలపై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మండలంలోని పార్టీ సంస్థాగత నిర్మాణం, గ్రామ, బూత్ స్థాయి కమిటీల పనితీరు, శక్తికేంద్రాల వారీగా కార్యక్రమాల నిర్వహణ, మోర్చాల సమన్వయం తదితర అంశాలపై చర్చించారు. ఆయన మాట్లాడుతూ... ప్రతి గ్రామంలో పార్టీ కార్యకలాపాలను నిర్వహిస్తు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ప్రజలకు సంబంధించిన సమస్యలను గుర్తించి వాటిపై పని చేయాలని నాయకులకు సూచించారు. పార్టీ కార్యక్రమాలను గ్రామస్థాయి నుంచి బూత్ స్థాయి వరకు సమన్వయంతో నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించాలన్నారు. కార్యకర్తల మధ్య సమన్వయం, క్రమశిక్షణ, సమయపాలనతో పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో మండల ప్రభరి పైడిపల్లి పృథ్వీ రాజ్ గౌడ్, హుస్నాబాద్ అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మ ణ్ రెడ్డి, నాయకులు ఉన్నారు.



మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి

ప్రభాత వార్త కోనరావుపేట

మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో కొనరావుపేట మండల ఎంఈఓ, ఎంపీడీఓ లకు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం వెంటనే మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలన్నారు. నిత్యావసర సరుకుల ధరలు అధికంగా పెరిగిన తరుణంలో కోడిగుడ్లను ప్రభుత్వమే సరఫరా చేయాలని, గ్యాస్ సిలిండర్లను ప్రభుత్వమే అందించాలన్నారు. పెరిగిన నిత్యావసర సరుకుల ధరలకు అనుకూలంగా వేతనాలు పెంచకపోవడంతో మధ్యాహ్న భోజన కార్మికులు ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. విద్యార్థులకు అందించే అల్పాహారాన్ని ప్రైవేట్ సంస్థలకు ఇవ్వకుండా మధ్యాహ్న భోజన కార్మికుల చేతనే చేయించాలి. వీరి ప్రధాన డిమాండ్లుప్రభుత్వం ప్రకటించిన విధంగా మధ్యాహ్న భోజన కార్మికులకు రూ. 10 వేలు వేతనం వెంటనే అమలు చేయాలి. పెండింగ్‌లో ఉన్న వేతన బకాయిలను వెంటనే చెల్లించాలి. ఉద్యోగ భద్రత కల్పించి, ప్రభుత్వ



ఉద్యోగులుగా గుర్తించాలి. తదితర సమస్యలను పరిష్కరించాలి. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా మధ్యాహ్న భోజన పథకాన్ని బంద్ చేసి నిరవధిక సమ్మె చేపడుతున్నట్లు ఎల్లారెడ్డి తెలిపారు. ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు బాలమణి, పి. వసంత, వెంకటలక్షి ్మ, ఆర్. లక్షి ్మ, నర్సవ్వ, సత్తవ్వ, రాధ తదితరులు పాల్గొన్నారు.

మూసాపేటలో రోడ్డు ప్రమాదం.. యువకుడి మృతి

వేములవాడ రూరల్‌ప్రభాత వార్త



వేములవాడ రూరల్ మండలం హన్మాజిపేట్ గ్రామానికి చెందిన ఎన్నం రాజేంద్రప్రసాద్ (24), తండ్రి రవి, హైదరాబాద్‌లోని మూసాపేటలో జరిగిన బైక్ ప్రమాదంలో మృతి చెందారు.ఉపాధి/వ్యక్తిగత పనుల నిమిత్తం హైదరాబాద్‌లో ఉన్న రాజేంద్రప్రసాద్ బైక్‌పై వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆయన మృతి చెందినట్లు కుటుంబ సభ్యులకు సమాచారం అందింది.యువకుడి మృతితో హన్మాజిపేట్ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. రాజేంద్రప్రసాద్ మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

మహాలక్ష్మి ఆలయంలో సీఐ రవీందర్ పూజలు



చందుర్తి : ప్రభాతవార్త

చందుర్తి మండలం శ్రీ మహాలక్షి ్మ ఆలయంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల భాగంగా చందుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీందర్ దంపతులు సోమవారం పూజలు నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు పవన్ శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రవీందర్ మాట్లాడుతూ విఘ్నేశ్వరుడి కృపాకటాక్షాలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను. నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు బాసెట్టి భాస్కర్ దంపతులు పాల్గొన్నారు,

కురుమ యాదవ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రొసీడింగ్ పత్రాల అందజేత

అందజేబోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయినిపల్లి మండలం మల్లాపూర్ గ్రామంలోని హమ్లెట్ గ్రామమైన రేగులపల్లిలో కురుమ యాదవ సంఘానికి కమ్యూనిటీకి భవనం మంజూరు అయింది ఇక్కడ కమ్యూనిటీ భవన నిర్మాణానికి చొప్పదండి గౌరవ శాసన సభ్యులు మేడిపల్లి సత్యం ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా రేగులపల్లి గ్రామంలోని కురుమ సంఘం సభ్యులతో ఎమ్మెల్యే భవన నిర్మాణ పనులకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు .భవన నిర్మాణానికి 4.30 లక్షల నిధుల మంజూరు చేశారు.ఆధునిక సదుపాయాలతో కూడిన కమ్యూనిటీ భవనాన్ని నిర్మించడానికి 4.30 లక్షల నిధులను మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే సత్యం తెలిపారు. ఈ నిధులతో భవన నిర్మాణం వేగంగా పూర్తి చేసి, కురుమ యాదవ సంఘ సభ్యులకు ప్రయోజనం చేకూరేలా చూడాలని ఆయన కోరారు. ముఖ్యంగా, భవన నిర్మాణ పనులు పారదర్శకంగా, నాణ్యతతో నిర్వహించాలని ఎమ్మెల్యే కమిటీకి సూచించారు.వెనుకబడిన తరగతుల సంక్షేమానికి మొదటి ప్రాధాన్యంచొప్పదండి నియోజకవర్గంలో వెనుకబడిన తరగతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం మొదటి ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే సత్యం స్పష్టం చేశారు. కురుమ యాదవ కమ్యూనిటీ భవనం కేవలం ఒక భవనం కాదు, వారి సంస్కృతి, సామాజిక అభివృద్ధికి ప్రతీక.



ఈ భవనం వారికి అనేక విధాలుగా ఉపయోగపడాలి, అని ఆయన అన్నారు.కమ్యూనిటీ భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తయ్యేలా చూడాలని ఎమ్మెల్యే సత్యం అధికారులకు ఆదేశించారు. గ్రామంలోని ఇతర వెనుకబడిన తరగతుల సంక్షేమానికి కూడా తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కురుమ యాదవ సంఘం సభ్యులు ఎమ్మెల్యే సత్యం కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బోయినిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మనబోయిన సువీన్ యాదవ్ మరియు కురుమ సంఘం నాయకులు వట్టె పోచమల్లు, కోరే కనుకయ్య మరియు నాయకులు ఆకుల అజయ్ తదితరులు పాల్గొన్నారు

సనుగుల సొసైటీలో బాధ్యతలు చేపట్టిన పాలకవర్గం

చందుర్తి: ప్రభాతవార్త

చందుర్తి మండలం సనుగుల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో నూతన పాలకవర్గ సభ్యులు సోమవారం బాధ్యతలు చేపట్టారు. సంఘం చైర్మన్ గా ఎగోలపు శ్రీనివాస్ తో పాటు 12 మంది డైరెక్టర్లు కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. సంఘం ముఖ్య కార్యనిర్వహణ అధికారి శ్రీ వర్ధన్ చేతుల మీదుగా బాధ్యతలు చేపట్టారు. చైర్మన్ తో పాటు డైరెక్టర్లను సీఈఓ శ్రీ వర్ధన్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ ముస్కు ముకుంద రెడ్డి. రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ



చైర్మన్ చెలుకల తిరుపతి. మాజీ జెడ్పిటిసి నాగం కుమార్ సర్పంచులు కటకం మల్లేశం. మొకేనపల్లి దేవరాజు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొట్టే ప్రభాకర్ నాయకులు చింతపంటి రామస్వామి. బొడిగే అనిల్ గౌడ్. బాణాల రవీందర్ రెడ్డి.

నిమజ్జనంలో నిబంధనలు పాటించాలి

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు: రూరల్ ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి

వేములవాడ రూరల్ ప్రభాతవార్త

వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బొల్లారం, హన్మాజిపేట్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను వేములవాడ రూరల్ ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మండపాల నిర్వాహకులతో మాట్లాడి వినాయక నవరాత్రి ఉత్సవాల నిర్వహణ, నిమజ్జనం ఏర్పాట్లపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.నిమజ్జనం సందర్భంగా నిర్వాహకులు, భక్తులు సమయపాలన పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలను నిర్వహించుకోవాలని ఎస్ఐ సూచించారు. ఊరేగింపు సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పోలీసుల సూచనలను పాట



ించాలని కోరారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా వ్యవహరించినా, అనవసర గొడవలకు పాల్పడినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. గతంలో నిమజ్జనం సందర్భంగా అల్లర్లు, న్యూసెన్స్‌కు పాల్పడిన వారిపై ప్రత్యేక నిఘా కొన ాసాగుతోందని తెలిపారు.ప్రస్తుతం కూడా అనుమానాస్పదంగా వ్యవహరిస్తున్న కొంతమందిని గుర్తించినట్లు పేర్కొన్న ఎస్ఐ, వారు తమ ప్రవర్తన మార్చుకోకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. భక్తిశ్రద్ధలతో, ప్రశాంతంగా వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఆయన కోరారు.

అంగన్వాడి పాఠశాలలో మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చూడాలి నీలోజీ పల్లి గ్రామ సర్పంచ్ అను ముల భాస్కర్

బోయిన్‌పల్లి ప్రభాత వార్త

బోయిన్ పల్లి మండలం లో నిలోజిపల్లి గ్రామంలో అంగన్వాడి పాఠశాలను గ్రామ సర్పంచ్ అనుముల భాస్కర్ పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థిని విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని అంగన్వాడి ఉపాధ్యాయులకు తెలియజేశారు. జిల్లాలోని ఉత్తమంగా మన గ్రామం యొక్క అంగన్వాడి పాఠశాల ఉండాలని వారిని సూచించారు. ఈ



కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి గ్రామ ఉపసర్పంచ్ పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా నిలుస్తున్న వరద

వెళ్లి సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి

బోయిన్ పల్లి ప్రభాత వార్త



బోయిన్ పల్లి మండలం లోని వరద వెళ్లి గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి గ్రామంలో ఎవరైనా చనిపోతే వారికి 5000 నుండి 10000 వేల వరకు ఆర్థిక సహాయం అందిస్తూ సామాజిక సేవలో నిరంతరం భాగస్వామ్యం అవుతున్నారు. నిరుపేదలకు ఆర్థిక సహాయం అందజేస్తున్న గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డికి వరద వెళ్లి గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ తెలిపారుచీ

రైతుల సంక్షేమమే ధ్యేయం

సింగల్ విండో చైర్మన్ చేపూరి గంగాధర్

బాధ్యతలు చేపట్టిన పాలకవర్గ సభ్యులు

కోనరావుపేట.ప్రభాతవార్త

రైతు సంక్షేమమే ధ్యేయమని సింగల్ విండో చైర్మన్ చేపూరి గంగాధర్ అన్నారు సోమవారం మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో కొత్త పాలకవర్గం బాధ్యతలు స్వీకరించింది. 12 మంది డైరెక్టర్లతో నూతన కమిటీని నియమిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయగా చైర్మన్ గా చేపూరి గంగాధర్ బాధ్యతలు స్వీకరించారు. వీరితో పాటు మరో 12 మంది డైరెక్టర్లు కూడా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ మాట్లాడుతూ రైతులకు మెరుగైన.నాణ్యమైన సేవలందిస్తామన్నారు. వేములవాడ ఎమ్మెల్యే. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో కొనరావుపేట సహకార సంఘాన్ని బలోపేతం చేసి రైతులకు అన్ని రకాలుగా సేవలు అందిస్తామన్నారు.ఇందుకు పాలక వర్గ సభ్యులు. ప్రజా ప్రతినిధులు సహకరించాలన్నారు. నూతన చైర్మన్ గంగాధర్ ను డైరెక్టర్లను శాలువలతో సన్మానించారు. సీఈఓ కేశవులు చైర్మన్. డైరెక్టర్లకు బాధ్యతను అప్పగించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మార్కెట్ డైరెక్టర్లుజిల్లా మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

పర్యావరణ పరిరక్షణలో ఆదర్శంగా నిలుస్తున్న కండ్లపల్లి యువత

ఐదేళ్లుగా మట్టి గణపతికి పూజలు.!

బీర్‌పూర్ ప్రభాత వార్త. ప్రకృతిని కాపాడుకుంటూ, భావితరాలకు పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని అందిస్తున్నారు కండ్లపెల్లి గ్రామానికి చెందిన యువకులు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ పిఓపి, రసాయన రంగులతో తయారు చేసే విగ్రహాల వల్ల నీరు, వాతావరణం కలుషితమవుతున్న తరుణంలో, తాము మాత్రం ప్రకృతికే ప్రాధాన్యమిస్తామని నిరూపిస్తున్నారు. కండ్లపల్లి గ్రామానికి చెందిన పర్వతం భరత్ కుమార్, కోట గణేష్, ఓరగంటి గణేష్, కోట వేణు, మెరుగు రాకేష్ అనే యువకులు గత ఐదు సంవత్సరాలుగా క్రమం తప్పకుండా మట్టి వినాయకుడినే ప్రతిష్టించి, అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు. భక్తితో పాటు సామాజిక బాధ్యతను కలగలిపి ఐక్యమత్యంతో వీరు చేస్తున్న ఈ కృషి స్థానికంగా విశేష ఆదరణ పొందుతోంది.ప్రకృతి ప్రసాదించిన మట్టితో చేసిన విఘ్నేశ్వరుడిని పూజించడం వల్ల పర్యావరణానికి ఎటువంటి హాని కలగదని, శాస్త్రోక్తంగా కూడా మట్టి గణపతి పూజే శ్రేష్ఠమని గ్రామస్తులు కొనియాడుతున్నారు. ఈ ఐదుగురు యువకుల కృషిని ఆదర్శంగా తీసుకుని, మండలంలోని ప్రతి గ్రామంలోనూ మట్టి గణపతుల ప్రతిష్టకే ప్రాధాన్యం ఇవ్వాలని, రసాయన విగ్రహాలను స్వస్తి పలికి ప్రకృతిని కాపాడుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. పర్యావరణ పరిరక్షణకు పూనుకున్న ఈ యువకుల ఐక్యతను, వారి ఆలోచనా విధానాన్ని గ్రామ ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు అభినందిస్తున్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

పలు సమస్యలపై వినతులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

ప్రజావాణి ఫిర్యాదుల సంఖ్య : 57





జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ప్రజావాణి ద్వారా ప్రజల నుండి అందుతున్న ఫిర్యాదులు, వినతులపై సమగ్ర విచారణ జరిపి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూజిల్లా కేంద్రంతో పాటు వివిధ మండలాల నుండి ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమానికి వస్తున్నారని తెలిపారు. ప్రజల నుండి అందుతున్న ప్రతి ఫిర్యాదును అధికారులు బాధ్యతాయుతంగా తీసుకొని, సంబంధిత సమస్యపై సమగ్ర విచారణ జరిపి సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రజావాణి ద్వారా అందిన అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి, నిర్ణీత సమయంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం లేకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 57 ఫిర్యాదులు, వినతులు అందాయని, వాటిని సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి తగిన చర్యలు తీసుకొని పరిష్కరించాలని సూచించారు.ప్రజావాణి ద్వారా అందిన ప్రతి దరఖాస్తును అధికారులు ప్రాధాన్యతతో పరిశీలించి, సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టడంతో పాటు దరఖాస్తుదారులకు తగిన సమాచారం అందించాలని పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందే విధంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత, అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) బి. రాజ గౌడ్, డిఆర్ఓ కె. వై ప్రసాద్, జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు మరియు తదితరులు పాల్గొన్నారు.

వయో వృద్ధుల చట్టంపై అవగాహన సదస్సు

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త:
తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో వయో వృద్ధుల పోషణ, రక్షణ సంక్షేమ చట్టం పై జిల్లా, డివిజన్, మండలాల, గ్రామాల వివిధ సంఘాల ప్రతినిధులకు జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ అవగాహన కల్పించారు. సోమవారం టాస్క్ జిల్లా సమావేశ మందిరం లో జరిగిన ఈ సదస్సులో హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ 2016 లో రిటైర్డ్ రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారి పి. నర్సింహా రావు రాష్ట్ర అధ్యక్షులుగా అప్పటి ముఖ్య మంత్రి కే సీ ఆర్ చేతులమీదుగా ప్రారంభం అయిన తెలంగాణ అల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ 10 ఏళ్లుగా 33 జిల్లాల్లో నిరాధరణ గురైన వృద్ధ తల్లి దండ్రుల కేసుల పరిష్కారం కు కృషి చేస్తున్నామన్నారు. వచ్చే డిసెంబర్ 11 న దశాబ్ది ఉత్సవాలకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథి గా, ప్రత్యేక అతిథి గా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లు హాజరు కానున్నారని పేర్కొన్నారు. అనేక సందర్భా ల్లో వృద్ధ తల్లి దండ్రుల కొడుకులకు, కోడళ్ళకు కౌన్సిలింగ్ ఇస్తూ వారి కేసులు పరిష్కరిస్తున్నామన్నారు. వారు వినని పక్షం లో ఆర్డీఓలకు ఫిర్యాదులు చేయించి ఆసరాగా ఉంటున్నామన్నారు కలెక్టర్ యాస్మిన్ భాషా అనుమతితో రూ. 6 లక్షల వ్యయంతో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సహకారం తో నిర్మించుకున్న తమ కార్యాలయం ను అర్బన్ తహసీల్దార్ బలవంతంగా స్వాదీనం చేసుకున్న విషయం లో తమ ఫర్నిచర్ ఇంకా ఇవ్వకు పోవడం పై జిల్లా, డివిజన్ మండల, గ్రామాల సీనియర్ సిటిజెన్స్ సంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. తమ వృద్ధుల జనాభ యువత కంటే చాలా ఎక్కువుందని, రాష్ట్రములో వృద్ధుల



సమస్యల పరిష్కారం కోసం సీనియర్ సిటిజెన్స్ కమిషన్ ఏర్పాటుకు బొద్దింకల స్ప్రూతో తాబేలు ఉద్యమం చేపడుతామని వెల్లడించారు. ఈ సదస్సు లో రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. హన్మంత్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మాజీ మున్సిపల్ చైర్మన్ జీ ఆర్ దేశాయ్, జిల్లా కార్యదర్శి గౌరి శెట్టి విశ్వ నాతం, ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, పూసాల అశోక్ రావు, ఎం. డి. యాకూబ్,కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందం, మెట్ పల్లి అధ్యక్షులు వొజ్జల బుచ్చి రెడ్డి, ధర్మపురి అధ్యక్షులు కండ్ల గంగాధర్, రాయికల్ అధ్యక్షులు ఏనుగంటి రాములు, జగిత్యాల పట్టణ అధ్యక్షులు మానాల కిషన్, మహిళా కార్యదర్శులు రాధ, కరుణ, విజయలక్ష్మి, మహిళా జేఏసీ జిల్లా అధ్యక్షురాలు జలజ, యువజన సంఘాల జేఏ సీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు దొనూరి భూమా చారి తదితరులు పాల్గొన్నారు.

అక్టోబర్ 25 లోపు పూర్తి చేయాలి

ఎస్ఐఆర్‌లో అనామలీస్, నో మ్యాపింగ్ ఓటర్లకు నోటీసులు అందించి పకడ్బందీగా విచారణ చేపట్టాలి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి

ప్రతి ఓటరుకు నోటీసు అందేలా చర్యలు తీసుకోవాలి

విచారణ ప్రక్రియను పారదర్శకంగా,నిబంధనల ప్రకారం నిర్వహించాలి..

జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి





జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో అనామలీస్, నో మ్యాపింగ్ కేటగిరీలో గుర్తించిన ప్రతి ఓటరుకు నోటీసులు అందించి, వారితో పకడ్బందీగా విచారణ నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు.సోమవారం హైదరాబాద్ నుంచి ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనామలీస్, నో మ్యాపింగ్ ఓటర్లకు నోటీసుల జారీ, పంపిణీ, విచారణ ప్రక్రియపై జిల్లాల వారీగా సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ మరియు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఫారమ్ 6, 7 మరియు 8ల పరిష్కారాన్ని చివరి నిమిషం వరకు వాయిదా వేయకుండా తొందరగా పరిష్కరించాలని ఆదేశించారు. అక్టోబర్ 25 లోపు అన్ని పనులు పూర్తి చేసుకోవాలని ఆఖరి 10 రోజులు చివరి క్షణం సవరణల కొరకు కేటాయించాలని కోరారు.వరము 6 తో డిక్లరేషన్ ఫారం తప్పకుండా ఇవ్వడం తప్పనిసరి అని మరియు నోటీస్ లు బి ఎల్ ఓ లు మాత్రమే పంపిణీ చెయ్యాలని బి ఎల్ ఎ లని పంపిణీలో పాల్గొననివ్వద్దు అని ఆదేశించారు. వయో వృద్ధులకు, అంగ వైకల్యం కలవారు మరియు విదేశాల్లో లో ఉన్న వారి తరపున వారీ కుటుంబ సభ్యులు హియరింగ్ కి హాజరయ్యి సంబంధిత డాక్యుమెంట్స్ ఇవ్వగలరని తెలిజేశారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్,

జిల్లా ఎన్నికల అధికారి బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ, జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఫారం6, ఫారం7, ఫారం8 దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎస్ఐఆర్-2026 ప్రక్రియలో నిర్దేశించిన లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలని సూచించారు.బీఎల్ఓ స్థాయిలో ఐదు రోజులకు మించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ప్రత్యేకంగా పరిశీలించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నోటీసుల జారీ, విచారణ, దరఖాస్తుల పరిష్కారం వంటి ప్రతి ప్రక్రియను ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించాలని తెలిపారు.అక్టోబర్ 25 గడువును దృష్టిలో ఉంచుకుని ముందస్తు కార్యాచరణతో పనిచేయాలని, చివరి దశలో పనులు పేరుకుపోకుండా ప్రతిరోజూ పురోగతిని సమీక్షించాలని కలెక్టర్ సూచించారు. ఎస్ఐఆర్-2026 ప్రక్రియను పారదర్శకంగా, పకడ్బందీగా పూర్తి చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ రెవెన్యూ బి.ఎస్ .లత, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్ లు, ఎన్నికల అధికారులు, సంబంధిత ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గణపతి మండపాల్లో బీజేపీ ఇన్‌చార్జ్ శ్రావణి ప్రత్యేక పూజలు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని జగిత్యాల నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ డాక్టర్ బోగ శ్రావణి వివిధ గ్రామాల్లోని గణేష్ మండపాలను దర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జగిత్యాల రూరల్ మండల పరిధిలోని తాటిపెల్లి,తిమ్మాపూర్ గ్రామలతో పాటు జగిత్యాల అర్బన్ పరిధిలోని ధరూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించిన ఆమె,స్వామివారికి ధూపదీప నైవేద్యాలు సమర్పించి శ్రద్ధాభక్తులతో ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆమె ఆకాంక్షించారు.ఈ పూజా కార్యక్రమాల్లో స్థానిక గ్రామ నాయకులు,ప్రజాప్రతినిధులు,బీజేపీముఖ్య నేతలు, కార్యకర్తలు, యూత్ సభ్యులు గ్రామస్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

75 ఏళ్లుగా పద్మశాలి గణనాథుడి ఉత్సవాలు

ఉత్తర తెలంగాణలో గణపతి ఉత్సవాలకు జగిత్యాలే తొలి వేదిక: మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: జగిత్యాల పట్టణంలోని 49వ వార్డులో పద్మశాలి సమాజం ఆధ్వర్యంలో పద్మశాలి గణనాథుడి నవరాత్రి ఉత్సవాలు 75 సంవత్సరాలుగా కొనసాగుతున్నాయని మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆమె గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ, 49వ వార్డులో పద్మశాలి కుటుంబాలు కలిసి గత 75 సంవత్సరాలుగా మూడు తరాలుగా గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూ వస్తున్నారని తెలిపారు. తరతరాలుగా పద్మశాలి సమాజం ఈ సంప్రదాయాన్ని కొనసాగించడం అభినందనీయమన్నారు.ఉత్తర తెలంగాణలో గణపతి నవరాత్రి ఉత్సవాలకు జగిత్యాలలోనే తొలిసారిగా శ్రీకారం చుట్టిన ఘనత ఉందన్నారు. పద్మశాలి సమాజం ఆధ్వర్యంలో గణనాథుడిని ప్రతిష్ఠించి ప్రతి సంవత్సరం ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ఉత్సవాలను నిర్వహించడం ప్రశంసనీయమన్నారు.75 ఏళ్లుగా మూడు తరాలుగా కొనసాగుతున్న పద్మశాలి గణనాథుడి ఉత్సవాలు జగిత్యాల ఆధ్యాత్మిక, సాంస్కృతిక సంప్రదాయానికి ప్రతీకగా నిలుస్తున్నాయని జ్యోతి లక్ష్మణ్ పేర్కొన్నారు. గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ పిప్పరి అనిత శ్రీనివాస్, మాజీ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు గంగాధర్ , మరియు కార్యవర్గ సభ్యులు కాలనీవాసులు మహిళలు అధిక పాల్గొన్నారు.

గ్రీవెన్స్ డే సందర్భంగా ప్రజా ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 12 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

నా సొంత భూమిలో గద్దె నిర్మిస్తున్న సర్పంచ్ చెవులమద్ది శ్రీనివాస్ పై చర్యలు తీసుకోవాలి

ప్రజావాణి , గ్రీవెన్స్ "డే" లో ఫిర్యాదు చేసిన బాధితుడు మారంపల్లి నారాయణ

జగిత్యాల టౌన్, ప్రభాత వార్త.. జగిత్యాల జిల్లా మల్యాల మండలం నూకపల్లి గ్రామానికి చెందిన మారంపల్లి నారాయణ మీడియా ముందు తన సమస్యను వెల్లడిస్తూ తన సొంత పట్టా భూమి సర్వే నంబర్ 463 లో 30 గుంటల భూమి కలదు. ఇదే గ్రామానికి చెందిన స్థానిక సర్పంచ్ చెవులమద్ది శ్రీనివాస్ కొందరు వ్యక్తులను తనతో వెంబడి వేసుకొని వచ్చి నా సొంత భూమిలో గద్దె నిర్మాణం చేపడుతున్నాడు. ఇదే అంశంపై పలుమార్లు ప్రజావాణి గ్రీవెన్స్ డె లో కూడా ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా సంయుక్త కలెక్టర్ ఇదే అంశంపై ఎస్సీకి పిర్యాదును ఎండార్స్ చేశారని అనంతరం సంబంధిత పోలీస్ స్టేషన్లో కలువని చెప్పారని తెలిపారు. అయితే పోలీసులను తహసీల్దార్ కార్యాలయం మండల పరిషత్ కూడ కలసి వివరాలు తెలిపినానని పేర్కొన్నారు. సర్పంచ్ చెవులమద్ది శ్రీనివాస్ మల్యాల తహసిల్దార్ ను పోలీస్ స్టేషన్లో పోలీసులను మండల పంచాయతీ కార్యాలయంలో ఎంపీడీఓ ను నేను చొప్పదండి ఎమ్మెల్యే మెడిపల్లి సత్యం మనిషిని అని నాకు మీరూ చెప్పినట్టు వినకపోతే అధికారులను ట్రాన్స్ఫర్ చేపిస్తానని బెదిరింపులకు గురి చేస్తున్నాడని ఫిర్యాదులో కూడ వెల్లడించడం జరిగిందని అన్నారు. ఇంత వరకు అధికారుల నుండి ఎలాంటి స్పందన గాని న్యాయం గాని జరగలేదని బాధితుడు వాపోయాడు. గత రెండు రోజుల క్రితం నా యొక్క సొంత భూమిలో స్థానిక సర్పంచ్ గద్దె నిర్మించడానికి పనులు మొదలు పెట్టాడు. సర్పంచి పదవిని అడ్డుపెట్టుకొని నేను చొప్పదండి ఎమ్మెల్యే మనిషినని వాస్తవానికి చెవులమద్ది శ్రీనివాస్ చేసే ఆగడాలు బెదిరింపులు మోసాలు మాత్రం చొప్పదండి ఎమ్మెల్యే సత్యంకి తెలవదని బాధితుడు ఎమ్మెల్యేకు సూచించారు. సర్పంచ్ చెవులమద్ది శ్రీనివాస్ పై చట్టపరమైన చర్యలు తీసుకొని నా యొక్క సొంత భూమిలో నిర్మిస్తున్న గద్దెను ఆపాగలరని జిల్లా అధికారులను మండల అధికారులను కోరుతున్నానని తెలిపారు. నూకపల్లి గ్రామ సర్పంచ్ చెవుల మధ్య శ్రీనివాస్ నుండి నాకు ప్రాణభయం ఉందని నాకు ఏదైనా ప్రాణహాని జరుగుతే దానికి పూర్తి బాధ్యత శ్రీనివాస్ దే అని అధికారులకు విన్నవించుకుంటున్నానని తెలిపారు. అతని నుండి నాకు రక్షణ కల్పించగలరని జిల్లా అధికారులకు జిల్లా ఎస్పీకి గ్రీవెన్స్ డే లో పిర్యాదు చేశారు.

గణనాథులను దర్శించుకున్న చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త..



వినాయక నవరాత్రుల సందర్భంగా జగిత్యాల పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో వివిధ రూపాల్లో కొలువుదీరిన గణనాథులను మున్సిపల్ చైర్‌పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఇట్టి కార్యక్రమములలో కౌన్సిలర్ బొలుసాని శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యులు వీరభత్తిని పద్మజ శ్రీనివాస్, మాజీ చైర్మన్ గోలి శ్రీనివాస్, ఉత్సవ నిర్వాహకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

పీఎంశ్రీ బాలికల పాఠశాలలో లీడ్ ఇండియా ఆధ్వర్యంలో శిక్షణ

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల పట్టణంలోని స్థానిక పీఎంశ్రీ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో లీడ్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు ఒకరోజు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ చందు,లీడ్ ఇండియా స్టేట్ ట్రైనింగ్ మేనేజర్ తాడూరి శ్రీనివాస్ ఆచార్య పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో మెంటరింగ్,కెరీర్ గైడెన్స్ అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ సైకాలజిస్ట్ గాలిపల్లి నాగేశ్వర్ విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌తో పాటు మానసిక శక్తులు,లక్ష్యసాధనపై దిశా నిర్దేశం చేశారు. అనంతరం తాడూరి శ్రీనివాస్ ఆచార్య మాట్లాడుతూ జీవిత లక్ష్యాలు,మానసిక అభివృద్ధి,మానవీయ విలువలు,చదివేరాసే విధానాలు,పరీక్షల్లో మంచి మార్కులు సాధించే మెలకువలు,జీవిత నైపుణ్యాలు, తల్లిదండ్రులు, గురువుల పట్ల గౌరవ మర్యాదల గురించి వివరించారు.మరో వక్త వేలంగణి మాట్లాడుతూ నేటి సమాజంలో ఎలా మసలుకోవాలి,సోషల్ మీడియా వినియోగం పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ఈ శిక్షణలో శిక్షకులు చిరంజీవి పాల్గొన్నారు.ఈ సందర్భంగా హెచ్ఎం షేక్ చందు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో విద్యా, నైపుణ్యాభివృద్ధితో పాటు మానవీయ విలువలు పెంపొందడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో భాగంగా విద్యార్థినుల చేత వారి తల్లిదండ్రులకు పాదపూజ చేయించడం ఎంతో గొప్ప విషయమని పేర్కొన్నారు.ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ రజిత మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యసాధనకు పట్టుదలను,సమాజంలో నడుచుకోవాల్సిన తీరును నేర్చుకున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దేవయ్య, జయశ్రీ,రజాక్ తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

50 ఏళ్లుగా వైభవంగా వినాయక ఉత్సవాలు..

ప్రత్యేక పూజల్లో చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్

జగిత్యాల టౌన్,,ప్రభాత వార్త.: పట్టణంలోని బీట్ బజార్‌లో మున్నూరుకాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 50 సంవత్సరాలుగా కొనసాగుతున్న వినాయక ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా మున్సిపల్ చైర్‌పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ పాల్గొని గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా అన్నం వడ్డించారు.50 ఏళ్లుగా సంప్రదాయబద్ధంగా వినాయక ఉత్సవాలను నిర్వహిస్తూ వస్తున్న మున్నూరుకాపు సంక్షేమ సంఘం సభ్యులను ఈ సందర్భంగా చైర్‌పర్సన్ అభినందించారు. భక్తి కార్యక్రమాలతో పాటు అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు.

వీరాపూర్ 4, 6వ వార్డుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు గ్రామస్థుల వినతి...

రాయికల్ ప్రభాతవార్త: రాయికల్ మండలం వీరాపూర్ గ్రామంలోని 4వ, 6వ వార్డుల్లో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆయా వార్డుల గ్రామస్థులు సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రాలు సమర్పించారు. 4వ వార్డులో సుమారు 45 మంది ఓటర్లు నివసిస్తున్న ప్రాంతంలో గత 15 సంవత్సరాలుగా పలు మౌలిక వసతుల సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని గ్రామస్థులు తెలిపారు. ముఖ్యంగా సోమ ధర్మయ్య ఇంటి నుంచి జవ్వాజి శ్రీనివాస్ ఇంటి వరకు సీసీ రోడ్డు నిర్మించడంతో పాటు డ్రైనేజీ సౌకర్యం కల్పించాలని కోరారు. వర్షాకాలంలో డ్రైనేజీ లేక నీరు ఇళ్ల పరిసరాల్లో నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా 6వ వార్డులోని ఆరోవాడ మహేంద్ర నగర్ కాలనీలో మట్టి రోడ్డును సీసీ రోడ్డుగా అభివృద్ధి చేయాలని, విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడంతో పాటు డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని కోరారు. ప్రధాన రహదారి నుంచి కాలనీలోని ఇళ్ల వరకు సరైన డ్రైనేజీ లేక వర్షపు నీరు, మురుగునీరు నిలిచిపోతున్నాయని తెలిపారు. రెండు వార్డుల్లోని సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ సౌకర్యం వంటి మౌలిక వసతుల పనులను త్వరితగతిన చేపట్టేలా సంబంధిత అధికారులను ఆదేశించాలని గ్రామస్థులు జిల్లా కలెక్టర్‌ను కోరారు. కార్యక్రమంలో జవ్వాజి శ్రీనివాస్ గౌడ్, కనికరపు స్వామి, నీలి మల్లయ్య, సోమ రాములు, సోమ బుచ్చన్న, సోమ వరలక్ష్మి, సోమ రాజు, సోమ నవ్య తదితరులు పాల్గొన్నారు.



ఆకట్టుకున్న ఇరుముడి" సినిమా ప్రదర్శన

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: జగిత్యాల మండలం రూరల్ నర్సింగాపూర్ గ్రామంలో టీం ప్లై యూత్ ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద నిర్వహించిన ఇరుముడి" సినిమా ప్రదర్శన అత్యంత కోలాహలంగా కొనసాగింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కుక్కునూరి వంశీ హాజరై ప్రదర్శనను వీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ,గ్రామంలో యువత ఇలాంటి సాంస్కృతిక, వినోదాత్మక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు.ఈ ప్రదర్శనను తిలకించేందుకు గ్రామ పెద్దలు, మహిళలు,యువకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆసక్తిగా వీక్షించారు.గ్రామంలో పండుగ వాతావరణం ప్రతిబింబించేలా సాగిన ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసిన గ్రామ ప్రజలకు, సహకరించిన యువతకు టీం ప్లై యూత్ నిర్వాహకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఆనందోత్సవాల్లో.. ఆందోళన కలిగిస్తున్న డీజేలు

పెద్ద శబ్దాలతో గుండెపోటు ముప్పు
తల్లిదండ్రులకు మిగులుతుమ్న గుండెకోత

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

వినాయక నిమజ్జన వేడుకల్లో డీజే సౌండ్ వినియోగంపై నియంత్రణ అవసరమని మండల ప్రజలు కోరుతున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో వినాయక నిమజ్జనం సందర్భంగా నిర్వాహకులు డీజే బాక్సులు ఏర్పాటు చేస్తున్నారు. పెద్దపెద్ద శబ్దాలతో డీజేలు మోగిస్తూ గ్రామాల్లో ఊరేగింపులు నిర్వహిస్తున్నారు. అనంతరం అందుబాటులో ఉన్న చెరువులు, కుంటల్లో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేస్తున్నారు. అయితే డీజే శబ్దాలు వృద్ధులు, చిన్నారులు, యువతతో పాటు అనారోగ్యంతో ఉన్న వారికి తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారిపై అధిక శబ్దం ప్రభావం చూపే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వేడుకలు ఆనందంగా జరుపుకోవాలే తప్ప ఇతరులకు ఇబ్బందులు కలిగించేలా పెద్ద శబ్దాలు చేయడం సరికాదని ప్రజలు అంటున్నారు. వినాయక నిమజ్జన వేడుకల్లో డీజేలకు బదులుగా పరిమిత శబ్దంతో సంప్రదాయ పద్ధతుల్లో ఊరేగింపులు నిర్వహించాలని కోరుతున్నారు. వేడుకల పేరుతో ఎవరి ఇంట్లోనూ గుండెకోత మిగలకుండా నిర్వాహకులు బాధ్యతగా వ్యవహరించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

దివ్యాంగుడికి దిక్కెవరుడిగ్రీ పూర్తిచేసి ఉద్యోగం కోసం ఎదురుచూపు

ఉపాధి కోసం ప్రజావాణి లో కలెక్టర్ కు మొర పెట్టుకున్న రాజు

ముస్తాబాద్ ప్రభాతవార్త



జీవనభృతి కోసం తిరగని చోటు లేదు, మంత్రులను కలిసిన కనికరం చూపడం లేదు, అధికారుల చుట్టూ తిరిగిన ఫలితం లేదంటూ ఏదైనా ఉద్యోగం కల్పించాలని సోమవారం నిర్వహించిన ప్రజావాణి లో కలెక్టర్ కు మొరపెట్టున్నాడు. ముస్తాబాద్ మండలం గూడూరు గ్రామానికి చెందిన మినుప రాజు తన తండ్రి ఇటీవలే మృతి చెందడం తో ఇంటి పెద్దదిక్కు కోల్పోయిన రాజు ఆర్థిక భారం తో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుం టున్నాడు. అమ్మకు ఆరోగ్యం సహకరించక పోవడంతో కుటుంబ పోషణ భారం తనపై పడుతుందని, తన సొంత చేతుల మీదుగా తల్లిని పోషించుకోవాలని ఏదైనా ప్రైవేట్ ఉద్యోగం కల్పించాలని అధికారులను వేడుకుంటున్నాడు. దివ్యాంగుడిగా ఉన్న నన్ను చూసి ఎవ్వరు కనికరించడం లేదని రోదిస్తున్నాడు. ఏదైనా ప్రైవేట్ ఉద్యోగం కల్పించి కుటుంబ పోషణ కు సహకరించి మా కుటుంబాన్ని ఆదుకోవాలని మీనుప రాజు ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ కు వినతి పత్రం అందజేశాడు.

నామాపూర్ మోడల్ స్కూల్ లో విద్యార్థులకు ప్రాక్టికల్ రోబోటిక్స్

ముస్తాబాద్ ప్రభాతవార్త

ముస్తాబాద్ మండలం నామపూర్ తెలంగాణ మోడల్ స్కూల్ లో పిఎం శ్రీ సోహం అకాడమీ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్‌కు చెందిన రోబోటిక్స్ ఇన్ అకాడెమిక్స్ ఆర్ఐఎ ఆధ్వర్యంలో, పరివర్తన్ హీడీఎఫ్ సి బ్యాంక్ సహకారంతో ఒకరోజు ప్రాక్టికల్ రోబోటిక్స్ వర్క్‌షాప్ విజయవంతంగా నిర్వహించారు. ఈ వర్క్‌షాప్ ద్వారా పాఠశాలలో తొలిసారిగా రోబోటిక్స్ క్లబ్ ఏర్పాటు చేసి విద్యార్థులకు ప్రాక్టికల్ రోబోటిక్స్ విద్యను పరిచయం చేశారు. ఈ శిక్షణా కార్యక్రమంలో మొత్తం 66 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు రోబోటిక్స్ యొక్క ప్రాథమిక అంశాలు, ఎలక్ట్రానిక్స్, సెన్సార్లు, మోటార్లు, సర్క్యూట్ బిల్డింగ్, రోబోటిక్ పార్ట్స్ వినియోగం వంటి అంశాలపై ప్రత్యక్ష శిక్షణ అందించారు. ఇప్పటికే తెలంగాణలోని 33 జిల్లాలకు చేరుకుని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రాక్టికల్ రోబోటిక్స్ విద్యను అందిస్తోంది. అకాడమీ ఆధ్వర్యంలో సోహం లీడర్‌షిప్ ప్రోగ్రామ్ ఎస్ ఎల్ఎఫ్, సోహం యోగా, సోహం వంటి కార్యక్రమాలు కూడ కొనసాగుతున్నాయని. ప్రిన్సిపాల్ కొండల్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమములో అటల్ ల్యాబ్ ఇంచార్జి విజయలక్ష్మి, డాక్టర్ శ్రీనివాస చారి ఉపాధ్యాయ బృందం ట్రైనర్ అరవింద్, జేఎన్ టీయూ సిరిసిల్ల విద్యార్థులు పాల్గొన్నారు.

డీజేలు పెడితే కఠిన చర్యలు: ఎస్పీ మహేష్ బి. గితే

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:

గణేష్ ఉత్సవాలను జిల్లా ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, నిమజ్జన శోభాయాత్రలో ఎట్టిపరిస్థితుల్లోనూ డీజేలకు అనుమతి లేదని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే స్పష్టం చేశారు. సోమవారం సిరిసిల్ల పట్టణంలోని పలు గణపతి మండపాలను ఆయన సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండపాల వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలించి నిర్వాహకులతో మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా దాదాపు 2,200 మండపాలు ఏర్పాటయ్యాయని, ప్రతి ఒక్కరూ పోలీసు శాఖ సూచించిన నియమ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించి డీజేలు ఉపయోగిస్తే డీజే యజమానులతో పాటు మండప నిర్వాహకులపై కూడా చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. నిర్వాహకులు సమన్వయంతో వ్యవహరించి, నిర్దేశిత సమయంలోగా నిమజ్జన ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు. ఎస్పీ వెంట పట్టణ సీఐ శ్రీనివాస్, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి



కలెక్టర్ గరిమ అగ్రవాల్
జిల్లావ్యాప్తంగా 'ప్రజావాణి'కి 249 దరఖాస్తులు

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:

'ప్రజావాణి'లో ప్రజలు అందించే సమస్యల అర్జీలకు ప్రాధాన్యమిచ్చి, వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఆమె అర్జీదారుల నుంచి నేరుగా దరఖాస్తులు స్వీకరించారు. సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించి బాధితులకు ఊరట కల్పించాలని స్పష్టం చేశారు. కలెక్టరేట్‌లోని ఐడీవోసీలో 172 దరఖాస్తులు రాగా, వాటిని సంబంధిత శాఖల అధికారులకు బదిలీ చేశారు. డివిజన్ స్థాయిలో సిరిసిల్ల ఆర్డీవో కార్యాలయంలో 8, వేములవాడలో 10 అర్జీలు అందాయి. జిల్లాలోని 12 మండలాల ఎంపీడీవో కార్యాలయాల్లో నిర్వహించిన ప్రజావాణికి 59 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. వీటిలో అత్యధికంగా ముస్తాబాద్‌లో 16, వేములవాడ రూరల్‌లో 11 వచ్చాయి. ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి సుదూర ప్రాంతాల నుంచి కలెక్టరేట్‌కు రావాల్సిన అవసరం లేకుండా డివిజన్, మండల స్థాయి ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అన్ని స్థాయిల్లో దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఆర్వో జయశ్రీ, జడ్పీ సీఈవో వెంకట మాధవరావు, ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

అంకుసాపూర్‌లో ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ లావాదేవీలపై అవగాహన

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త



తంగళ్ళపల్లి మండలం అంకుసాపూర్ గ్రామంలో కెడి సిసి బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత డిజిటల్ లావాదేవీలపై కళాకారులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిజిటల్ లావాదేవీలు, బ్యాంకింగ్ పథకాల పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ ఆలీ, ఫీల్డ్ ఆఫీసర్ నాగరాజు, సర్పంచ్ అంచ శ్రీనివాసరెడ్డి, వార్డు సభ్యులు సోవణపల్లి బాలయ్య, రేగుల రాజు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుర్మ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

బాపూజీ ఆశయాలను కొనసాగించాలి

మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ
ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి

సిరిసిల్ల అర్బన్ ప్రభాతవార్త



తెలంగాణ విముక్తి, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జీవితాంతం పరితపించిన మహనీయుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి కొనియాడారు. పట్టణంలోని బాపూజీ చౌరస్తాలో సోమవారం ఆయన వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. స్వాతంత్ర్యోద్యమంతో పాటు నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా సాగిన సాయుధ పోరాటంలో బాపూజీ వీరోచిత పాత్ర పోషించారన్నారు. ప్రత్యేక తెలంగాణ ఆకాంక్ష కోసం ఉమ్మడి రాష్ట్రంలో మంత్రి పదవినే తృణప్రాయంగా త్యజించిన నిఖార్సయిన నాయకుడని గుర్తుచేశారు. మలిదశ ఉద్యమంలో కేసీఆర్‌కు మార్గదర్శిగా నిలిచి అమూల్యమైన సూచనలు అందించారన్నారు. అఖిల భారత పద్మశాలి సంఘం ఏర్పాటు చేసి, చేనేతలు, పద్మశాలీల ఐక్యతకు విశేష కృషి చేశారని తెలిపారు. ఆయన చూపిన బాటలో నడవడమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ నెల 27న నిర్వహించే బాపూజీ జయంతి వేడుకలను పెద్దఎత్తున విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఖాదీర్ పాషా, వైస్ చైర్మన్ దార్ల సందీప్, కౌన్సిలర్లు, పద్మశాలి సంఘం అధ్యక్షుడు దూడం శంకర్, యువజన సంఘం అధ్యక్షుడు సబ్బని హరీష్, వివిధ అసోసియేషన్ల ప్రతినిధులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

రెడ్డి జాగృతి సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడిగా సోమిరెడ్డి ప్రవీణ్ రెడ్డి నియామకం

తంగళ్ళపల్లి ప్రభాతవార్త

రెడ్డి జాగృతి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడిగా తంగళ్లపల్లి మండలం చిన్న లింగాపూర్ గ్రామానికి చెందిన సోమిరెడ్డి ప్రవీణ్ రెడ్డి నియమితులయ్యారు. హైదరాబాద్ లో జరిగిన రెడ్డి జాగృతి రాష్ట్ర స్థాయి సమావేశంలో ఈ నియామకం చేపట్టారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు బూతెంగారి మాధవరెడ్డి, వ్యవస్థాపక సభ్యులు నీరుడి దయాకర్ రెడ్డి, జాతీయ అధ్యక్షులు ఎడ్ల ఉప్పల్ రెడ్డి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పోరెడ్డి కవితా రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ రెడ్డి జాగృతి లక్ష్యాలను ముందుకు తీసుకెళ్తానని, నిరుపేద రెడ్డిలకు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు, రెడ్డి కార్పొరేషన్ కోసం కృషి చేస్తానని అన్నారు. తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఎండపల్లి ఎంపీపీ కార్యాలయంలో

ప్రజావాణి కార్యక్రమం

ఎండపల్లి ప్రభాతవా

ఎండపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.ఎంపీడీఓ డి. కృపాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజల నుండి 6 ఫిర్యాదులు స్వీకరించారు. అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ఎంపీడీఓ డి. కృపాకర్, తహశీల్దార్ సిహెచ్. సాయికుమార్,ఎంఏఓ కె. మహేష్,వీఏఎస్ డాక్టర్ మనోజ్ కుమార్,ఎంఈఓ బి. కిషోర్ కుమార్,పీహెచ్సీ వైద్యాధికారి ఎస్. శ్రీనివాస్,సీడీపీఓ ఎం. ఆండాలుఎస్సీ సంక్షేమ శాఖ ఎండి. అప్సర్,హౌసింగ్ ఏఈ ఎస్. గౌతమి,ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఇ. నరేష్,టీజీ



ఎన్పీడీసీఎల్ ఏఈ బి. సమ్మయ్య, పోలీస్ శాఖ ఎం. రత్నకుమార్,మిషన్ భగీరథ జి. భూమయ్య, శాఖల వారు పాల్గొన్నారు.ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా ఎంపీడీఓ కృపాకర్ తెలిపారు.

ఆల్ ఇండియా రేడియోలో నందగిరి

ఒగ్గుకథ కళాకారుల ప్రతిభ

నీలమ్మ గర్జన ఒగ్గుకథ ప్రదర్శ

పెగడపల్లి, ప్రభాతవార్త:

పెగడపల్లి మండలం నందగిరి గ్రామానికి చెందిన శ్రీ మల్లికార్జున ఒగ్గు కళాకారుల ఒగ్గుకథ కళాబృందం ఆదివారం సాయంత్రం హైదరాబాద్‌లోని ఆల్ ఇండియా రేడియో కేంద్రంలో నీలమ్మ గర్జన ఒగ్గుకథను చెప్పారు. సింగారపు ఓదయ్య బృందం ఆధ్వర్యంలో కళాకారులు తమదైన శైలిలో ఒగ్గుకథను ప్రదర్శించి శ్రోతలను ఆకట్టుకున్నారు.తెలంగాణకు చెందిన జానపద కళల్లో ప్రత్యేకమైన ఒగ్గుకథకు ఆల్ ఇండియా రేడియో వేదికగా ప్రదర్శన ఇచ్చే అవకాశం లభించడం పట్ల కళాకారులు



ఆనందం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో తరతరాలుగా కొనసాగుతున్న ఒగ్గుకథ కళను భావితరాలకు అందించేందుకు ఇలాంటి ప్రదర్శనలు దోహదపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సహాయకులుగా సింగారపు రాజ్‌కుమార్, జక్కుల రాములు, డోలు కళాకారుడిగా సింగారపు భూములు, తాళం కళాకారుడిగా బల్కం సూర్య వ్యవహరించారు. నందగిరి గ్రామ కళాకారులు ఆల్ ఇండియా రేడియోలో ప్రదర్శన ఇవ్వడంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

విద్యార్థినికి ఉపాధ్యాయుడి అండ

ధర్మపురి, ప్రభాతవార్త:

పేదరికం ఉన్నత చదువులకు అడ్డుకాకూడదని భావించిన ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు చొరవ తీసుకుని వైద్య విద్యార్థినికి అండగా నిలిచారు. ధర్మపురికి చెందిన ఉప్పుల శ్రీనిధి ఖమ్మంలోని మమత మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించింది.కాగా స్వర్ణకార వృత్తి చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న విద్యార్థిని తండ్రి శ్రీనివాస్‌కు ఏటా సుమారు రూ.3 లక్షల ఫీజు భరించడం భారంగా మారింది.విద్యార్థిని పరిస్థితిని గుర్తించిన స్థానిక ప్రభుత్వ ఉపాధ్యాయుడు, స్టూడెంట్ అడాప్షన్ ప్రోగ్రామ్ కన్వీనర్ డా.గొల్లపల్లి గణేష్ స్పందించి వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా సదరు విద్యార్థినికి సాయం అందించాలని దాతలను కోరాడు. అందుకు స్పందించిన పలువురు దాతలు రూ.1.25



లక్షలు విరాళాలు సమకూర్చారు.వాటిని స్థానిక వైద్యుడు ఇందారపు రామకృష్ణ చేతుల మీదుగా ఇట్టి విరాళాలను విద్యార్థినికి అందజేశారు. ఈ సందర్భంగా దాతలకు విద్యార్థిని కుటుంబం పక్షాన గణేశ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక స్వచ్ఛంద సభ్యులు రంగు లక్ష్మీ నరహరి,జగదీష్ తదితరులు

చలో హైదరాబాద్ ను విజయ వంతం చేయండి

వార్డు సభ్యుల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల సాంబయ్య గౌడ్

బోయిన్ పల్లి ప్రభాత వార్త

తెలంగాణ రాష్ట్ర వార్డు సభ్యుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే హలో వార్డు మెంబెర్స్ చలో హైదరాబాద్ ఇందిరా పార్క్ సెప్టెంబర్ 29 ధర్నా జయప్రదం చేయాలని కోరారు.వార్డు సభ్యులకు 3000 వేల గౌరవ వేతనం ఇవ్వాలని, హెల్త్ ఇన్సూరెన్స్,ఎవరైనా చనిపోతే 10 లక్షలు పరి హారం



ఇవ్వాలని,వార్డు వ రిధిలో శిలాపలకాలలో పేరు చేర్చాలని,వార్డు సభ్యులకు సంక్షేమ నిధిని ఏర్పాటు చేయాలని కోరుతూ నిర్వహించనున్నట్లు విజయ వంతం చేయాలని అందరూ పాల్గొనాలని కోరారు.

పోషక ఆహారాన్ని తీసుకోవాలి

కోనరావుపేటరూరల్,ప్రభాత వార్త

చిన్నారులకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలని సర్పంచ్ మల్యాల స్వామిదాస్ అన్నారు. కనగర్తి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ మాసం కార్యక్రమాన్ని అంగన్‌వాడీ టీచర్ మధుర నిర్వహించగా హాజరై మాట్లాడారు. చిన్నారుల పరిశుభ్రత, ఆరోగ్యం, ఆలవాట్లపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అలాగే శివంగాళపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ అభియాన్ నిర్వహించారు. ఇక్కడ సర్పంచ్ అంబటి చైతన్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గంగలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్ రేణుక తదితరులు ఉన్నారు.



పర్యావరణ పరిరక్షణలో మెగా యూత్ ఆదర్శం

జిల్లాస్థాయి అవార్డుకు ఎంపిక హర్షం వ్యక్తం చేసిన యూత్ సభ్యులు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త

:ప్రకృతిని ప్రేమించడం తోపాటు పర్యావరణాన్ని పరిరక్షి ద్దామనే నినాదంతో భావితరాల భవిష్యత్తుకై అడుగులు వేస్తూ, పర్యావరణ హిత గణేష్ ఉత్సవాల నిర్వహణలో కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామానికి చెందిన ఖిఖిమెగా యూత్‌ఖిఖి ఆదర్శంగా నిలిచింది.గత 15 ఏళ్లుగా నిజామాబాద్ గ్రామంలో మట్టి వినాయక విగ్రహాలనే ప్రతిష్ఠిస్తూ, పర్యావరణంపై విశేష అవగాహన కల్పిస్తున్నందుకు మెగా యూత్ కమిటీ రాజన్న సిరిసిల్ల జిల్లా స్థాయి పర్యావరణ పరిరక్షణ అవార్డు - 2026 కు ఎంపికైంది.ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర స్వర్ణ నంది అవార్డు గ్రహీత , నేషనల్ యూత్ ఐకాన్ ప్రకృతి పర్యావరణ ప్రేమికుడు డాక్టర్ ప్రకృతి ప్రకాష్ సౌజన్యంతో.. జిల్లా స్థాయిలో అందించే ప్రశంసా పత్రం !! అవార్డును మెగా యూత్ ప్రతినిధులు వారం రోజుల్లో జిల్లా ప్రముఖుల చేత జిల్లా కేంద్రంలో అందుకోనున్నారు.గత పదిహేనేళ్లుగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు దూరంగా ఉంటూ, పర్యావరణానికి హాని కలగకుండా మట్టి ప్రతిమలనే నిలిపి పూజలు నిర్వహిస్తున్న మెగా యూత్ సభ్యుల కృషిని ఈ సందర్భంగా పలువురు కొనియాడారు. మెగా యూత్ సభ్యులు మాట్లాడుతూ..ఈ గుర్తింపు మా బాధ్యతను మరింత పెంచిందని,రాబోయే రోజుల్లో పర్యావరణ పరిరక్షణ కోసం, గ్రామంలోని ప్రజలందరినీ భాగస్వాములను చేస్తూ మరిన్ని చైతన్య కార్యక్రమాలు చేపడతామన్నారు. గ్రామానికి మంచి పేరు తెచ్చిన మెగా యూత్ సభ్యులను గ్రామ ప్రజలు, నాయకులు అభినందించారు.

బూరుగు పల్లి వినాయక చవితి మండపం వద్ద కుంకుమ పూబోయిన్ పల్లి ప్రభాత వాబ్యోయిన్ పల్లి మండలం లోని బూరుగు పల్లి గ్రామంలో వినాయక మండపం వద్ద భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజ దీపారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

యువజన సంఘాల జిల్లా అధ్యక్షులు అమిరి శెట్టి భూమిరెడ్డి

బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయిన్ పల్లి మండలం లో యువజన సంఘాల జిల్లా అధ్యక్షులు అమిరి శెట్టి భూమిరెడ్డి మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. ప్రజల పరిసరాల పరిశుభ్రతకు ప్రభుత్వ సూచనలు ఆరోగ్య శాఖ అధికారుల సూచనలు పాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు నేతలు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణా!వేకువజాము నుంచే యథేచ్ఛగా ఇసుక తరలింపుఅధికారుల కళ్లముందే దందాపట్టించుకోని వైనంమంగళ్లపల్లిలో ఇసుక రవాణా కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:మండలంలోని మంగళ్లపల్లి గ్రామంలో అధికారపార్టీ నాయకులు యథేచ్ఛగా అక్రమ ఇసుక రవాణా దందాను సాగిస్తున్నారు. వేకువజాము నుండి వాగులో నుండి ఇసుక తీస్తూ ట్రాక్టర్ల ద్వారా రవాణా చేస్తున్నారు. అధికారంలో ఉన్నమని నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను తరలిస్తుండడంతో పలువురు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయితే అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న వాహనాలు తిరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఇసుక తరలింపునకు అనుమతులు ఉన్నాయా లేదా అన్న దానిపై విచారణ చేపట్టి, అక్రమంగా రవాణా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

కొలువుదీరిన కొత్త పాలకవర్గం

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త

: మండలంలోని కొలనూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన పాలకవర్గం సోమవారం కొలవుదీరారు. కొలనూర్ సింగిల్ విండో చైర్మన్‌గా బొమ్మెన భాస్కర్‌రావులతో పాటు 12మంది డైరెక్టర్లు బాధ్యతలు చేపట్టారు. ఆయా గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు వారిని శాలువతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఇక్కడ సీఈవో రాజేశం సిబ్బంది ఉన్నారు.